


ESTD: 1999
www.voodayam.com

# వుదయం




ఖమ్మం | 19-04-2026 ఆదివారం | సంపుటి : 13 | సంచిక : 279 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 1.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously published from Khammam, Hyderabad, Adilabad, Karimnagar, Guntur & Warangal | Follow us on

## కేంద్ర సిబ్బందికి డిఏ పెంపు




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 (వుదయం బ్యూరో) :** కేంద్ర ప్రభుత్వం తన సిబ్బంది కరువు భత్యాన్ని రెండు శాతం పెంచింది. అంటే మూల వేతనంలో 58 శాతం నుంచి 60 శాతానికి చేర్చింది. పెన్షనర్లకు కూడా ఇది వర్తిస్తుంది. ఈ డిఏ గత జనవరి 1వ తేదీనుంచి అమల్లోకి వస్తుంది. సంబంధించిన బకాయిలు చెల్లిస్తారు. ఈ పెంపు వల్ల కేంద్ర ప్రభుత్వ ఖజానాపై రూ. 6,791.24 కోట్ల భారం పడుతుంది. కేంద్రంలో పనిచేస్తున్న 50 లక్షల మందికి పైగా ఉద్యోగులకు 68 లక్షల మంది పెన్షనర్లకు ఇది వర్తిస్తుంది. శనివారం నాడు సమావేశమైన కేంద్ర మంత్రి వర్గం ప్రధాన మంత్రి సడక్ యోజన–3 ను 2029 మార్చి వరకు పొడిగించింది. దాని పెట్టుబడిని రూ. 80, 250 కోట్ల నుంచి రూ. 83.977 కోట్లకు పెంచింది. మార్కెట్లు స్కూళ్లు, ఆసుపత్రులను ఆవాసాలకు అనుసంధానం చేసే గ్రామీణ రోడ్ల నిర్మాణానికి ఈ మొత్తాన్ని ఖర్చు చేస్తారు.

## బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ నెలకొల్పండి

ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామికి సీఎం రేవంత్ రెడ్డి వినతి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 (వుదయం బ్యూరో) :** బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ (ఉక్కు పరిశ్రమ) ఏర్పాటు చేయాలని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో ఉక్కు కొరత తగ్గ దంతో పాటు పర్యావరణానికి మేలు కలుగుతుందని తెలిపారు. ఢిల్లీలో కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శనివారం ఉదయం సమావేశమ య్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్–2047 విజన్‌లో భాగంగా రూపొందించిన పారిశ్రామిక ప్రతిపాదనలను సీఎం కేంద్ర మంత్రులకు వివరించారు. తెలంగాణలో పాత వాహనాల స్క్రాప్ తో ఉక్కును రీసైక్లింగ్ చేసే పరిశ్రమ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రులను సీఎం కోరారు.




# దక్షిణాది నష్టాన్ని అడ్డుకున్నాం

## 2023 నాటి మహిళల రిజర్వేషన్లను అమలు చేస్తే మద్దతిస్తాం

**మహిళా బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదు**
**మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ ను రుద్దడానికి బిజెపి కుట్ర చేసింది**
**దాని వద్ద అధికారం ఉన్నప్పటికీ ఆర్థిక వనరులు మాత్రం రాష్ట్రాల నుంచే అందుతున్నాయి**
**న్యూఢిల్లీలో మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 (వుదయం బ్యూరో) :** 131వ రాజ్యాంగ సవరణ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంతో దేశానికి పెనుప్రమాదం తప్పిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. శనివారం ఉదయం కాంగ్రెస్ పెద్దలను కలిసి బిల్లు వీగిపోవడంపై ధన్యవాదాలు తెలిపారు. మధ్యాహ్నం అక్కడ మీడియాతో మాట్లా డారు. మహిళా బిల్లు వీగిపోవడం రాజకీయ ఓటమి కానేకాదని చెప్పారు. అది బీజేపీ విధానాలకు జరిగిన ఓటమి అని అభివర్ణించారు. ఎన్డీఏ మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేసిందని ఆరోపించారు. దక్షిణ భారతదేశానికి జరిగే అన్యాయాన్ని అడ్డుకున్నామన్న సీఎం.. మహిళా రిజర్వేషన్లను చిన్న సవరణలతో అమలు చేయవచ్చని తెలిపారు. రిజర్వేషన్లను తొలగించేందుకు కుట్ర జరిగిందని ఆరోపించారు. బీజేపీకి 400 సీట్లు వస్తే కచ్చి తంగా రాజ్యాంగాన్ని మార్చివేసి ఉండేదన్నారు. మహిళా రిజర్వేషన్లపై తమకు చిత్త శుద్ధి ఉందనీ తాము అందుకు వ్యతిరేకం కాదని సీఎం స్పష్టం చేశారు.




డీలిమిటేషన్ పై ప్రత్యామ్నాయ సూచనలు చేసినందుకు సిఎం రేవంత్ రెడ్డిని అభినందించిన ప్రియాంకా గాంధీ

**దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత నాది**

రాజకీయ అధికారం బీజేపీ దగ్గరున్నా.. ఆర్థిక వనరులు మాత్రం రాష్ట్రాల నుంచే అందుతున్నాయని సీఎం గుర్తు చేశారు. ఉత్తరప్రదేశ్ ఎన్నికల లోపు 2023 నాటి మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే..

మిగతా 2లో

**కోటా రద్దుకు బిజెపి కుట్ర** 2

*2009 లో డీలిమిటేషన్ జరిగిందని, ఆ లెక్కలతో ఆగష్టు 15, 2026 లోపు మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను కల్పించవచ్చని సీఎం అన్నారు. ఆ రిజర్వేషన్లతో ప్రధాన మంత్రి ప్రాతినిధ్యం వహిస్తోన్న ఉత్తరప్రదేశ్‌లో 2027లో జరిగే ఎన్నికల్లో అమలు చేయవచ్చన్నారు. ఆ విధంగా రిజర్వేషన్లు అమలు చేస్తే... తెలంగాణ సీఎంగా తాను బాధ్యత తీసుకొని దక్షిణాది రాష్ట్రాల సీఎంలు స్టాలిన్, పినరయి విజయన్, సిద్ధరామయ్య, చంద్రబాబు నాయుడు, పుదుచ్చేరి సీఎం రంగసామిలతో చర్చలు జరుపుతానని సీఎం తెలిపారు. ఇండియా కూటమి నేతల మద్దతు కూడగతానని చెప్పారు. 2023 లో పాస్ అయిన బిల్లులో సవరణలు చేయాలనుకుంటే ఒక చిన్న మార్పుతో రిజర్వేషన్లు అమలు చేసే అవకాశం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కానీ బీజేపీ ఉద్దేశం రాజ్యాంగం మార్పు, రిజర్వేషన్ల ఎత్తివేయడమేనని, పార్లమెంట్ వేదికగా జరిగిన ఈ తీరును 140 కోట్ల మంది దేశ ప్రజలు చూశారన్నారు.*



## హొర్ముజ్ మళ్లీ మూసివేత

● రెండు భారత నౌకలపై ఇరాన్ గన్ బోట్ల దాడి ● నౌకల సిబ్బంది సురక్షితం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 (వుదయం బ్యూరో) :** హొర్ముజ్ జలసంధి పూర్తిగా తెరుచుకున్నదన్న సంతోషం గట్టిగా ఒక రోజైనా నిలవకముందే మళ్లీ దానిని ఇరాన్ మూసివేసింది. అమెరికా ఉల్లంఘన వైఖరికి నిరసనగా జలసంధిని తిరిగి మూసివేస్తున్నట్టు ఇరాన్ ప్రకటించింది. మూసివేస్తున్న సమయంలో అక్కడికి చేరుకున్న రెండు భారతీయ నౌకలు తిరుగు ముఖం పడుతుండగా ఇరాన్ గన్ బోట్ల నుంచి వాటిపై దాడి జరిగిందని సమాచారం. ఆ తరువాత ఇరాన్ సైన్యం భారత నౌకలను సురక్షితంగా పంపించిందని తెలుస్తున్నది. నౌకలలోని సిబ్బందికి ఎటువంటి హానీ కలుగుల లేదని రూఢీ సమాచారం.

## సైంధవులు కాంగ్రెస్, డీఎంకేలే

ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 (వుదయం బ్యూరో) :** చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడ కోసం తీవ్రంగా చిత్తశుద్ధితో ప్రయత్నించాం. చివరికి ఫలితం లేకుండా పోయింది అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. డీఎంకే, కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు తమ నీచ రాజకీయాల కోసం దీనిని లక్ష్యంగా చేసుకుని అడ్డుకున్నాయని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల కోసం తమిళనాడులోని కోయంబత్తూరు సభలో ప్రధాని మోడీ ప్రసంగించారు.

## ఆర్ఆర్ఆర్‌తో రియల్ కు ఊపు

కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగానికి ఊపు
మౌలిక సదుపాయాల కోసం రూ. 40 వేల కోట్లు, ఆర్ అండ్ బి పరిధి ప్రాజెక్టుల కోసం రూ. 70వేల కోట్లు కేటాయింపు
దేశంలోనే అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడి కేంద్రంగా హైదరాబాద్, భారత్ ఫ్యూచర్ సిటీ
టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రాపర్టీ ఎక్స్‌పో లో
మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



**హైదరాబాద్: ఏప్రిల్18 (వుదయం ప్రతినిధి) :** హైదరాబాద్ దేశంలోనే అత్యంత ఆకర్షణీయ పెట్టుబడి కేంద్రంగా మారిందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. కాంగ్రెస్ పాలన అభివృద్ధి దిశగా స్పష్టమైన దృష్టితో ముందుకు సాగుతూ, మౌలిక సదుపాయాల విస్తరణపై ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం రూ.40వేల కోట్లకు పైగా కేటాయించామని తెలిపారు, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ శాఖ ద్వారా సుమారు రూ70వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని మంత్రి వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు నగర అభివృద్ధిని మరింత వేగవంతం చేయడంతో పాటు, రియల్ ఎస్టేట్ రంగానికి కూడా బలమైన పునాది కల్పిస్తాయని చెప్పారు.

మిగతా 2లో

## జీవన్ రెడ్డి చేరికతో ఉత్తర తెలంగాణలో పుంజుకుంటాం

● రేవంత్ రెడ్డి పోవాలి, కేసీఆర్ రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారు ● తెలంగాణ ఏర్పాటుపై ఎంపీ తేజస్వీ నోరుపారేసుకున్నారు ● కిషన్ రెడ్డి ఆయన్ను వెనుకేసుకొచ్చే ప్రయత్నం చేయడం దుర్మార్గం : మాజీ మంత్రి హరీశ్ రావు

**జగిత్యాల, ఏప్రిల్18 (వుదయం ప్రతినిధి) :** రాజకీయ విలువలున్న సీనియర్ నేత జీవన్ రెడ్డి చేరికతో ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ కు మరింత బలం చేకూరుతుందని మాజీ మంత్రి హరీశ్ రావు అభిప్రాయపడ్డారు జీవన్ రెడ్డి ఈ నెల 20న కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని వెల్లడించారు. శనివారం జగిత్యాలలో పర్యటించిన ఆయన జీవన్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ నెల 20న జగిత్యాలలో జరగబోయే బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం జగిత్యాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలకు ఒక స్పష్టమైన క్లారిటీ వచ్చేసిందని 'రేవంత్ రెడ్డి పోవాలి, కేసీఆర్ రావాలి' అని ప్రజలు బలంగా కోరుకుంటున్నారు అనడానికి జీవన్ రెడ్డి చేరిక సజీవ సాక్ష్యం అన్నారు. ఇటీవల లోక్ సభలో జరిగిన రెండు పరిణామాలు తెలంగాణ సమాజాన్ని తీవ్రంగా కలచివేశాయని హరీశ్ రావు అన్నారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ ఏర్పాటును ఇండియా పాకిస్తాన్ విభజనతో పోల్చడం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని తీవ్రంగా దెబ్బతీయడమేనన్నారు. ఆయన తన వ్యాఖ్యల పట్ల బేషరతుగా క్షమాపణలు చెప్పాల్సింది పోయి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆ వ్యాఖ్యలను వెనుకేసుకొచ్చే ప్రయత్నం చేయడం అత్యంత దుర్మార్గం అని మండిపడ్డారు.



మిగతా 2లో

## కాంగ్రెస్ పై బండి ధ్వజం

**దక్షిణాది ప్రాంతాల ప్రయోజనాలు కాపాడే బిల్లును చంపేశాయి**
**2026 తర్వాత నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు తమ రాజకీయ ప్రాధాన్యత కోల్పోయే ప్రమాదం**

**హైదరాబాద్, ఏప్రిల్18 (వుదయం ప్రతినిధి) :** లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకొని కాంగ్రెస్, ఇండి కూటమి దేశ దక్షిణాది రాష్ట్రాలకు చారిత్రక ద్రోహం చేశాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. వెలుపల "దక్షిణాది గౌరవం" అంటూ నినదించే విపక్షాలు, పార్లమెంటులో మాత్రం ఆ ప్రాంత ప్రయోజనాలను కాపాడే బిల్లును చంపేశాయని విమర్శించారు.

మిగతా 2లో

## ఎయిర్‌పోర్ట్ పనులు వేగవంతం చేయండి

- పనుల పురోగతిపై సమీక్ష
- ఎయిర్‌పోర్ట్ అధికారులకు మంత్రి పొంగులేటి సూచన



**హైదరాబాద్, ఏప్రిల్ 18 (ఎఎంఎస్) :** తెలంగాణ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళ్లాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇందులో భాగంగా వరంగల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఎయిర్‌పోర్ట్‌ల నిర్మాణానికి ప్రభుత్వం కార్యాచరణను సిద్ధం చేసిందని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌ల నిర్మాణం వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు అవసరమైన భూ సేకరణ, సాంకేతిక అనుమతులు, మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేస్తున్నట్లు వెల్లడించారు. శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో ఎయిర్‌పోర్ట్ అథారిటీ సదరన్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజ్ కిషోర్, ఏవియేషన్ డైరెక్టర్ భరత్‌రెడ్డి తదితరులతో కలిసి వరంగల్ , ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో తెలంగాణ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన ఎయిర్ పోర్ట్‌లపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడారు.

మిగతా 2లో

## సీఎం నివాసం వద్ద బిజెపి మహిళా మోర్చా నిరసన

● పార్లమెంట్‌లో మహిళా బిల్లుల విషయంలో కాంగ్రెస్ వైఖరిపై బీజేపీ మహిళా మోర్చా నిరసన
● అడ్డుకున్న పోలీసులతో వాగ్వాదం, అరెస్ట్

**హైదరాబాద్, ఏప్రిల్ 18 (ఎఎంఎస్) :** పార్లమెంట్‌లో మహిళా బిల్లుల విషయంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న తీరుకు నిరసనగా నేడు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45 రణరంగంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసాన్ని ముట్టడించేందుకు బీజేపీ మహిళా మోర్చా కార్యకర్తలు భారీ ఎత్తున తరలిరావడంతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి నాయకత్వంలో వందలాది మంది మహిళా కార్యకర్తలు నిరసన ప్రదర్శనగా సీఎం రేవంత్ రెడ్డి ఇంటి వైపు దూసుకెళ్లారు. వీరి రాకపై ముందుగానే సమాచారం అందుకున్న పోలీసులు జూబ్లీహిల్స్ రోడ్లన్నీ బారికేడ్లతో మూసివేసి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే.. మహిళా నేతలు పోలీసుల

మిగతా 2లో

## చెల్లని రూపాయి ఇప్పుడెలా చెల్లుతోంది?

*జీవన్ రెడ్డికి మంత్రి పదవి ఇచ్చి ఉంటే పార్టీని వీడేవారా?*

**పదవులు రాకపోవడంతోనే జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరిక**
**సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**జగిత్యాల, ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి) :** గతంలో జీవన్ రెడ్డిని చెల్లని రూపాయిగా విమర్శించిన కేటీఆర్ ఇప్పుడు ఆయనను పార్టీలోకి ఎలా స్వీకరిస్తున్నారో చెప్పాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు. అప్పుడు చెల్లని రూపాయి ఇప్పుడు ఎలా చెల్లుతుందని విమర్శించారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్, డీసీసీ ప్రెసిడెంట్ నందయ్యతో కలిసి మీడియాతో మాట్లాడారు. జీవన్ రెడ్డికి మంత్రి పదవి ఇచ్చి ఉంటే పార్టీని వీడేవారేనా? అని మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రశ్నించారు. రాజ్య సభ ఇచ్చినా లేక ప్రభుత్వ సలహాదారు పదవి ఇచ్చినా జీవన్ రెడ్డి పార్టీలోనే ఉండేవారని చెప్పారు.

మిగతా 2లో

## మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్‌ది ద్వంద్వ వైఖరి

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు**



**హైదరాబాద్, ఏప్రిల్18 (వుదయం ప్రతినిధి) :** మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అరోపించారు. 2023లో ఈ బిల్లుకు మద్దతు తెలిపిన కాంగ్రెస్, ఇప్పుడు వ్యతిరేకంగా ఓటు వేయడం వారి నిజ స్వరూపాన్ని బయటపెడుతుందని విమర్శించారు.మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ శనివారం సీఎం నివాసం ముట్టడికి వెళ్లేందుకు సిద్ధమైన రాంచందర్ రావును పోలీసులు గృహనిర్బంధం చేశారు. ఆయన నివాసం వద్ద భారీగా మోహరించారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. పార్లమెంట్‌లో మహిళల గొంతు నొక్కారని, రాష్ట్రంలో తమ నిరసనలను అడ్డుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కించపరుస్తున్నారని ఆరోపించారు.

మిగతా 2లో

## ప్రియాంకా గాంధీ అభినందన

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 (వుదయం బ్యూరో) :** నియోజకవర్గాల పునర్విభజన ప్రతిపాదనలకు సంబంధించి బీజేపీ విధానంలో లోపాలను ప్రజల ముందుంచడంతో పాటు ప్రత్యామ్నాయ సూచనలు చేసి దక్షిణాది రాష్ట్రాల ఐక్యతకు కృషి చేసినందుకు కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ.. సీఎం రేవంత్ రెడ్డిని అభినందించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి శనివారం అక్కడ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీని కలిశారు. ఈ సందర్భంగా దక్షిణ భారత దేశంతో పాటు ఈశాన్య రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాలను బలహీనపరిచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రజాస్వామ్య విరుద్ధ రాజ్యాంగ సవరణను అడ్డుకోవడం.... దేశ భవిష్యత్తును కాపాడేందుకు ప్రతిపక్ష శక్తులను ఏకతాటిపైకి తీసుకురావడంలో విపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలకు మద్దతుగా నిలిచినందుకు తెలంగాణ ప్రజల తరఫున ప్రియాంక గాంధీకి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే ఏకగ్రీవంగా ఆమోదం పొందిన మహిళా బిల్లుతో సంబంధం లేకుండా, మహిళా సాధికారత పేరుతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి, అనవసరమైన డీలిమిటేషన్ అజెండాను ముందుకు తీసుకువచ్చారని ఈ సందర్భంగా ప్రియాంక గాంధీ సీఎంతో అన్నారు.

## ఎయిర్‌పోర్ట్ పనులు వేగవంతం చేయండి

మొదటి పేజీ తరువాయి

కేంద్రప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ పనులను త్వరితగతిన ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. వరంగల్ ఎయిర్ పోర్ట్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సుమారు 953 ఎకరాల భూమిని సేకరించి కేంద్రానికి అప్పగించిందని తెలిపారు. వీలైనంత త్వరలో శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. అలాగే ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని డిఫెన్స్ (రక్షణ శాఖ) మరియు సివిల్ ఏవియేషన్ (పౌర విమానయాన శాఖ) , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించాయన్నారు. ఇందుకు సంబంధించి మాస్టర్ ప్లాన్ తక్షణమే సిద్ధం చేయాలని సూచించారు. ఈ ఎయిర్ పోర్ట్‌కు అవసరమైన భూసేకరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ విమానాశ్రయం అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణలో రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గతంలో ప్రతిపాదించిన స్థలం విమానాశ్రయ నిర్మాణానికి అనుకూలంగా లేదని కేంద్ర పౌర విమానయాన శాఖ తెలిపిన నేపథ్యంలో దీనిపై మరింత లోతైన అధ్యయనం చేసి సాధ్యాసాధ్యాలపై ఒక నివేదిక రూపొందించాలని సూచించారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్‌ది ద్వంద్వ వైఖరి

మొదటి పేజీ తరువాయి

మహిళల సాధికారతపై మాటల్లో మద్దతు ఇచ్చి, ఆచరణలో అడ్డుకోవడం కాంగ్రెస్ విధానమని ఆయన పేర్కొన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే సామాన్య మహిళలకు రాజకీయాల్లో అవకాశాలు పెరుగుతాయని చెప్పారు, అయితే కుటుంబాధిపత్య రాజకీయాలు చేసే కాంగ్రెస్‌కు ఇది ఇష్టం లేదని రాంచందర్ రావు ఆరోపించారు. గత 30 ఏళ్లుగా మహిళా బిల్లును వాయిదా వేస్తూ వస్తోందని విమర్శించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని అడ్డుకోవడం ద్వారా ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను హరించిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఎమర్జెన్సీ తరహా పరిస్థితులు నెలకొన్నాయని ఆరోపిస్తూ, మహిళల హక్కులను అడ్డుకున్న కాంగ్రెస్‌ను ప్రజలు క్షమించరని అన్నారు.

## సీఎం నివాసం వద్ద బిజెపి మహిళా మోర్చా నిరసన

మొదటి పేజీ తరువాయి

బారికేడ్లను తోసుకుంటూ ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర తోపులాట, వాగ్వాదం జరిగింది. దీంతో పోలీసుల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ రోడ్డుపైనే బైఠాయించిన మహిళా కార్యకర్తలను పోలీసులు బలవంతంగా ఈడ్చుకెళ్లి వాహనాల్లోకి ఎక్కించారు. శిల్పారెడ్డి సహా పలువురు ముఖ్య నేతలను అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా.. నారీశక్తికి ద్రోహం చేసిన కాంగ్రెస్ నశించాలి అంటూ మహిళా మోర్చా నేతలు చేసిన నినాదాలతో జూబ్లీహిల్స్ మార్మోగింది. అరెస్ట్ సమయంలో శిల్పారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతుంటే పోలీసులతో అణచివేయాలని చూడటం హేయమైన చర్య అని విమర్శించారు. మహిళలకు దక్కాల్సిన రిజర్వేషన్లను అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ ముట్టడి యత్నం నేపథ్యంలో జూబ్లీహిల్స్ పరిసర ప్రాంతాల్లో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోయింది.

## బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ నెలకొల్పండి

మొదటి పేజీ తరువాయి

అందుబాటులో ఉన్న సాంకేతికత, భారీ పరిశ్రమలు, పారిశ్రామిక ఉత్పత్తికి ఉన్న అనుకూలతలతో దేశ పారిశ్రామిక ఉత్పత్తి లక్ష్యాలకు హైదరాబద్ కేంద్రంగా నిలవగలదని కేంద్ర మంత్రులకు సీఎం వివరించారు. హైదరాబాద్‌లో హైడ్రోజన్ టెక్నాలజీతో గ్రీన్ స్టీల్ క్లస్టర్, ఆటో, రక్షణ రంగాలకు అవసరమైన ఉత్పత్తుల తయారీ పరిశ్రమలు, ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో ఈవీ బ్యాటరీల తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాసవర్మలను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. అలాగే మెషిన్ టూల్స్, రోబోటిక్స్ వంటి ఆధునిక పరికరాల తయారీకి ప్రత్యేక పార్కును ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రులకు సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌ను 2034 నాటికి కాలుష్యం లేని నగరంగా మార్చే లక్ష్యంతో వాహనాలను ఈవీలుగా మార్చేందుకు సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఆధునిక పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు నేర్పే జాతీయ స్థాయి సంస్థలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రులకు సీఎం విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, కేంద్ర ప్రాజెక్టుల సమన్వయ ప్రత్యేక కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పై బండి ధ్వజం

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు శనివారం ఆయన ఎక్స్ వేదికగా ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు. 2026 తర్వాత జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలు తమ రాజకీయ ప్రాధాన్యతను కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. జనాభాను నియంత్రించి, విద్య, అభివృద్ధిపై పెట్టుబడి పెట్టిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాల గొంతు నొక్కేలా సీట్ల సర్దుబాటు జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ముప్పు నుండి దక్షిణాదిని కాపాడేందుకు ఎన్డీయే ప్రభుత్వం ఒక రక్షణ కవచంలా 131వ సవరణ బిల్లును తెచ్చిందన్నారు. కానీ విపక్షాలు దానిని అడ్డుకుని రాజకీయ స్వార్థాన్ని ప్రదర్శించాయని మండిపడ్డారు. దక్షిణాది సీట్లను 50 శాతం పెంచేందుకు కూడా సిద్ధమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్ లో స్పష్టమైన హామీ ఇచ్చి ప్రకటించినా విపక్షాలు మౌనంగా ఉండిపోయాయని బండి సంజయ్ గుర్తు చేశారు. మహిళలకు న్యాయం చేసే, భవిష్యత్ తరాలకు సరైన ప్రాతినిధ్యం కల్పించే ఈ చారిత్రక సంస్కరణను అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ తన అసలు స్వరూపాన్ని బయటపెట్టుకుందని విమర్శించారు. ప్రధాని మోదీ ప్రతి ప్రాంతాన్ని రక్షించేందుకు కృషి చేస్తుంటే, విపక్షాలు కేవలం అధికారం కోసమే పాకులాడుతున్నాయని మండిపడ్డారు. ఈ ద్రోహాన్ని దేశ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని బండి సంజయ్ పేర్కొన్నారు.

## రేపటి నుంచి సంక్షేమ వారోత్సవాలు

**విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపు,**

**ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన**

**రోజువారీ కార్యక్రమాల షెడ్యూల్**

**జిల్లా కలెక్టర్లకు సీఎస్ దిశానిర్దేశం**



**హైదరాబాద్, ఏప్రిల్18 (వుదయం ప్రతినిధి) :** రాష్ట్రవ్యాప్తంగా 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈనెల 20 నుంచి 26 వరకు సంక్షేమ వారోత్సవాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు శనివారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కీలక ఆదేశాలు జారీ చేశారు.

# కోటా రద్దుకు బిజెపి కుట్ర

**రాజ్యాంగం మార్పు.. రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర**

**ప్రతిపక్షాలు ఓడించింది బీజేపీ దురుద్దేశాలనే**

**మహిళా రిజర్వేషన్ల బిల్లు రేపే తెచ్చినా మద్దతు ఇస్తాం**

**ప్రొరేటా పద్ధతి డీలిమిటేషన్‌తో రాష్ట్రాల మధ్య అంతరం**

**బిల్లుల విషయంలో బీజేపీ, మోదీకి నిజాయితీ లేదు**

**నియోజకవర్గాల పునర్విభజనపై అఖిలపక్ష సమావేశాలు, చర్చలు జరపాలి**

**ఢిల్లీ లో మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి చిట్ చాట్**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 (వుదయం బ్యూరో) :** మూడొంతుల మెజారిటీ వస్తే రాజ్యాంగాన్ని మార్చివేయాలని... అన్ని వర్గాల రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ భావిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అందుకే చార్ సౌ పార్ (400 సీట్లకు మించి) నినాదంతో 2024 ఎన్నికలకు వెళ్లారని చెప్పారు. ఆ ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగ మార్పుతో పాటు, రిజర్వేషన్లు తొలగించాలని బీజేపీ భావించిందని విమర్శించారు. ప్రజలు జాగ్రత్తమై 240 సీట్లకే బీజేపీని పరిమితం చేశారన్నారు. రాజ్యాంగ మార్పు, రిజర్వేషన్ల ఎత్తివేయాలంటే బీజేపీకి 2/3 వంతుల మెజారిటీ కావాలి. ఇప్పుడు మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన, నియోజకవర్గాల పెంపు బిల్లుల ముసుగులో రాజ్యాంగం మార్పు, రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ మరోసారి చేసిన ప్రయత్నాన్ని కాంగ్రెస్ పార్టీ, ఇతర విపక్షాలు కలిసి ఓడించాయని రేవంత్ రెడ్డి అన్నారు. బిల్లులు వీగిపోవడం కేవలం కేంద్రంలోని అధికార పార్టీ ఓటమే కాదు బీజేపీ చిత్తశుద్ధి కూడా అన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి చిత్తశుద్ధి సరిగా లేనందునే రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయిందన్నారు. పార్లమెంట్‌లో ఓడిపోయింది ఇది బీజేపీ ప్రభుత్వ దురుద్దేశమేనన్నారు. ఈ బిల్లులు వీగిపోవడానికి కారణమైన నేతలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సీఎం తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం అక్కడ తన అధికారిక నివాసంలో శనివారం మధ్యాహ్నం విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం లోక్ సభలో ఉన్న 543 సీట్లలో 1/3 వంతు సీట్లు, రాష్ట్రాల శాసనసభల్లో 1/3 వంతు సీట్లు మహిళలకు రిజర్వేషన్లు కల్పించేలా మహిళా రిజర్వేషన్లపై సోమవారం వరకు కొత్త చట్టాలను రూపొందించి పార్లమెంట్ ముందుకు తీసుకురావాలని సూచించారు. అలా బిల్లు తెస్తే ఇండియా కూటమితో కలిపి 2023 మాదిరిగా ఆ బిల్లుకు తాము మద్దతు ఇస్తామని, సోమవారం బిల్ పాస్ చేసుకొని... మంగళవారం నుంచే ఈ చట్టాన్ని అమలు చేయవచ్చని సీఎం తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజనకు అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేయాలని, నిపుణులతో చర్చించాలని, ప్రతి రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయాలు తెలుసుకోవాలని, ప్రతి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి జాతీయ ఏకాభిప్రాయ సాధనకు కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆయా రాష్ట్రాలతో సంప్రదించి శాసనసభల్లో స్థానాల సంఖ్య పెంచవచ్చని సీఎం అన్నారు. రాజ్యాంగాన్ని మార్చుతానంటే దేశ ప్రజలు ఒప్పుకోరని, దీంతో మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని మేం యోచిస్తే...దానిని కాంగ్రెస్ అడ్డుకుందని తమను బద్నాం చేసే పనిలో మోదీ, బీజేపీ పద్దాయని సీఎం విమర్శించారు. అందులో భాగంగానే ఆందోళనలు చేపట్టారన్నారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్తశుద్ధి చాటుకోవాలని, సరైన పద్ధతిలో బిల్లులు తయారు చేయాలని సీఎం సూచించారు. పార్లమెంట్‌లో ఓడిపోయింది మోదీ అహంకారం తప్ప మరొకటి కాదన్నారు. కాంగ్రెస్ పార్టీకి దేశం మొదటి ప్రాధాన్యత అని, ఆ తర్వాత ప్రజలు, చివరగా పార్టీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నరేంద్ర మోదీ, బీజేపీకి మాత్రం తొలుత పార్టీ, తర్వాత సొంత విషయాలు, ఆ తర్వాతే దేశమని సీఎం విమర్శించారు. ఉత్తర, దక్షిణాల మధ్య అంతరాలు సృష్టించి అడ్డుగోడలు పెట్టొద్దని మోదీ, బీజేపీకి సీఎంహితవు పలికారు. దేశంలో దక్షిణాది రాష్ట్రాలు భాగమేనని... దేశంలోనే దక్షిణాది ప్రజలు బతుకుతున్నారని, దేశ సేవలో తాము ఎవరికన్నా తక్కువ కాదని, దేశాన్ని కాపాడుకోవడం తమ బాధ్యత అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహిళా రిజర్వేషన్లపై కాంగ్రెస్, బీజేపీ చిత్తశుద్ధి ఏమిటో తేల్చుకుందామని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. 2011 జనాభా లెక్కలు, ఇతర డేటా ఎన్నికల కమిషన్ దగ్గర ఉన్నాయన్నారు. 2009 లో డీలిమిటేషన్ జరిగిందని, ఆ లెక్కలతో ఆగష్టు 15, 2026 లోపు మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను కల్పించవచ్చని సీఎం అన్నారు. ఆ రిజర్వేషన్లతో ప్రధాన మంత్రి ప్రాతినిధ్యం వహిస్తోన్న ఉత్తరప్రదేశ్‌లో 2027లో జరిగే ఎన్నికల్లో అమలు చేయవచ్చన్నారు. ఆ విధంగా రిజర్వేషన్లు అమలు చేస్తే... తెలంగాణ సీఎంగా తాను బాధ్యత తీసుకొని దక్షిణాది రాష్ట్రాల సీఎంలు స్టాలిన్, పినరయి విజయన్, సిద్ధరామయ్య, చంద్రబాబు నాయుడు, పుదుచ్చేరి సీఎం రంగసామిలతో చర్చలు జరుపుతానని సీఎం తెలిపారు. ఇండియా కూటమి నేతల మద్దతు కూడగతానని చెప్పారు. 2023 లో పాస్ అయిన బిల్లులో సవరణలు చేయాలనుకుంటే ఒక చిన్న మార్పుతో రిజర్వేషన్లు అమలు చేసే అవకాశం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కానీ బీజేపీ ఉద్దేశం రాజ్యాంగం మార్పు, రిజర్వేషన్ల ఎత్తివేయడమేనని, పార్లమెంట్ వేదికగా జరిగిన ఈ తీరును 140 కోట్ల మంది దేశ ప్రజలు చూశారన్నారు. దేశ భవిష్యత్‌ను, సమగ్రతను బలహీనపర్చేలా దేశ రాజకీయ చిత్రపటాన్నే మార్చే బిల్లును కేంద్ర ప్రభుత్వం శుక్రవారం తీసుకువచ్చిందని... దానిని ప్రతిపక్ష పార్టీలు ఓడించాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతిపక్షాలు అడ్డుకున్నది ప్రమాదకరమైన నియోజకవర్గాల పునర్విభజననే తప్ప మరేం కాదన్నారు. ప్రతిపక్షాలు నిలువరించింది.. ఓడించింది కేంద్ర ప్రభుత్వ ఉద్దేశాన్నేనని సీఎం స్పష్టం చేశారు. బిల్లుల విషయంలో బీజేపీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి నిజాయితీ లేదని సీఎం విమర్శించారు. మహిళా బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేసిందన్నారు. తమకు గంట సమయం ఇస్తే బిల్లును మార్చివేస్తామని అమిత్ షా అన్నారని... సోమవారం వరకు సమయం ఉందని, ప్రస్తుతం ఉన్న 543 సీట్లతోనే బీజేపీ మహిళా బిల్లు తీసుకువస్తే మంగళవారమే పాస్ చేస్తామని తెలిపారు. బీజేపీ తెచ్చిన డీలిమిటేషన్ దక్షిణాది రాష్ట్రాలు, ఈశాన్య రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాలను రాజకీయంగా దెబ్బతీసే డీలిమిటేషన్ అని, దేశాన్ని... ప్రజాస్వామ్యాన్ని బలహీనపర్చే డీలిమిటేషన్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం విధానాల ఆధారంగా దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పాటించాయని ఫలితంగా ఆయా రాష్ట్రాల్లో జనాభా తగ్గిపోయిందన్నారు. దేశానికి విధేయంగా వ్యవహరించిన దక్షిణాది రాష్ట్రాలను ప్రోత్సహించాల్సింది పోయి జరిమానా విధిస్తామనడం ఏవిధంగా సరైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తల్లిని చంపి... బిడ్డను రక్షించారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర విభజనపై పలుమార్లు ద్వేషం చూపారని.. ఇప్పుడు ఆయన బాటలోనే ఎంపీ తేజస్వీ సూర్య పయనిస్తున్నారని సీఎం మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఆ పార్టీ ఎంపీ లక్ష్మణ్ మోదీ దృష్టిని ఆకర్షించి ప్రమోషన్లు పొందేందుకు ప్రయత్నిస్తున్నారనే తప్ప ప్రజల అభిప్రాయాలను పట్టించుకోవడం లేదని సీఎం విమర్శించారు. తాను సూచించిన విధానం కిషన్ రెడ్డికి నచ్చకపోతే ప్రత్యామ్నాయం ఏమిటో చెప్పాలే తప్ప ఎదురుదాడి చేయడమేమిటని సీఎం ప్రశ్నించారు.

### కాంగ్రెస్‌తోనే మహిళా సాధికారిత

మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని ఏ ఒక్కరూ ప్రశ్నించలేరని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అగ్రరాజ్యం అమెరికాలో ఓటు హక్కు కోసం మహిళలు 150 సంవత్సరాలు పోరాడారని, కానీ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే పురుషులతో పాటు మహిళలకు ఓటు హక్కు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. దేశానికి మహిళా రాష్ట్రపతి, ప్రధానమంత్రిలను కాంగ్రెస్ అందించిందని, లోక్‌సభ స్పీకర్‌గా, అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు, ముఖ్యమంత్రులుగా మహిళలను కాంగ్రెస్ పార్టీ చేసిందని సీఎం తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి స్వాతంత్ర్యానికి పూర్వమే మహిళలు అధ్యక్షులుగా ఎన్నికయ్యారని... స్వాతంత్ర్యనంతరం ఇందిరా గాంధీ, సోనియా గాంధీ అధ్యక్షులుగా సేవలందించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. సోనియా గాంధీ సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పని చేశారని సీఎం తెలిపారు. రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు తీసుకువచ్చారని... ఫలితమే ఇప్పుడు దేశంలో పలు ప్రాంతాల్లో స్థానిక సంస్థల్లో మహిళల ప్రాతినిధ్యం 50 శాతానికి చేరుకుందన్నారు. 1980లో ఏర్పడిన బీజేపీకి ఇప్పటి వరకు 15 మంది అధ్యక్షులైతే అందులో ఒక్కరూ కూడా మహిళ లేరని సీఎం తెలిపారు. అద్వాణీ, మురళీ మనోహర్ జోషి లాంటి వాళ్లు రెండు మూడు సార్లు అధ్యక్షులయ్యారని, కానీ ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదన్నారు. అలాంటి బీజేపీ మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీనిఎలా విమర్శిస్తుందని సీఎం ప్రశ్నించారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, సురేష్ షెట్కార్, బలరాం నాయక్, విప్‌లు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, బుయ్యాని మనోహర్ రెడ్డి, తూడి మేఘా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### దక్షిణాది నష్టాన్ని అడ్డుకున్నాం

మొదటి పేజీ తరువాయి

అందుకు మద్దతిచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకమన్నది అబద్ధమని చెప్పారు సోమవారం ప్రత్యేక పార్లమెంట్ సమావేశం ఏర్పాటు చేసి, మహిళా రిజర్వేషన్ బిల్లును మాత్రమే ప్రవేశపెడితే ఇండికూటమి ఏకగ్రీవంగా మద్దతిచ్చేందుకు సిద్ధంగా ఉందన్నా రు. అందు కోసం దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించి తీసుకొచ్చే బాధ్యత తానే తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళా రిజర్వేషన్లపై తమకూ చిత్తశుద్ధి ఉందని, ప్రజల్లో ఎవరికి మద్దతు ఉందో ప్రజాక్షేత్రంలో తేలుతుందన్నారు. కానీ మహిళా రిజర్వేషన్లలోనూ ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ కోటాలు ఉండాలని డిమాండ్ చేశారు. సోమవారమే పార్లమెంటులో ఆమోదించి, సోమవారం నుంచే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని సూచించారు. డీలిమిటేషన్ పేరుతో ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టొద్దని ప్రధాని నరేంద్ర మోదీని సీఎం కోరారు. తమకు రాజకీయాలకంటే దేశమే ముఖ్య మని తెలిపారు. మహిళా రిజర్వేషన్లను క చ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు ఓటుహక్కు తీసుకొచ్చిందే కాం గ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ హయాంలో ఇందిరాగాంధీ లాంటి గొప్పనేతలు దేశాన్ని నడిపించారని, బీజేపీ అధ్యక్ష పగ్గాలు ఇప్పటివరకూ మహిళలకు దక్కలేదని పోల్చి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అన్ని అంశాల్లో మహిళలకు ప్రాధాన్యతనిచ్చిందన్నారు. డీలిమిటేషన్‌తో పార్ల మెంట్ సీట్లను 850కు పెంచి.. బీజేపీ శాశ్వతంగా అధికారంలో ఉండాలని పెద్దకుట్ర పన్నిందని రేవంత్ ఆరోపించారు.

## ఆర్‌ఆర్‌ఆర్‌తో రియల్ కు ఊపు

మొదటి పేజీ తరువాయి




శనివారం హైదరాబాద్ హైటెక్స్ లో టైమ్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "టైమ్స్ ప్రాపర్టీ ఎక్స్ పో – 2026" 6వ ఎడిషన్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అక్కడ వివిధ స్టాళ్లను సందర్శించి, ప్రదర్శనలో ఉన్న ప్రాజెక్టుల గురించి బిల్డర్లు, డెవలపర్లను అడిగి తెలుసుకున్నారు. గృహ కొనుగోలుదారులతో ముచ్చటించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఇందులో రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన ప్రముఖ డెవలపర్లు, పరిశ్రమ నిపుణులు, గృహ కొనుగోలుదారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడారు. ప్రధానంగా రీజినల్ రింగ్ రోడ్, గ్రీన్‌ఫీల్డ్ హైవేలు, ఎక్స్‌ప్రెస్ కారిడార్లు, ఎలివేటెడ్ కారిడార్లు, ఫ్లైఓవర్లు వంటి ప్రాజెక్టులు నగర కనెక్టివిటీని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల అమలుతో ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా, కొత్త అభివృద్ధి కేంద్రాలు ఏర్పడి, నగర విస్తరణకు దోహదం అవుతుందని అన్నారు. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ స్థిరమైన ధరలు, మెరుగైన మౌలిక సదుపాయాలు, పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం, ప్రభుత్వ మద్దతుతో దేశంలోనే సమతుల్యంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో ఒకటిగా నిలుస్తోందని మంత్రి తెలిపారు. టైమ్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రాపర్టీ షోకు విశేష స్పందన కనిపిస్తుందని..ఇలాంటి ప్రాపర్టీ షోలు విజయవంతం కావాలని కోరుకుంటూ...నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి ధర్మ (డైరెక్టర్, టైమ్స్ ఆఫ్ ఇండియా), మనోజ్ యాదవ్ (టీఓఐ బ్రాంచ్ హెడ్), వెంకట్ రావు (అపర్ణ కన్స్ట్రక్షన్, మార్కెటింగ్ హెడ్), నవీన్ రెడ్డి (మై హోమ్, మార్కెటింగ్ హెడ్), అశోక్ కుమార్ (శ్రేయాస్ లైఫ్ సైన్సెస్), వరప్రసాద్ (ఫెయిర్‌మౌంట్ కన్స్ట్రక్షన్స్ హెడ్), మీరా రవీందర్ (బ్రిక్స్ ఇన్‌ఫ్రా, ఎమ్‌డీ) ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## సైంధవులు కాంగ్రెస్, డీఎంకేలే

మొదటి పేజీ తరువాయి

2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ ద్వారా తమిళనాడుకు మరిన్ని సీట్లు రావాల్సి ఉండగా.. డీఎంకే అలా జరగాలని కోరుకోలేదన్నారు. సాధారణ కుటుంబాల మహిళలు పార్లమెంటు, అసెంబ్లీలకు రావాలని తాను కోరుకున్నానని, మహిళా రిజర్వేషన్ల క్రెడిట్‌ను ప్రతిపక్షాలే తీసుకోవాలని కూడా చెప్పినట్లు గుర్తుచేశారు. సాధారణ మహిళలు ఎదగడాన్ని చూసి డీఎంకే, కాంగ్రెస్‌లు ఎందుకు ఓర్చుకోలేకపోతున్నాయని ప్రశ్నించారు. ఈ పార్టీలూ అధికారం తమ కుటుంబానికే పరిమితం కావాలని కోరుకుంటున్నాయని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్లపై తమ పోరాటం ముగిసిపోలేదని, ఇది ఆరంభం మాత్రమేనన్నారు. మహిళా హక్కుల కోసం భాజపా, ఎన్డీయేల పోరాటం కొనసాగుతుందని మోడీ అన్నారు.

## చెల్లని రూపాయి ఇప్పుడెలా చెల్లుతోంది?

మొదటి పేజీ తరువాయి

పదవులు రాకపోవడంతోనే జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. 40 ఏళ్లు పార్టీలో పదవులు అనుభవించిన వ్యక్తి ప్రభుత్వంపై సీఎంపై విమర్శలు చేస్తున్నారని, ఇది రాజకీయ నైతికత కాదన్నారు. ఇకనైనా జీవన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. గతంలో కేసీఆర్, కేటీఆర్‌లను తీవ్రంగా విమర్శించిన జీవన్ రెడ్డి ఇప్పుడు వారినే ప్రశంసించడం విడ్డూరంగా ఉందన్నారు. జగిత్యాలలో బీఆర్ఎస్ నిర్వహిస్తున్న సభపై మంత్రి విమర్శలు గుప్పించారు. ఇది నిజంగా బీఆర్ఎస్ బహిరంగ సభనా? లేక జీవన్ రెడ్డి చేరిక సభనా? అన్నది ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్లఅక్రమ సంపాదనతో సభకు జన సమీకరణ చేస్తున్నారని విమర్శలు చేశారు. సభ పేరుతో ప్రజలను తప్పుదారి పట్టించవద్దని హెచ్చరించారు. సీఎం రేవంత్ పాలనా పోవాలని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని జీవన్ రెడ్డి అనడం ఆశ్చర్యంగా ఉందన్నారు. అదే నిజమైతే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు ఎందుకు పట్టం కట్టారని, ఆ తర్వాత వచ్చిన పార్లమెంట్, సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎందుకు విజయం సాధించిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలోవగత ప్రభుత్వం మాదిరి అక్రమ అరెస్టులు, నిర్బంధాలు లేవన్నారు. బీఆర్ఎస్ సభ విషయంలో నిబంధనల ప్రకారం అన్ని అనుమతులు ఇవ్వాలని తానే స్వయంగా కలెక్టర్‌కు సూచించినట్టు మంత్రి పేర్కొన్నారు. ప్రజలు ప్రతి ఒక్కటీ గమనిస్తున్నారని చెప్పారు. నిజమైన రాజకీయ నిబద్ధత, అభివృద్ధి, సంక్షేమం ఎక్కడుందో అర్థం చేసుకుంటారని అన్నారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన రాష్ట్రంలో మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని మంత్రి అన్నారు.

## బీజేపీ డీలిమిటేషన్ కుట్ర భగ్నం

**మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డం పెట్టుకుని, అక్రమంగా బిల్లును రుద్దాలని చూసింది**

**ప్రతిపక్షాలతో కలిసి కాంగ్రెస్ భగ్నం చేసింది**

**ఆర్టికల్ 370 మీద ఉన్న శ్రద్ధ**

**బీజేపీకి మహిళా బిల్లు మీద లేదు**

**టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**




**హైదరాబాద్, ఏప్రిల్18 ( వుదయం ప్రతినిధి) :** మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డం పెట్టుకుని, అక్రమంగా డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) బిల్లును రుద్దాలని చూసిన బీజేపీ కుట్రను ప్రతిపక్షాలతో కలిసి కాంగ్రెస్ భగ్నం చేసిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్అ న్నారు. ఈ బిల్లు ద్వారా ఉత్తర భారతానికి అధిక సీట్లు కేటాయించి, దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయాలని చూసిన రాజకీయ ఎత్తుగడను కాంగ్రెస్ విజయవంతంగా అడ్డుకుందని చెప్పారు. శనివారం గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అశాస్త్రీయంగా, చట్టవిరుద్ధంగా తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోవడం ప్రజాస్వామ్య విజయానికి నిదర్శనమని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బీజేపీ నియంతృత్వ పోకడలకు, రాజకీయ ఎత్తుగడలకు అడ్డుకట్ట పడిందని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో బీజేపీకి చిత్తశుద్ధి లేదని ధ్వజమెత్తారు. 2023లో బిల్లు ఆమోదం పొందినా, 2024 ఎన్నికల్లో ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. 2029 లేదా 2034 అంటూ మహిళలను మోసం చేస్తోందని విమర్శించారు. 2010లోనే మన్మోహన్ సింగ్ ప్రభుత్వం రాజ్యసభలో మహిళా బిల్లును పాస్ చేయించిందని, రాజీవ్ గాంధీ ఆలోచనలతో పీవీ నరసింహారావు ప్రభుత్వం స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించిందని గుర్తు చేశారు. 46 ఏళ్ల చరిత్ర గల బీజేపీకి ఇప్పటి వరకు ఒక్క మహిళా అధ్యక్షురాలు కూడా లేకపోవడం వారి వివక్షకు అద్దం పడుతోందని ఎద్దేవా చేశారు.

## 'వేసవి' వెంటనే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు

**మంత్రివర్గంలో**

**ఏ శాఖ ఎవరికి శాశ్వతం కాదు**

**త్వరలోనే నామినేటెడ్ పోస్టులు భర్తీ**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**హైదరాబాద్, ఏప్రిల్18 (వుదయం ప్రతినిధి) :** వేసవి కాలం ముగిసిన వెంటనే జూన్ లేదా జులై మొదటి వారంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా కాంగ్రెస్ తిరుగులేని బావుటా ఎగురవేస్తుందని జోస్యం చెప్పారు. శనివారం హైదరాబాద్ లో ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు. మంత్రి వర్గ విస్తరణపై చర్చ జరుగుతోందన్న ఆయన అది విడతల వారీగా జరుగుతుందన్నారు. మంత్రివర్గ విస్తరణలో పలువురు మంత్రుల శాఖల్లో మార్పులు ఉండబోతున్నాయని జరుగుతున్న ప్రచారంపై సైతం ఆయన స్పందించారు. ఏ శాఖ ఎవరికి శాశ్వతం కాదని అయితే శాఖలపై ఆశలు పెట్టుకోవడం సహజం అన్నారు. నామినేటెడ్ పోస్టుల భర్తీ సైతం త్వరలోనే ఉండబోతుందని తెలిపారు. రాష్ట్రంలో త్వరలోనే భూముల విలువ పెరగనుందని మంత్రి వెల్లడించారు. ఆ మేరకు కసరత్తు జరుగుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ల్యాండ్ వ్యాల్యూ పెంచలేదన్నారు. ధరణి సమస్యలు భూ–భారతితో పరిష్కారం అవుతాయని చెప్పారు. భూముల రిజిస్ట్రేషన్ మ్యాప్‌తో ఈ నెల 20వ తేదీ నుంచి ప్రారంభం అవుతాయని తెలిపారు. మ్యాప్‌తో కూడిన ఫస్ట్ రిజిస్ట్రేషన్ పాలేరులో జరుగుతుందని రెవెన్యూలో కొత్త పాలసీ తీసుకురాబోతున్నామని ఇందుకు సంబంధించి కసరత్తు జరుగుతుందన్నారు. అసైన్డ్ భూములపై ఎక్కువ పిర్యాదులు ఉన్నాయనీ వాటిని త్వరలో పరిష్కరిస్తామని వెల్లడించారు. నాలుగు రకాల కంప్లైంట్స్ ను పరిష్కరించేందుకు అధికారులను ఇప్పటికే ఆదేశించామన్నారు.




**త్వరలోనే బీఆర్ఎస్ బాగోతం బయటకు:**

అసెంబ్లీలో నాపై ప్రతిపక్షం దాడి చేసినప్పుడు మంత్రులు మద్దతుగా నిలిచారని మంత్రి పొంగులేటి అన్నారు. ప్రతిపక్షం ట్రాప్‌లో తను పడనని చెప్పారు. అందుకే ఎంత విమర్శించినా ఓపికగా ఉండి సమాధానం చెప్పానన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అక్రమ పనుల జాబితా తయారవుతోందని సరైన సమయంలో అన్నీ బయటకు వస్తాయని హెచ్చరించారు.



# గ్రేటర్ హైదరాబాద్





## దివ్యాంగులకు ప్రభుత్వ అండ

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ప్రభుత్వం
- పెన్షన్లు, ఉపకరణాల పంపిణీతో దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు
- అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పిస్తూ బాసటగా నిలుస్తున్న పాలన

**షాద్ నగర్, ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో షాద్ నగర్ నియోజకవర్గానికి మంజూరైన ఉచిత మోటార్ సైకిల్ ను పంపిణీ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ల రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్, నందిగామ గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, కౌన్సిలర్లు పెంటయ్య, దిలీప్, బచ్చలి నరేష్, కొప్పినూరి ప్రవీణ్,రాజు నాయక్ ముబారక్ సాధిక్, విగ్నేష్ రెడ్డి మన్నె రవి ముదిరాజ్ కుమారస్వామి గౌడ్, చందు, జంగా నరసింహులు అశోక్ చందు నాయక్, మాధవలు యాదవ తదితరులు పాల్గొనారు..

# అమీన్‌పూర్ ప్రజలకు ఊరట

## ఎస్‌టిపి నిర్మాణ పనులు ఆపాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం

- ప్రజల ఇబ్బందుల దృష్ట్యా కీలక నిర్ణయం తీసుకున్న పటాన్‌చెరు ఎమ్మెల్యే
- నిర్మాణ పనులు తక్షణమే నిలిపివేయాలని అధికారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశం
- స్థానిక నిరసనలకు స్పందన.. ఎస్‌టిపి తరలింపునకు ఎమ్మెల్యే పచ్చజెండా
- అమీన్‌పూర్ వాసుల విజ్ఞప్తికి సానుకూల స్పందన పనులకు బ్రేక్ వేసిన మహిపాల్ రెడ్డి
- మరో అనువైన ప్రాంతంలో ప్లాంట్ ఏర్పాటుకు అధికారుల కసరత్తు



కాలనీ వాసులతో మాట్లాడుతున్న పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్‌చెరు, ఏప్రిల్ 18 (వుదయం)**

ప్రజాస్వామ్యంలో ప్రజల ఆకాంక్షలకు మించినది ఏదీ లేదని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గత కొంతకాలంగా అమీన్‌పూర్ ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్న సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటు అంశంపై శనివారం ఉదయం అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని 993 సర్వే నంబర్‌లో ఎస్‌టిపి కోసం కేటాయించిన స్థలంలో కాలనీవాసులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ప్లాంట్ ఏర్పాటు వల్ల భవిష్యత్తులో తలెత్తే ఆరోగ్య సమస్యలు, కాలుష్యం , దుర్వాసనపై తమకున్న తీవ్ర అభ్యంతరాలను ఎమ్మెల్యే దృష్టికి కాలనీ వాసులు తీసుకు వచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజల ఆవేదనను సావధానంగా విన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. అమీన్‌పూర్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో మురుగునీటి సమస్యను శాస్త్రీయంగా శుద్ధి చేయాలన్న సత్సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఈ ఎస్‌టిపిని ప్రతిపాదించడం జరిగిందని వివరించారు. అయితే, ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయమైనా ప్రజల మేలు కోసమే ఉండాలని, మెజారిటీ ప్రజలు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్నప్పుడు దానిని కొనసాగించడం సబబు కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజల ఆరోగ్యం, వారి మనోభావాల కంటే తనకు ఏదీ ముఖ్యం కాదని స్పష్టం చేస్తూ, అమీన్‌పూర్‌లో ఎస్‌టిపి ఏర్పాటును రద్దు చేయడం లేదా అనువైన మరో ప్రాంతానికి తరలించడం జరుగుతుందని కీలక ప్రకటన చేశారు.అవసరమైతే ఈ అంశాన్ని వ్యక్తిగతంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. నివాస ప్రాంతాల మధ్య ప్లాంట్ నిర్మించడం వల్ల కలిగే ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని, మురుగునీటి తరలింపునకు అవసరమైతే ప్రత్యేక పైప్‌లైన్ల ద్వారా నక్కవాగుకు మళ్లించే ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తామని తెలిపారు. అదే సమయంలో, ఈ ప్లాంట్ నిర్మాణం పై రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ప్రచారాలు చేయవద్దని ప్రత్యర్థులకు సూచిస్తూ, పనులను తక్షణమే నిలిపివేయాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి,మాజీ వైస్ చైర్మన్ నర్సింహ గౌడ్, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి తో పాటు అమీన్‌పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, జలమండలి ఉన్నతాధికారులు సిజిఎం పద్మజ, జిఎం సుబ్బారాయుడు, కాలనీవాసుకు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పేద కుటుంబాలకు పెళ్లి భరోసా

### కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌తో ఆర్థిక అండ

**చేవెళ్ల,ఏప్రిల్ 18 (వుదయం)**

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు గౌరవప్రదమైన వివాహాలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు సమాజంలో మంచి ఫలితాలు ఇస్తున్నాయని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు.చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో చేవెళ్ల మండల మరియు మున్సిపాలిటీ పరిధికి చెందిన 22 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 22,00,352 విలువైన ఆర్థిక సహాయ చెక్కులను ఎమ్మెల్యే కాలే యాదయ్య మరియు మున్సిపల్ చైర్ పర్సన్ సమతా వెంకట్ రెడ్డి, స్వయంగా పంపిణీ చేశారు.లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు ఆడపిల్లల వివాహాల విషయంలో ఎదుర్కొనే ఆర్థిక భారాన్ని తగ్గించడమే ఈ పథకాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం వల్ల అనేక కుటుంబాలు అప్పుల బారిన పడకుండా గౌరవప్రదంగా పెళ్లిళ్లు నిర్వహించ, గలుగుతున్నారు అని చెప్పారు.ముఖ్యంగా బాల్య వివాహాలను అరికట్టడంలో కూడా ఈ పథకాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాల ప్రయోజనాన్ని పొందాలని ఎమ్మెల్యే సూచించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సంక్షేమ పథకాలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమతా వెంకటరెడ్డి, కౌన్సిలర్స్ శైలజ ఆగి రెడ్డి, మద్దెల శ్రీనివాస్, తాళ్ల పల్లి నర్సింలు,గోపాల్ రెడ్డి, కృష్ణ నాయక్, ముడిమ్యాల సర్పంచ్ శ్రీనివాస్,మాజీ సర్పంచ్ లు శంకర్, పడాల ప్రభాకర్, మాజీ సొసైటీ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడిమల్కాపూర్ పాండు ,చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, రవీందర్, నరేందర్ గౌడ్, మైనార్టీ నాయకులు ల్యాకత్ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బీజేపీ కపటనీతి బట్టబయలు చేశాం

- షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల
- చైర్మన్ 'వీర్లపల్లి శంకర్" షాద్ నగర్ లో మీడియా సమావేశం ఏర్పాటు
- చట్టవిరుద్ధంగా డీ లిమిటేషన్ బిల్లును తేవడానికి బీజేపీ చేసిన కుట్ర భగ్నం
- రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం ప్రజాస్వామ్య విజయం
- ప్రజాస్వామ్యాన్ని కాపాడే శక్తుల సత్తా చాటాం



**షాద్ నగర్ ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి):**

131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం ప్రజాస్వామ్య చరిత్రలో కీలక ఘట్టంగా నిలిచిపోతుందని ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం ప్రతిపక్షాల విజయమని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ 'వీర్లపల్లి శంకర్" అన్నారు. కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా మహిళా బిల్లును అడ్డుపెట్టుకొని డిలిమిటేషన్ బిల్ ప్రవేశపెట్టడం దుర్మార్గమైన చర్యను ప్రజాశక్తులు అడ్డుకున్నాయని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని కాపాడే శక్తులు ఏకమైతే ఎలాంటి దురుద్దేశపు చట్టాలనైనా అడ్డుకోవచ్చని ఈ పరిణామం రుజువు చేసిందని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలనే చిత్తశుద్ధి బీజేపీ ప్రభుత్వానికి లేదని శంకర్ అన్నారు. ఫలితంగానే పార్లమెంట్‌లో మహిళా బిల్లు వీగిపోయిందన్నారు. మహిళా రిజర్వేషన్‌లో ఓబీసీ రిజర్వేషన్ అమలు చేయాలని తమ పార్టీ డిమాండ్ చేసిందని చెప్పారు. సంపన్నులే కాకుండా సామాన్య మహిళలు రాజకీయాల్లోకి రావాలనేదే కాంగ్రెస్ పార్టీ ఉద్దేశమన్నారు. కానీ, తమ డిమాండ్లను పట్టించుకోకుండా కేంద్రం మొండిగా వ్యవహరించిందని ఆరోపించారు. పశ్చిమ బెంగాల్, తమిళనాడు ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ ఈ బిల్లులు తెరపైకి తెచ్చిందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు డీలిమిటేషన్ అంశాన్ని జోడించి బీజేపీ కుట్రపూరిత రాజకీయం చేసిందని శంకర్ ఆరోపించారు. పార్లమెంటులో నిన్నటి పరిణామాలు బీజేపీ కపటనీతిని బట్టబయలుచేశాయన్నారు. ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని శంకర్ డిమాండ్ చేశారు. కాగా, లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం ప్రజాస్వామ్య రాజ్యాంగ విజయమని తెలిపారు. చట్టవిరుద్ధంగా డీలిమిటేషన్ బిల్లును తేవడానికి బీజేపీ చేసిన కుట్రలను కాంగ్రెస్ అడ్డుకుందన్నారు. ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు పెంచుకొని రాజకీయ లబ్ధి పొందడానికి వేసిన ఎత్తుగడ దెబ్బతిన్నదని, బీజేపీ ప్రభుత్వ నియంత పోకడలకు అడ్డుకట్ట పడిందని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా కులగణన చేసిన తర్వాత చట్ట సవరణ చేయాలనే కాంగ్రెస్ డిమాండ్ నెగ్గిందన్నారు. 2023లో ఆమోదం పొందిన మహిళా బిల్లు అమలు కోసం బీజేపీపై ఒత్తిడి తెచ్చేందుకు కాంగ్రెస్ ఉద్యమిస్తుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందేమోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, గిరిజన రాష్ట్ర కోఆర్డినేటర్ పి రఘునాయక్, ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కొత్తూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, లింగారెడ్డిగూడెం ఉపసర్పంచ్ ఏరోళ్ల అశోక్, మాజీ ఉపసర్పంచ్ సీతారాం, కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు ముబారక్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం విప్రో పరిశ్రమలో అగ్నిప్రమాదాలపై అవగాహన





**రంగారెడ్డి ఏప్రిల్ 18, (వుదయం ప్రతినిధి ),**

పాత్రికేయ మిత్రులకు తెలంగాణ అగ్నిమాపక శాఖ తరపున తెలియజేయునది ఏమనగా, 2026 సందర్భంగా ఈ రోజు (18042026) మహేశ్వరం అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో మహేశ్వరం జనరల్ పార్క్‌లో ఉన్న విప్రో పర్సనల్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్‌లో పరిశ్రమలలో జరిగే అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా పరిశ్రమలలో అగ్నిప్రమాదాలు ఎలా సంభవిస్తాయి, వాటిని ఎలా నివారించాలి, ప్రమాదం సంభవించినప్పుడు ఎలా స్పందించాలి వంటి అంశాలపై విపులంగా అవగాహన కల్పించబడింది. అదేవిధంగా ఎస్కేపింగ్ మెథడ్స్, CPR పద్ధతులు, రెస్క్యూ విధానాలను ప్రాక్టికల్‌గా చేసి చూపించడం జరిగింది.అగ్నిప్రమాదం జరిగిన సందర్భంలో ఆందోళన చెందకుండా వెంటనే 101 నంబర్‌కు కాల్ చేసి అగ్నిమాపక శాఖకు సమాచారం అందించాలని సూచించారు.ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది విప్రో ర్సనల్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో పాంప్లెట్లు పంపిణీ చేసి, భద్రతా సూచనలు వివరించారు.రంగారెడ్డి జిల్లా డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్3 శ్రీ జి. మురళి మనోహర్ రెడ్డి గారు మాట్లాడుతూ, అన్ని పరిశ్రమలు ఫైర్ సేఫ్టీ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, నిబంధనలు పాటించని పరిశ్రమలపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్3 శ్రీ జి. మురళి మనోహర్ రెడ్డి, మహేశ్వరం అగ్నిమాపక సిబ్బంది స్టేషన్ ఫైర్ ఆఫీసర్ జి. నాగార్జున, లీడింగ్ ఫైర్ ఫైటర్ పి. సాయి కుమార్, ఫైర్ ఫైటర్ టెక్నికల్ బి. నర్సి రెడ్డి, యు. జితేందర్ రెడ్డి, ఫైర్ ఫైటర్స్ జి. పాండు, కె. భాస్కర్, ఎన్. నరేందర్ పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ స్కూల్ తనిఖీ : కలెక్టర్



**మేడ్చల్, ఏప్రిల్ 18, (వుదయం ప్రతినిధి ),**

షామీర్పేట్ మండలంలోని తూముకుంట జడ్పీహెచ్ఎస్ స్కూల్ ను శనివారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్కూల్లో ప్రైమరీ, హై స్కూల్ ఉన్నందున ప్రాధాన్యత క్రమంలో విద్యార్థులకు కనీస సదుపాయాలు అందించాలని అన్నారు. అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు కావాలని ప్రిన్సిపల్ అడగగా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రతిపాదనలు పంపాలని సూచించారు. తరగతి గదులను కంప్యూటర్ ల్యాబ్ ను కలెక్టర్ పరిశీలించారు. నీటి ఎద్దడి చాలా ఉందని మున్సిపల్ వాటర్ సరిపోవడం లేదని బోర్ వేయించాలని ప్రిన్సిపల్ కోరగా సంబంధిత అధికారులకు తెలియజేసి బోర్ వేయించాలని ఆదేశించారు. అత్యవసరమైన మరమ్మత్తులు ముందుగా చేయించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈవో విజయ్ కుమారి, షామీర్పేట్ తాహసిల్దార్ సుచరిత, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీబీఎస్ సి ఫలితాల్లో ఠాగూర్ హైస్కూల్ ప్రభంజనం





- 22 మంది విద్యార్థులకు 90 శాతం పైగా మార్కులు
- 98 పర్సెంట్ మార్క్స్ తో మొదటి స్థానం
- క్రమశిక్షణతో కూడిన విద్య నేర్చుకోవాలిపట్టణ సీఐ సీతారాం
- నేటి విద్యార్థులే రేపటి బావి భారత పౌరులు ఫరూఖ్ నగర్ మండల విద్యాధికారి మనోహర్

**ఫరూఖ్ నగర్, ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి):**

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని, కన్న తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని, పట్టుదలతో కృషి చేస్తే సాధించలేనిది అంటూ ఏదీ ఉండదని ఫరూక్ నగర్ మండల విద్యాధికారి మనోహర్ సూచించారు. పట్టణంలోని ఠాగూర్ హై స్కూల్ ఆడిటోరియం లో శనివారం సీబీఎస్ఈ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ మనోహర్ తో పాటు పట్టణ సీఐ సీతారాం, ఎస్సై సుశీల ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఠాగూర్ హై స్కూల్ విద్యార్థులు సీబీఎస్ఈ ఫలితాల్లో 22 మంది విద్యార్థులు 90% పైగా మార్కులు సాధించడంపై వారు అభినందించారు. కష్టపడి చదివిన ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోయిస్తారని ఆ దిశగా వారి ప్రయత్నం నిరంతరం కొనసాగాలని వారు సూచించారు. నేటి విద్యార్థులు రేపటి భావిభారత పౌరులని , ప్రతి ఒక్కరూ సమాజానికి తాము ఏం ఇస్తున్నామని ఆలోచించి ముందుకు సాగాలి అన్నారు. ఠాగూర్ హై స్కూల్లో విద్యార్థి సీబీఎస్సీ ఫలితాల్లో లో 98 శాతం మార్కులు సాధించడం షాద్నగర్ కే గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఠాగూర్ హై స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ వంశి కేశవరం, ప్రిన్సిపల్ అంజలి, ఉపాధ్యాయులు నరేష్, సంతోష్, కుమార్, మాధవి లత, శ్రీనివాస్, పద్మావతి, ఇందిర తదితరులు పాల్గొన్నారు..

## అంగన్వాడీలో సామూహిక శ్రీమంతాలు



**మెదక్ జిల్లా ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి):**

నిజాంపేటలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం గర్భిణులకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ చలిమేటి నరేందర్ గర్భిణులకు చీరలు, గాజులు, పండ్లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతులైన చిన్నారులు జన్మిస్తారని తెలిపారు. ఉపసర్పంచ్ బాబు, వార్డు సభ్యురాలు నజీమా, అంగన్వాడీ టీచర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

# రెండు లక్షల ఉద్యోగాల పేరుతో యువతను మోసం చేసిన కాంగ్రెస్

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సీనియర్ జర్నలిస్టు ఎ.రమణ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం

**హైదరాబాద్ ,ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి):**

ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు హామీ ఇచ్చి మోసం చేసిందని నిరుద్యోగల యువకులు, నిరుద్యోగ సంఘాల నాయకులు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావొస్తున్నా ఆ హామీని నిలబెట్టుకోలేదని , ఎన్నికలకు ముందు ఇచ్చి న వాగ్దానాలపై ప్రశ్నిస్తున్న నిరుద్యోగులపై పోలీసులతో విచక్షణారహితంగా దాడులు చేయిస్తున్నారని వారు మండిపడ్డారు. నిరుద్యోగుల విషయంలో కాంగ్రెస్ పార్టీది నయవంచన అని విద్యార్థి సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ జర్నలిస్టులు ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'తెలంగాణలో ఉద్యోగాలు నిరుద్యోగ సమస్య' అనే అంశంపై సీనియర్ జర్నలిస్ట్ ఎ. రమణకుమార్, యార నవీన్ కుమార్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ..ఉద్యోగం వ్యక్తిగత అవసరమే కాదు వ్యవస్థ అవసరమని, విధాన నిర్ణయాలు తీసుకునేవాళ్లు ఈ కోణంలో ఆలోచిస్తే సానుకూల దృక్పథంతో నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తారు. ఈ ఆలోచన లేకపోవడంతో తెలంగాణలో నిరుద్యోగం బాగా పెరిగిపోయింది. దీనికి ప్రధాన బాధ్యత ప్రభుత్వాలదే. ప్రభుత్వం అందరికీ ఉద్యోగాలు ఇవ్వలేకపోవచ్చు. కానీ ఉపాధి కల్పించాలి. దురదృష్టవశాత్తు అధికారంలోకి వచ్చే ముందు నిరుద్యోగులకు చాలా హామీలు ఇచ్చింది. ఉద్యోగం రావాలంటే రేవంత్ పోవాలి. నిరుద్యోగానికి ఇదే పరిష్కారం అన్నారు. మొదటి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. ప్రభుత్వ రాయితీతో ఏర్పడిన కంపెనీలో 75 శాతం మంది తెలంగాణ యువతకే ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. మొదటి క్యాబినెట్ లోనే మెగా డీఎస్సీ అన్నారు. ఇట్లా చెట్ల మీద విస్తర్లు కుట్టినట్టు హామీలు ఇచ్చారని మండిపడ్డారు. 67 ఉద్యోగాలు ఇచ్చామని అసెంబ్లీలో చెప్పారు. వాస్తవానికి వాళ్లు భర్తీ చేసింది 17 వేల ఉద్యోగాలు మాత్రమే. ఈ రెండున్నర సంవత్సర పాలనలో ఏ డిపార్ట్‌మెంట్‌లో ఎన్ని ఖాళీలు ఉన్నాయో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంపద సృష్టించేవాడికే పాలకుడిగా కొనసాగే హక్కు లేదు. ఏ మొఖం పెట్టుకుని అశోక్‌నగర్ కు రాహుల్, ప్రియాంక గాంధీని రేవంత్ రెడ్డిని తీసుకెళ్లారని దాసోజు ప్రశ్నించారు. నిరుద్యోగులను రెచ్చగొట్టి వాళ్లతో ఓట్లు వేయించుకుని వాళ్లతో మాట్లాడటానికి సమయం లేదు. విద్యార్థులు, నిరుద్యోగుల పట్ల అమానుషంగా ప్రవర్తించడానికి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారా అని నిలదీశారు. ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడం లేదు. ప్రైవేట్ ఉద్యోగాలు భర్తీ కావడం లేదు. ఇవాళ చాలా కంపెనీలు వెళ్లిపోయాయి. ఇంత దుర్మార్గం జరుగుతుంటే హిల్ట్ పాలసీ పేరుతో ఉద్యోగాలు కల్పించే కంపెనీలను మూతపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. టీజీపీఎస్సీ మాజీ సభ్యులు సి. విఠల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలంటే కేరళ మోడల్ ఉద్యోగ నియామకాలు జరగాలని అన్నారు. ప్రైవేట్ సంస్థల్లో కూడా స్థానికులకు ఉద్యోగాలు వచ్చే ప్రభుత్వాలు కఠినమైన జీవో తీసుకురావాలని, అప్పుడు నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని ఉద్యమకాలంలో ప్రచారం చేశాం. రాష్ట్ర ఏర్పాటు తర్వాత 12 ఏళ్ల తర్వాత ఇంకా నిరుద్యోగం గురించి మాట్లాడుకుంటున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుస్థితికి కారణం రాష్ట్రం కోసం పోరాడిన వ్యక్తులు, పార్టీలు, సంస్థలు మౌనంగా ఉండటమే అన్నారు . తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యోగ సంఘాలు వాళ్ల డిపార్ట్‌మెంట్‌లో ఖాళీల భర్తీ గురించి ప్రశ్నించే పరిస్థితి లేదని , 2014 లో లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే , ఇప్పుడు 2 లక్షల ఉద్యోగాలు ఉన్నాయని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో లక్షా అరవై వేల ఉద్యోగాలు భర్తీ చేసినా, ఈ పన్నెండేళ్ల కాలంలో రిటైర్మెంట్ వల్ల ఏర్పడిన ఖాళీలతో ఆ సంఖ్య 2 లక్షలకు చేరిందన్నారు. తెలంగాణ పునర్ నిర్మాణం కోసం జర్నలిస్టుల ఆధ్వర్యంలోనే అన్ని వేదికలను ఐక్యం చేసే కృషి జరగాలని విఠల్ అన్నారు. రెండు లక్షల ఖాళీలతో పాలన ఎలా సమర్థవంతగా నడుస్తుందని ప్రశ్నించారు. బ్యూరోక్రాట్స్ మాత్రమే ప్రభుత్వాలను నడుపుతున్నారని అందువల్లే ఇలాంటి సమస్యలు వస్తున్నాయని వాపోయారు.

ఆందోల్ మాజీ శాసనసభ్యులు క్రాంతి మాట్లాడుతూ.. నిరుద్యోగ సమస్య ఇప్పటిది కాదని అన్నారు. శాశ్వత పరిష్కారం కావాలంటే ఐక్యంగా ముందుకు రావాలన్నారు. దీనికోసం నిరుద్యోగల జేఏసీ ఏర్పాటు చేయాలని, దీర్ఘకాలికంగా పోరాడితే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. రాష్ట్ర గ్రంథాల పరిషత్ మాజీ చైర్మన్ అయాచితం శ్రీధర్ప్రభుత్వాన్ని స్తంభింపజేసే శక్తి నిరుద్యోగులకు ఉన్నది. కాబట్టి మీరంతా సంఘటితమై ఉద్యమిస్తే ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల సాధ్యమవుతుందన్నారు. రేవంత్ రెడ్డి ఉద్యోగం ఇస్తాడని, నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇచ్చారు. దీన్ని నిరుద్యోగులు విశ్వసించారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నమ్మక ద్రోహం చేసింది. అసెంబ్లీ వేదికగా ఎన్ని ఉద్యోగాలు ఇచ్చింది చెప్పారు. కానీ బైట అబద్ధాలు ఆడుతున్నదన్నారు. ఆర్థిక విశ్లేషకులు డి. పాపారావు మాట్లాడూతూ.. ప్రైవేటీ కరణ, టెక్నాలజీ పెరిగాక ఉద్యోగాలు తగ్గిపోయాయి. అమెరికాలో ఉద్యోగాలు పోయాయి. ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వకపోవడానికి పొదుపు చర్యల పేరుతో ప్రపంచ బ్యాంక్ పెట్టిన షరతుల్ల వల్లే అన్నారు. పోటీ పరీక్షల నిపుణుడు అశోక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఎలాగూ ఇవ్వదు. కాబట్టి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారికి మధ్యాహ్న భోజనం పెట్టాలన్నారు. . కాంగ్రెస్ ఇచ్చినవి 17 వేల ఉద్యోగాలు మాత్రమే అన్నారు. అనాన్ ముల్కీ గో బ్యాక్ అంటే తప్పా లక్షలాది మంది నిరుద్యోగులకు పరిష్కారం దొరకదన్నారు. మాజీ వీసీ ప్రొఫెసర్ సీతారామరావు మాట్లాడుతూ.. అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు సాధ్యం కాదు కాబట్టి వివిధ జిల్లాల్లో ఉన్న వనరులను దృష్టిలో పెట్టుకుని దానికి అనుగుణంగా ప్రభుత్వం పాలసీ రూపొందించాలి.

ఆయా రంగాల్లో అవసరమైన సిల్క్ నిరుద్యోగులకు నేర్పించాలి. 5 శాతం కంటే నిరుద్యోగ సమస్య ఉండకుండా చూడాలన్నారు.జర్నలిస్ట్ నాయకులు మారుతీ సాగర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఉద్యోగులకు జీతాలు పెంచుతామని, ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చింది. కానీ ఇవి అమలుకాలేదు. వీటిపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు నవీన్,నర్ర విజయ్, ఆసరి రాజు, నిరుద్యోగ జేఏసీ నాయకులు భూక్యా కుమార్, సింధూరెడ్డి, ప్రత్యూష, కొడంగల్ రవికుమార్ డీవైఎఫ్‌వై నాయకులు వెంకటేష్, పీవైఎల్ నాయకులు బీఎస్ కృష్ణ, బీఆర్ఎస్‌వీ నాయకులు తుంగబాలు, ఐఐటీ స్కాలర్ రమావత్ మోహన్, ఇజాజ్,హరీశ్, పీడీఎస్‌యూ విద్యార్థి నేత మహేశ్ తదితరులు పాల్గొన్నారు.




"నాటో కాగితపు పులి ఇప్పుడు హోర్ముజ్ సంక్షోభం ఒక కొలిక్కి వచ్చినా నేపథ్యంలో మా సహాయం కావాలా అని నాటో అడిగింది. అక్కర లేదు అని చెప్పాను. అవసరానికి ఉపయోగపడని వారు కాగితపు పులులే. చాలా మంచి విషయాలు జరుగుతున్నాయి. లెబనాన్ విషయంలోనూ మంచే జరుగుతున్నది. ప్రస్తుతం జరుగుతున్న చర్చల్లో ఇరాన్ అన్ని షరతులకు అంగీకరిస్తోంది. అమెరికా, ఇరాన్ కలిసి టెహ్రాన్ లోని యురేనియం నిల్వలను భారీ తవ్వకాల ద్వారా వెలికితీసి అమెరికాకు తీసుకొనివస్తాం. అంతా మంచే జరుగుతుంది. ఒప్పందానికి చాలా చేరువలో ఉన్నాం."

**- శుక్రవారం నాడు వివిధ మీడియా సంస్థలతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్**

## వే'మన'పద్యం

**దాతకానివాని దరచుగా వేడిన**
**వాడు దాత యౌనె వసుధలోన**
**అవురు దర్భయౌనె యబ్ధిలో ముంచినా**
**విశ్వదాభిరామ! వినురవేమ**



## సంపాదకీయం

# ప్రతిపక్ష ఐక్యత

రాజీయాల్లో ఎన్నో విశేష సంఘటనలు చూశాము. మరెన్నో చూస్తాము. అబ్బురపరిచే పరిణామాలు సంభవించాయి, సంభవిస్తాయి. ఒక్క ఓటు తేడాతో కేంద్రంలో ప్రభుత్వం కుప్ప కూలిపోవడం , తాను మద్దతిచ్చి గద్దెనెక్కించిన ఫ్రంట్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ అనతి కాలంలో స్వహస్తాలతో కూల్చివేసిన సన్నివేశాన్ని గమనించాము. ఇప్పుడు కీలకమైన ఒకటి రెండు రాష్ట్రాల ఎన్నికల్లో గెలుపుకోసం రాజ్యాంగ సవరణ బిల్లును, విలువైన మూడురోజుల పార్లమెంటు సమావేశాల కాలాన్ని కేంద్రంలోని పాలక కూటమి దుర్వినియోగం చేసిందని ఏర్పాటైన అభిప్రాయాన్ని కొట్టిపారేయలేము.మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడానికి ఉద్దేశించిన రాజ్యాంగసవరణ బిల్లును ఓడించిన ప్రతిపక్షాన్ని మహిళలు ప్రతి ఎన్నికలోనూ ఓడించి తీరుతారని శుక్రవారం నాడు బిల్లు వీగిపోయిన తర్వాతక్ కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా అన్నారు.. అంటే బి జె పి సైతం పశ్చిమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు,ఆ తర్వాత వచ్చే ప్రతి ఎన్నికలోనూ మహిళల ఓట్లను గుత్తగా వేయించుకోవాలనే లక్ష్యంతోనే ఈ రాజ్యాంగ బిల్లును ఇప్పుడు తీసుకొచ్చిందని అమిత్ షా పరోక్షంగా ప్రకటించారన్న మాట. పరిపాలన ప్రజల సంతృప్తి మేరకు, సమస్యలకు శాస్త్రీయమైన పరిష్కారాలు సాధిస్తూ జరగాలి.అంతేగాని గెలుపు కోసం అడ్డ దారి వ్యూహాలతో కాదు. దురదృష్టవశాత్తు బిజెపి ఈ రాజ మార్గాన్ని అనుసరించడం లేదు.అధికారంలోకి వచ్చిన 12 ఏళ్ల చరిత్రలో రాజ్యాంగ సవరణ పై ఓటింగులో అది వీగిపోవడం ఇదే మొదటి సారి.ఆది నుంచి రాజ్యసభలో అవసరమైన బలం లేని ఎన్ డి ఎ ప్రభుత్వం బిజెపి నేతల చాకచక్యంతో అనేక కీలక రాజ్యాంగ సవరణ బిల్లులను నెగ్గించుకున్నది. ఈసారి కూడా శుక్రవారం నాటి ఓటింగులో ఎన్ డి ఎ కి సొంత ఓట్లకు మించి ఆరు ఓట్లు అదనంగా పడ్డాయి. లోక్ సభలో 528 మంది సభ్యులు ఓటింగులో పాల్గొనగా అనుకూలంగా 298 ఓట్లు పడ్డాయి. ఎన్ డి ఎ బలం 292.అవసరమైన మూడింట రెండు వంతుల బలాన్ని సంపాదించుకోడానికి ప్రతిపక్షాన్ని ఆర్థించి తగిన పథకాన్ని అమల్లో పెడితే కాకపోయి ఉండేది. ముఖ్యంగా మహిళల బిల్లు కు డీలిమిటేషన్ బిల్లును జోడించకుండా ఆ ఒక్కదాన్నే ప్రతిపాదించివుంటే ప్రతిపక్షాలు ఓటు వేసివుండేవి.తగిన చర్చ జరగని ఇంకా వుడికీ ఉడకని అన్నం వంటి నియోజకవర్గాల billunu జోడించడంలోని దురుద్దేశాన్ని ప్రతిపక్షం తెలుసుకున్నది.ప్రతిపక్షాన్ని మహిళల ముందు బోనులో నిలబెట్టడానికే ఈ ఓటమిని బిజెపి కొని తెచ్చుకున్నదని మొదటి నుంచి వినవస్తున్న విమర్శను కాదనలేము. 2026 జనగణన తర్వాత మహిళలకు కోటా అమల్లోకి తేవాలని 2023 లోనే పార్లమెంట్ లో చట్టం చేసుకొన్నాము.అది సజీవంగా ఉండగా మరో బిల్లును దానితోబాటు పునర్విభజన బిల్లును అమోదింప జేసుకోడానికి బిజెపి తొందరపడడంలో దాని నిజాయతీ లోపం కనిపిస్తున్నది. మొత్తానికి మొదటి సారిగా ప్రతిపక్ష కూటమి 'ఇండియా' అనూహ్యమైన ఐక్యతను ప్రదర్శించింది.

### రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# తేటతెల్లమైన డీలిమిటేషన్ కుతంత్రం

మెజీషియన్ గొలుసులు తెంచుకోలేకపోయాడు. తాళం చెవి మరిచి గారడీ చేయడంలో విఫలమయ్యాడు. తన ఎత్తుగడలు వ్యూహాలకు నిన్న లోక్ సభలో ఎదురుదెబ్బ తాకింది. రాజ్యాంగ సవరణ యత్నాలు వీగిపోయాయి. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ (131వ సవరణ) బిల్లును హడావిడిగా ప్రవేశపెట్టిన తీరు చూస్తే, అది మహిళల సాధికారత కోసం కాదని స్పష్టమవుతోంది. దీన్ని 33% మహిళా రిజర్వేషన్ అమలు అంటూ ప్రచారం చేసినా, వాస్తవానికి ఇది ఒక ట్రోజన్ గుర్రంలా పనిచేసే కుట్ర. లోక్‌సభ స్థానాలను ఉత్తర దిశగా భారీగా మార్చడం, జనాభా నియంత్రణలో ముందున్న దక్షిణ రాష్ట్రాలను శిక్షించడం, తద్వారా బీజేపీకి దశాబ్దాల పాటు ఎన్నికల ఆధిపత్యం కల్పించడం ఈ బిల్లు అసలు ఉద్దేశం. 2026 ఏప్రిల్ 17న లోక్‌సభలో ఈ బిల్లు అవసరమైన మెజారిటీకి 54 ఓట్లు తక్కువగా పడిపోవడంతో, ఏకమై నిలిచిన ప్రతిపక్షం భారత సమాఖ్య వ్యవస్థను తాత్కాలికంగా రక్షించింది. ఇదే క్రమంలో బీజేపీ అసలు ఉద్దేశాలు పూర్తిగా బహిర్గతమయ్యాయి. ఈ బిల్లు, డిలిమిటేషన్ బిల్లు , కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లుతో కలిసి ప్రవేశపెట్టడం రాజకీయ మోసానికి నిదర్శనంగా నిలిచాయి . 2023లో ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేస్తున్నామని చెప్పినా, ఇది వాస్తవానికి భారత సమాఖ్య నిర్మాణంపై దాడిలా మిగిలిపోతున్నది. లోక్‌సభ స్థానాలను 543 నుండి సుమారు 850కి పెంచుతూ, 2011 జనాభా గణాంకాల ఆధారంగా కొత్త పటాన్ని రూపొందించడం ద్వారా ఉత్తర భారత రాష్ట్రాలకు లాభం చేకూర్చడం దీని లక్ష్యం. ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలు ఎక్కువ జనాభా కారణంగా లాభపడగా, తెలంగాణ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ వంటి రాష్ట్రాలు నష్టపోతాయి.



ఇది మహిళల సాధికారత కోసం కాదు; ఇది ఎన్నికల ఇంజినీరింగ్. దేశ ఆర్థిక అభివృద్ధికి, ఐటీ విప్లవానికి, వ్యవసాయ ఎగుమతులకు, పన్ను ఆదాయానికి పెద్దపీట వేసిన దక్షిణ రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యం తగ్గిపోతుంది. తెలంగాణ వంటి రాష్ట్రాలు, సమాన అభివృద్ధి కోసం పోరాడిన రాష్ట్రాలు, ఈ మార్పులతో తీవ్ర నష్టాన్ని చవిచూస్తాయి. బీజేపీ మిత్రపక్షాలు కూడా ఈ కుట్రలో భాగస్వాములై, సమాఖ్య వ్యవస్థను బలి పీఠంపై ఉంచాయి.

ఈ బిల్లును "దేశద్రోహ చర్య"గా రాహుల్ గాంధీ అభివర్ణించడం యాదృచ్ఛికం కాదు. ఇది మహిళలకు అధిక ప్రాతినిధ్యం కల్పించే ప్రయత్నం కాదు; దేశ ఎన్నికల భౌగోళిక స్వరూపాన్ని మార్చే ప్రయత్నం. తాజా జనాభా గణాంకాల కోసం ఎదురు చూడకుండా, 2011 గణాంకాలను ఉపయోగించడం ద్వారా ఉత్తర రాష్ట్రాలకు శాశ్వత ప్రయోజనం కల్పించాలని బీజేపీ ప్రయత్నించింది. "ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్" అంటూ ఉపన్యాసాలు ఇస్తూ, అదే సమయంలో సమాన ప్రాతినిధ్యాన్ని దెబ్బతీయడం బీజేపీ ద్వంద్వ వైఖరిని బహిర్గతం చేస్తోంది. బీజేపీ వైఖరి లోప భూయిష్టం. మహిళా రిజర్వేషన్‌పై గతంలో వ్యతిరేకించిన వారు, ఇప్పుడు రాజకీయ అవసరాల కోసం దీనిని వినియోగిస్తున్నారు. ఒబిసి, ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఉపవిభాగాలపై స్పష్టత ఇవ్వలేదు. అమలు కోసం స్పష్టమైన రోడ్‌మ్యాప్ లేదు. కానీ 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, దీనిని కొత్త ప్రచార సాధనంగా మార్చారు. ఈ బిల్లును ఓడించడం ద్వారా ప్రతిపక్షం మహిళల హక్కులను మాత్రమే కాదు, దేశ సమాఖ్య సమతుల్యతను కూడా కాపాడింది. మహిళలను భావోద్వేగంగా ఉపయోగించి, జనాభా ఆధారిత ప్రాతినిధ్య మార్పులను బలవంతంగా అమలు చేయాలన్న బీజేపీ వ్యూహం విఫలమైంది. మహిళలు ఈ రాజకీయ నాటకంలో కేవలం పావులుగా ఉపయోగించబడ్డారు. ఈ బిల్లుపై ఓటమి రాజ్యాంగ విలువలకు విజయం అయినప్పటికీ, పోరాటం ఇక్కడితో ముగియదు. ప్రతిపక్షంపై "మహిళల వ్యతిరేకం" అనే ప్రచారం ప్రారంభమైంది. కానీ వాస్తవంగా మహిళలను మోసం చేసినవారు ఎవరో ప్రజలకు తెలుసు. జనాభా లెక్కలను ఆలస్యం చేసినది, నిజమైన డిలిమిటేషన్‌ను వాయిదా వేసింది, మహిళల సాధికారత పేరిట రాజకీయ లాభాల కోసం కుట్ర పన్నింది బీజేపీయే. భారతదేశం మెరుగైన రాజకీయాలను అర్హిస్తుంది. మహిళలకు నిజమైన సాధికారత కావాలి—మాత్రమే కాదు, అది వెంటనే అమలు అయ్యే విధంగా ఉండాలి. దక్షిణ రాష్ట్రాలు తమ అభివృద్ధికి తగిన ప్రాతినిధ్యం పొందాలి. తెలంగాణ ప్రజలు తమ హక్కులను కోల్పోరు. బీజేపీ అసలు ఉద్దేశాలు బయటపడ్డాయి. ఇప్పుడు ప్రజల చేతుల్లోనే నిర్ణయం ఉంది. నిజమైన మహిళా సాధికారత మరియు సమాఖ్య న్యాయం సాధించాలంటే, ఇలాంటి రాజకీయాలను తిప్పికొట్టాలి.

*ఇది మహిళల సాధికారత కోసం కాదు; ఇది ఎన్నికల ఇంజినీరింగ్. దేశ ఆర్థిక అభివృద్ధికి, ఐటీ విప్లవానికి, వ్యవసాయ ఎగుమతులకు, పన్ను ఆదాయానికి పెద్దపీట వేసిన దక్షిణ రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యం తగ్గిపోతుంది. తెలంగాణ వంటి రాష్ట్రాలు, సమాన అభివృద్ధి కోసం పోరాడిన రాష్ట్రాలు, ఈ మార్పులతో తీవ్ర నష్టాన్ని చవిచూస్తాయి. బీజేపీ మిత్రపక్షాలు కూడా ఈ కుట్రలో భాగస్వాములై, సమాఖ్య వ్యవస్థను బలి పీఠంపై ఉంచాయి.*




- పి.వి. కొండల్ రావు
7569495833

# నీ నుండి నువ్వు ఎక్కడికి పారిపోతావు?

నిద్రపోతే కలలు వస్తాయి, మేలుకుంటే చింతలు వస్తాయి మరి మనిషి ఏ క్షణంలో నిజంగా జీవిస్తున్నాడు? ఈ ప్రశ్న వినడానికి ఒక తాత్విక చిక్కుముడిలా అనిపించవచ్చు కానీ, ఇది ప్రతి ఒక్కరి గుండె లోతుల్లో ప్రతిధ్వనించే అస్తిత్వ వేదన. ఒక క్షణం ఆగి చుట్టూ చూడండి. మీరు చదివే ఈ అక్షరాలను స్పృశిస్తూనే మీ మనసు ఏ తీరాలకు పరుగెత్తుతోంది? రేపటి డెడ్‌లైన్ల గురించో, నిన్నటి చేదు జ్ఞాపకాల గురించో, లేక వచ్చే నెల ఇంటి అద్దె గురించో మనసు అనే మదగజం ఒక్క చోట స్థిరంగా ఉండదు. ఇది కేవలం మీ వ్యక్తిగత అలజడి కాదు.ఇది ఆధునిక మానవ నాగరికతకు పట్టిన ఒక వింత వ్యాధి. ఈ వ్యాసం ఆ పలాయన వాద మూలాలను వెతకడానికి, మనల్ని మనం తిరిగి ఆవిష్కరించుకోవడానికి చేసే ఒక చిన్న ప్రయత్నం.సాధారణంగా పరారీ అనే పదం వినగానే చట్టానికి దొరకకుండా తప్పించుకునే నేరస్తులో, లేదా బాకీలు తీర్చలేక ఊరు వదిలి వెళ్ళేవాళ్లో గుర్తొస్తారు. కానీ, మన చుట్టూ ఉన్న కోట్లాది మంది మనం కూడా ప్రతిరోజూ ఒక పరారీలో ఉన్నాం. అది బయటి వ్యక్తుల నుండి కాదు, మనలోని నిజమైన తాను నుండి. తన అంతరాత్మ వినిపించే సత్యాలను భరించలేక, ప్రస్తుత క్షణం ఇచ్చే నిశ్శబ్దాన్ని తట్టుకోలేక, మనిషి గతం లోకో లేదా ఊహల భవిష్యత్తులోకో పలాయనం చిత్తగిస్తున్నాడు. మనసు ఒక రకమైన ఎగ్జిట్ రూట్ వెతుక్కుంటూనే ఉంటుంది. ఎందుకంటే, ఆగి ఆలోచించడం అంటే మన లోపల గూడుకట్టుకున్న చేదు నిజాలను ఎదుర్కోవడం.

మనుషులు అతి ఎక్కువగా ఎవరి నుండి పారిపోతారు అంటే నిస్సందేహంగా అది తమ నుండి తామే. చీకటి పడ్డాక మంచం మీద వాలగానే నిద్ర ఎందుకు రాదు? ఎందుకంటే ఆ నిశ్శబ్దంలో మనసు తన అసలు స్వరంతో మాట్లాడటం మొదలుపెడుతుంది. పగలు పనుల హడావిడిలో నొక్కేసిన ప్రశ్నలు అప్పుడు పడగ విప్పుతాయి. ఆ మాటలు వినడానికి ధైర్యం లేక, వెంటనే స్మార్ట్‌ఫోన్ వెలుగులోకి తలదూరుస్తాం. సోషల్ మీడియా స్క్రీన్ స్క్రోల్ చేస్తూ ఆ నిశ్శబ్దాన్ని ఖతం చేస్తాం. ఈ డిజిటల్ పరారీ అత్యంత ప్రమాదకరమైన మత్తుగా మారిపోయింది.పాశ్చాత్య మేధావి బ్లేజ్ పాస్కల్ శతాబ్దాల క్రితమే ఒక అద్భుతమైన మాట అన్నాడు మనిషి తన గదిలో ఒంటరిగా, ప్రశాంతంగా కూర్చోలేకపోవడం వల్లే లోకంలో సగం కష్టాలు పుడుతున్నాయి. నిజమే కదా! మనం ఒంటరిగా కూర్చోలేం. ఆ సమయంలో వచ్చే భయాలు, పశ్చాత్తాపాలు ఎదుర్కోవడం కంటే పారిపోవడం సులభమని భావిస్తాం. మనసు అనే యంత్రం వర్తమానంలో జీవించడానికి మొండిగా నిరాకరిస్తుంది.మనం భోజనం చేస్తున్నప్పుడు ఆ రుచిని ఆస్వాదించం. బదులుగా ఆఫీసులో జరగబోయే మీటింగ్ గురించి ఆందోళన చెందుతాం. పిల్లలతో ఆడుకుంటున్నప్పుడు మన చేతులు వాళ్ళను స్పృశిస్తున్నా, మనసు మాత్రం క్రెడిట్ కార్డు బిల్లుల చుట్టూ తిరుగుతుంటుంది. ఇది మనం నిరంతరం చేసే పరారీ "ఇప్పుడు" అనే అమూల్యమైన క్షణాన్ని బలి ఇచ్చి, ఎప్పుడో జరిగిపోయిన "అప్పుడు"లో లేదా ఎప్పుడో రాబోయే



*మనిషికి అత్యంత ఇష్టమైనది, అదే సమయంలో అత్యంత భయానకమైనది ఏదైనా ఉందంటే అది ప్రేమ. మనం ప్రేమను కోరుకుంటాం కానీ అది దగ్గరకు వస్తే పారిపోతాం. ఎందుకంటే ఎదుటి వ్యక్తికి దగ్గరైతే, మన బలహీనతలు వాళ్ళకు తెలిసిపోతాయేమోనని భయం. రేపు వాళ్ళు మనల్ని వదిలివెళితే కలిగే గాయం తట్టుకోలేమని ముందుగానే గోడలు కట్టుకుంటాం.చాలా వైవాహిక బంధాలు విఫలం కావడానికి కారణం శారీరక దూరం కాదు, భావోద్వేగ పరారీ. ఒకే మంచం మీద పడుకున్నా, ఇద్దరూ తమ తమ మనసులనే దీవుల్లో విడివిడిగా బతుకుతుంటారు. ఒకరి కళ్ళలోకి ఒకరు నేరుగా చూసి మనసు విప్పి మాట్లాడుకోవడానికి భయపడతారు. ఈ భావోద్వేగ పరారీ సమాజంలో ఒక నిశ్శబ్ద మహమ్మారిలా వ్యాపిస్తోంది. నేడు మనకు పారిపోవడానికి వేల మార్గాలు ఉన్నాయి.*

అప్పుడు లో గడుపుతుంటాం. భగవద్గీతలో శ్రీకృష్ణుడు అర్జునుడికి చెప్పిన పరమ సత్యం కూడా ఇదే.నీ అధికారం, నీ విధి, నీ జీవం కేవలం ఈ క్షణంలో, ఇక్కడే ఉంది. కానీ మనం ఆ పాఠాన్ని పుస్తకాల్లోనే వదిలేశాం. గతపు తాలూకు బరువు మనల్ని వెనక్కి లాగుతుంటే, భవిష్యత్తు తాలూకు భయం మనల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఫలితంగా వర్తమానం ఒక అనాథలా మిగిలిపోతోంది.మరి కొంతమంది బాధ్యతల ముసుగులో పరారీ అవుతుంటారు. ఇంట్లో భార్యాపిల్లలతో గడపడం, వాళ్ళ భావోద్వేగాలను పంచుకోవడం కష్టమనిపించినప్పుడు నాకు ఆఫీసులో చాలా పని ఉంది అని తప్పించుకోవడం ఒక రకమైన పలాయనం. అలాగే, ఒక తల్లి తన వ్యక్తిగత బాధలను, ఆశయాలను అణచి వేస్తూ నాకు పిల్లలే ముఖ్యం, ఇల్లు కడిగితేనే మనశాంతి అని తనను తాను మోసం చేసుకోవడం కూడా పరారీయే.సమాజం కూడా మనకు ఇదే నేర్పింది. బాధపడకు, గతం గతః, ముందుకు సాగిపో అని ఉపదేశిస్తుంది. అంటే బాధను అనుభవించకు, దాన్ని తొక్కిపెట్టు అని అర్థం. కానీ అణచిపెట్టిన బాధ చనిపోదు. అది లోపల విషమై పేరుకుపోయి, సమయం దొరికినప్పుడు వడ్డీతో సహా బయటపడుతుంది. తనను తాను ఎదుర్కోలేక, ఆత్మవిశ్వాసం కోల్పోయి ఒంటరితనంలో కూరుకుపోవడం. వర్తమానాన్ని భరించలేక గత భవిష్యత్తుల్లో బతుకుతూ జీవితాన్ని అసంపూర్ణం చేసుకోవడం. సాన్నిహిత్యానికి భయపడి, మనసుల మధ్య దూరాన్ని పెంచుకుంటూ యాంత్రికంగా జీవించడం.నిశ్శబ్దాన్ని తట్టుకోలేక మత్తులో మునిగి, సృజనాత్మకతను మరియు మానసిక ప్రశాంతతను కోల్పోవడం.

మనిషికి అత్యంత ఇష్టమైనది, అదే సమయంలో అత్యంత భయానకమైనది ఏదైనా ఉందంటే అది ప్రేమ. మనం ప్రేమను కోరుకుంటాం కానీ అది దగ్గరకు వస్తే పారిపోతాం. ఎందుకంటే ఎదుటి వ్యక్తికి దగ్గరైతే, మన బలహీనతలు వాళ్ళకు తెలిసిపోతాయేమోనని భయం. రేపు వాళ్ళు మనల్ని వదిలివెళితే కలిగే గాయం తట్టుకోలేమని ముందుగానే గోడలు కట్టుకుంటాం. చాలా వైవాహిక బంధాలు విఫలం కావడానికి కారణం శారీరక దూరం కాదు, భావోద్వేగ పరారీ. ఒకే మంచం మీద పడుకున్నా, ఇద్దరూ తమ తమ మనసులనే దీవుల్లో విడివిడిగా బతుకుతుంటారు. ఒకరి కళ్ళలోకి ఒకరు నేరుగా చూసి మనసు విప్పి మాట్లాడుకోవడానికి భయపడతారు. ఈ భావోద్వేగ పరారీ సమాజంలో ఒక నిశ్శబ్ద మహమ్మారిలా వ్యాపిస్తోంది.నేడు మనకు పారిపోవడానికి వేల మార్గాలు ఉన్నాయి. సోషల్ మీడియా రీల్స్, వెబ్ సిరీస్‌ల మేజిక్, ఆన్‌లైన్ గేమింగ్ ఇవన్నీ మనల్ని వాస్తవం నుండి వేరు చేసే మత్తు పదార్థాలు. ఒక గంట రీల్స్ చూశామంటే, ఆ గంట సేపు మన కష్టాలు గుర్తుకురావు. కానీ ఆ స్క్రీన్ ఆఫ్ చేయగానే నిశీధి మళ్ళీ మనల్ని ఆవహిస్తుంది. ఈ పరారీ వల్ల సమస్యలు పరిష్కారం కావు, పైగా మన సమయం, శక్తి హరించుకుపోతాయి. సమస్య బయట ఎక్కడో లేదు, అది మన లోపలే ఉంది. దాన్ని పరిష్కరించకుండా ఎక్కడికి పారిపోయినా అది నీడలా వెంటాడుతూనే ఉంటుంది.ఈ నిరంతర పరారీకి చరమగీతం పాడటం ఎలా? దీనికి మూడు సూత్రాలు ఉన్నాయి. రోజులో కనీసం పది నిమిషాలు ఏ ఎలక్ట్రానిక్ పరికరాలు లేకుండా ప్రశాంతంగా కూర్చోండి. మీ మనసు చెప్పే ఏడుపులు, పెడబొబ్బలు అన్నీ వినండి. మీ మనసు మీ శత్రువు కాదు; అది కేవలం సరైన దారి తెలియక అరిచే చిన్న బిడ్డ. దానికి మీ సాంగత్యం కావాలి.కష్టం వచ్చినప్పుడు తప్పించుకోకండి. దాన్ని అనుభవించండి. వర్షంలో తడిస్తే చర్మం తడుస్తుంది కానీ మనిషి కరిగిపోడు. అలాగే బాధలో మునిగితే అనుభవం వస్తుంది కానీ మనిషి అంతం కాడు. బాధను ఎదుర్కొన్న వాడే ధీరుడు. తాగే చాయ్ కప్పు వేడిని స్పృశించండి, పక్కన ఉన్న మనిషి మాటలను మనసు పెట్టి వినండి. ప్రతి చిన్న పనిని ధ్యానంలా చేయండి. వర్తమానంలో బతకడం నేర్చుకుంటే గతం భారం కాదు, భవిష్యత్తు భయం కాదు. పారిపోయే మనిషి ఎప్పుడూ అలసటను మూటగట్టుకుంటాడు, కానీ గమ్యాన్ని చేరుకోలేడు. నిలబడే ధైర్యం ఉన్నవాడు మాత్రమే తన ఆత్మబలాన్ని కనుగొంటాడు.మనిషి పారిపోవడానికి కారణం భయం, కానీ నిలబడటానికి కావాల్సింది అసమానమైన ధైర్యం. మిమ్మల్ని భయపెడుతున్న ఆ జ్ఞాపకాలు, ఆ పరిస్థితులు మిమ్మల్ని నాశనం చేయడానికి రాలేదు; అవి మిమ్మల్ని మరింత పరిణతి చెందిన వ్యక్తిగా తీర్చిదిద్దడానికి వచ్చాయి. గాలి బలంగా వీచినప్పుడు వేళ్ళు లేని చెట్టు కూలిపోతుంది, కానీ వేళ్ళు లోతుగా నాటుకున్న చెట్టు ఆ గాలిని ఆస్వాదిస్తూ మరింత బలంగా మారుతుంది. అందుకే, ఈ రోజు నుండి పరారీని ఆపేయండి. మీ అంతరంగాన్ని మీరు కలుసుకోండి. ఎక్కడైతే మీరు భయపడి వెనక్కి తిరుగుతున్నారో, అక్కడే మీ జీవిత సార్థకత దాగి ఉంది. ఆ నిశ్శబ్దంలోనే మీ గెలుపు ఉంది. పరారీ ముగిసిన రోజే మీ నిజమైన జీవితం ప్రారంభమవుతుంది. ఆ రోజే మీరు నిజంగా జీవించడం మొదలుపెట్టినట్టు!



డా .సూర్యదేవర రామకృష్ణ
9490754169

# పునర్విభజన ప్రయోజనాల ఆట?

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రజాస్వామ్య వ్యవస్థను సమతుల్యం చేయడానికి, జనాభా పెరుగుదలకు అనుగుణంగా లోక్‌సభ నియోజకవర్గాలను పెంచుతూ వచ్చిన చరిత్ర మనకు తెలుసు. 1963, 1973లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజనల ద్వారా ప్రజలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని ప్రయత్నించారు. అయితే, కాలం మారింది. దేశం మారింది. ముఖ్యంగా జనాభా పెరుగుదల ధోరణి పూర్తిగా మారిపోయింది. అన్ని రాష్ట్రాల్లో ఒకే రకంగా జనాభా పెరగడం లేదనే వాస్తవాన్ని పాలక వర్గాలు అంగీకరించాల్సి వచ్చింది. దాంతో గత ఐదు దశాబ్దాలుగా లోక్‌సభ సీట్ల పెంపు నిలిచిపోయింది. ఇప్పుడు మళ్లీ డీలిమిటేషన్ అంశాన్ని ముందుకు తీసుకురావడం వెనుక ఉద్దేశం ఏమిటి? ఇదే ప్రశ్న దేశవ్యాప్తంగా చర్చకు దారి తీస్తోంది. రాజ్యాంగ సవరణ బిల్లు రూపంలో వచ్చిన ఈ ప్రతిపాదన పార్లమెంట్‌లో ముందుకు సాగకపోయినా, దీని ప్రభావం మాత్రం రాజకీయంగా గంభీరంగా ఉంది. ఈ చర్చలో అసలు ప్రశ్నను మనం మర్చిపోతున్నామా? "డీలిమిటేషన్ ఎలా చేయాలి?" కంటే ముందుగా "డీలిమిటేషన్ అవసరమా?" అనే ప్రశ్నకు సమాధానం వెతకాల్సిన అవసరం ఉంది. జనాభా పెరుగుదల విషయంలో "టోటల్ ఫర్టిలిటీ రేట్ (TFR)" కీలక సూచిక. ఇది 2.1 కంటే ఎక్కువగా ఉంటేనే జనాభా పెరుగుతుంది. కానీ దక్షిణాది రాష్ట్రాలు విద్య, ఆరోగ్యం, కుటుంబ నియంత్రణలో ముందంజలో ఉండడం వల్ల ఈ రేటు గణనీయంగా తగ్గింది. తెలంగాణలో అయితే ఇది సుమారు 1.5కి చేరువలో ఉంది. అంటే మరో దశాబ్దంలోనే జనాభా తగ్గుదల ప్రారంభమయ్యే అవకాశముంది.

ఇలాంటి పరిస్థితుల్లో, పాత జనాభా పెరుగుదల ప్రమాణాలను ఆధారంగా చేసుకుని లోక్‌సభ సీట్లను పెంచడం సమంజసం కాదనే వాదన బలపడుతోంది. ఇంకా ముందుకు వెళితే, ఇదే లాజిక్‌ను కొనసాగిస్తే రాబోయే సంవత్సరాల్లో దక్షిణాది రాష్ట్రాల సీట్లను తగ్గించాల్సిన పరిస్థితి వస్తుంది. ఇది ఆ రాష్ట్రాల రాజకీయ ప్రాధాన్యతను బలహీనపరచడమే కాకుండా, అభివృద్ధి అవకాశాలపై కూడా ప్రభావం చూపుతుంది. ఇంకా ఒక ముఖ్యమైన ప్రశ్న—డీలిమిటేషన్ వల్ల సాధారణ ప్రజలకు లాభం ఏమిటి? దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న నిరుద్యోగం, పేదరికం, అవినీతి, మౌలిక సదుపాయాల కొరత, పర్యావరణ సంక్షోభం వంటి సమస్యలకు ఇది పరిష్కారం కాదని స్పష్టంగా చెప్పవచ్చు. నియోజకవర్గాల సంఖ్య పెరిగినా, ప్రజల జీవన ప్రమాణాలు మారుతాయనే హామీ లేదు. అదనంగా కొంతమంది నాయకులకు పదవులు లభించడమే తప్ప, వ్యవస్థలో మూలపూర్వక మార్పు కనిపించడం కష్టమే. అందువల్ల, దేశం ఈ దశలో తీసుకోవాల్సిన దారి వేరుగా ఉండాలి. కొత్త నియోజకవర్గాల సృష్టి కంటే, ఇప్పటికే ఉన్న 543 మంది ఎంపీలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించేలా వ్యవస్థను బలోపేతం చేయడం ముఖ్యమైంది. ఇదే సమయంలో, మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచే దిశగా లోక్‌సభలో 33 శాతం రిజర్వేషన్ అమలు చేయడం వంటి సంస్కరణలు అత్యవసరం. ఇది ప్రజాస్వామ్యాన్ని మరింత సమగ్రంగా, సమానత్వంతో ముందుకు నడిపించే నిర్ణయం అవుతుంది. మొత్తానికి, డీలిమిటేషన్ అనే అంశాన్ని కేవలం గణాంకాల కంటితో కాకుండా, దేశ సమగ్ర అభివృద్ధి దృష్టితో పరిశీలించాల్సిన సమయం వచ్చింది. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపని మార్పులు ఎంత పెద్దవైనా, అవి ప్రజాస్వామ్యానికి అసలు అర్థాన్ని ఇవ్వలేవు.





శ్యాంమోహన్
9440595858

# జాతీయం-అంతర్జాతీయం



## ఇరాన్‌తో ఒప్పందానికి
# దగ్గరలో ఉన్నాం

అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో ఒప్పందానికి దగ్గరలో ఉన్నామని తెలిపారు. వచ్చే వారాంతంలో అమెరికా, ఇరాన్ దేశాల మధ్య చర్చలు జరగొచ్చని చెప్పారు. యుద్ధం త్వరగా ముగుస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఏం జరగనుందో మనం చూడబోతున్నాం. ఇరాన్‌తో ఒప్పందం చేసుకోవడానికి చాలా దగ్గరలో ఉన్నామని నేను అనుకుంటున్నాను'' అని ట్రంప్ చెప్పారు. వైట్‌హౌజ్ బయట రిపోర్టర్లతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ తర్వాత లాస్ బేగాస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన 'ఈ యుద్ధం చాలా త్వరలో ముగియాలి' అని తెలిపారు. ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ అవోన్‌తో మంచి చర్చలు జరిగాయని ట్రంప్ చెప్పారు. వారిని వైట్ హౌజ్‌కు ఆహ్వానించి శాశ్వత శాంతి కోసం చర్చలు జరపాలని ఆయన యోచిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో, సైనిక ప్రధానాధికారి డాన్ కైనెలకు ఇజ్రాయిల్‌లెబనాన్ మధ్య శాశ్వత శాంతి సాధించేందుకు పని చేయాలని ట్రంప్ ఆదేశించినట్టు చెప్పాయి. ఇటు ఇరాన్ కూడా కాల్పుల విరమణను స్వాగతించింది.

పాకిస్తాన్ మధ్యవర్తిత్వంతో ఈ ఒప్పందం కుదిరిందని వివరించింది.

## రాహుల్ గాంధీకి స్టాలిన్ కృతజ్ఞతలు
### : సీఎం స్టాలిన్



**చెన్నై:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించిన డీలిమిటేషన్ బిల్లును లోక్‌సభలో అడ్డుకోవడంలో ప్రతిపక్షాలు ప్రదర్శించిన అసాధారణ ఐక్యతపై తమిళనాడు సీఎం స్టాలిన్ హర్షం వ్యక్తం చేశారు. ఇది 'ఇండియా' కూటమి సాధించిన చారిత్రక విజయమని అభివర్ణించారు. ముఖ్యంగా, పార్లమెంటులో ఈ అంశంపై గట్టిగా గళం విప్పిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఆయన పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా స్టాలిన్ ఒక ప్రకటన విడుదల చేశారు. "కేవలం రాజకీయ లబ్ధి కోసం దేశాన్ని ఉత్తర, దక్షిణ రాష్ట్రాలుగా విడదీసేందుకు బీజేపీ పన్నిన కుట్రను 'ఇండియా' కూటమి సమష్టిగా భగ్నం చేసింది. ఎలాంటి సంప్రదింపులు లేకుండా ఏకపక్షంగా తెచ్చిన ఈ బిల్లును వ్యతిరేకించిన మిత్రపక్షాలన్నింటికీ నా అభినందనలు'' అని ఆయన పేర్కొన్నారు. ఈ పోరాటంలో కీలక పాత్ర పోషించిన రాహుల్ గాంధీతో పాటు సోనియా గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, కేరళ సీఎం పినరయి విజయన్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు జాతీయ నేతలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## ఇజ్రాయిల్‌లెబనాన్ మధ్య సీజ్‌ఫైర్
# అయినా దాడులు ఆపని ఇజ్రాయిల్

యుద్ధాలతో తీవ్ర అనిశ్చితి నెలకొన్న మధ్యప్రాచ్యంలో పరిస్థితులు కొంత మెరుగవుతున్నాయి. ఇప్పటికే అమెరికాఇజ్రాయిల్ మధ్య కాల్పుల విరమణ జరగగా.. అది ఇప్పుడు ఇజ్రా యిల్‌లెబనాన్‌లో మధ్య కూడా చోటు చేసుకుంది.

ఈ రెండు దేశాల మధ్య పది రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఇది గురువారం నుంచి అమల్లోకి రానుందని అమెరికా అధ్యక్ష డు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

భారత కాలమానం ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున 2.30 గంటల నుంచి కాల్పుల విరమణ అమల్లోకి రానుంది. కాగా దశాబ్దాల తర్వాత తొలిసారిగా అమెరికా వేదికగా ఇజ్రాయిల్, లెబనాన్ జరిపిన చర్చలు ఫలించాయని ట్రంప్ పేర్కొన్నారు. ఈ మేరకు తన సొంత సామాజిక మాధ్య మం 'ట్రూత్ సోషల్'లో ప్రకటించారు.

హిజ్బుల్లా పేరు చెప్పుకొని ఇప్పటి వరకు లెబనాన్‌పై దాడులకు తెగబడింది ఇజ్రా యిల్. దీంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొ న్నారు. అయితే కాల్పుల విరమణ ఒప్పందంతో లెబనాన్‌లో ప్రజలు సంబరాలు జరుపుకున్నారు.

అయితే ఒప్పందం ప్రకటన వెలువ డిన తర్వాత కూడా ఇజ్రాయిల్ దాడులు మాత్రం ఆగలేదు. లెబనాన్‌లో పలు ప్రాంతాలపై దాడులు జరిపినట్టు తెలిసింది.

## రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా
# హరివంశ్ తిరిగి ఎన్నిక



**న్యూఢిల్లీ :** రాజ్యసభ ఎంపీ హరివంశ్ నారాయణ్ సింగ్‌ను రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా శుక్రవారం తిరిగి ఎన్నుకుంది. ఆయన డిప్యూటీ ఛైర్మన్‌గా ఎన్నికవ్వడం ఇది మూడోసారి. కేంద్ర మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా హరివంశ్‌ను డిప్యూటీ ఛైర్మన్‌గా తిరిగి ఎన్నుకోవడానికి తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానం రాజ్యసభలో మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. హరివంశ్ డిప్యూటీ ఛైర్మన్‌గా ఎన్నికైనట్లు ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ సిపి రాధాకష్ణన్ ప్రకటించారు. ఇక ఈ సందర్భంగా హరివంశ్‌ను మూడవసారి డిప్యూటీ ఛైర్మన్‌గా రాజ్యసభలోకి స్వాగతిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, సభా నాయకుడు జెపి నడ్డా, ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే సంప్రదాయంగా ఆయనను తన సీటు వద్దకు తీసుకెళ్లారు. కాగా, హరివంశ్ డిప్యూటీ ఛైర్మన్‌గా తిరిగి ఎన్నికవడం రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే స్వాగతించారు. ఈ సందర్భంగా ఖర్గే సభలో మాట్లాడుతూ.. 'రు ఇక్కడ చేసిన పనికి నేను మిమ్మల్ని అభినందిస్తున్నాను. ఈ తీర్మానం రాజ్యసభలో మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. హరివంశ్ డిప్యూటీ ఛైర్మన్‌గా ఎన్నికైనట్లు ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ సిపి రాధాకష్ణన్ ప్రకటించారు. ఇక ఈ సందర్భంగా హరివంశ్‌ను మూడవసారి డిప్యూటీ ఛైర్మన్‌గా రాజ్యసభలోకి స్వాగతిస్తూ, సభలో తో కలిసి కూర్చునే అవకాశం నాకు మరోసారి లభించింది. రు మంచి పొరుగువారు (సీటు పక్కన) అని ఖర్గే అనడంతో సభలో నవ్వులు విరిశాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభలో హరివంశ్ సేవల గురించి గుర్తు చేశారు. మాజీ ప్రధాని చంద్రశేఖర్‌తో ఆయనకున్న సన్నిహిత సంబంధాన్ని కూడా మోడీ ఈ సందర్భంగా ప్రస్తావించారు.

# ఎన్డీయేకు ఇది తొలి ఓటమి

- ప్రియాంకా గాంధీ విమర్శలు ప్రజాస్వామ్య విజయంగా అభివర్ణించిన కాంగ్రెస్ అగ్రనేత
- కేంద్ర ప్రభుత్వ తీరుపై ఘాటు విమర్శలు.. మొదటి ఓటమి అంటూ విశ్లేషణ
- వాయనాడ్ నుంచి పార్లమెంట్‌కు ఎంపికైన వేళ ఎన్డీయే లక్ష్యంగా ధ్వజం
- రాజ్యాంగ విలువలకు తలవంచక తప్పదు బీజేపీ కూటమిపై విమర్శల దాడి పరాజయం ప్రారంభమైందని వ్యాఖ్యానించిన ప్రియాంక. రాజకీయ వర్గాల్లో చర్చ




**న్యూఢిల్లీ:** లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ స్పందించారు. ఇది డీలిమిటేషన్, మహిళల హక్కుల కోసం తీసుకొచ్చిన బిల్లు కాదన్నారు. విపక్షాలన్నీ ఏకతాటి పైకి వచ్చి ప్రభుత్వాన్ని ఓడించాయని తెలిపారు. ఇది ప్రజాస్వామ్యానికి అతి పెద్ద విజయమని పేర్కొన్నారు. ఎన్డీయేకు ఇది చీకటి రోజు అని, వారు తీసుకొచ్చిన బిల్లు తొలిసారిగా లోక్‌సభలో ఓడిపోయిందని విమర్శించారు. లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లుల విషయంలో ఫలితంతో సంబంధం లేకుండా తమకే ఘనత దక్కేలా అధికారపక్షం ఎత్తుగడ వేసిందని దుయ్యబట్టారు. "బిల్లు ఆమోదం పొందినా.. పొందకపోయినా అది తమకు విజయమేనని వారు విశ్వసించారు. మహిళల హక్కుల కోసం పోరాడేది తామేనని నమ్మించాలనుకున్నారు. కానీ అది అంత సులభం కాదు'' అని ప్రియాంక అన్నారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లుతో ముడిపెట్టడాన్ని ఆమె ప్రశ్నించారు. పార్లమెంట్, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం పేరిట వ్యవస్థలపై ఏమాత్రం గౌరవం లేకుండా అధికారపక్షం వ్యవహరించిన తీరును ప్రతిపక్షాలు అడ్డుకున్నాయన్నారు. "ఇది ప్రభుత్వానికి ఎదురుదెబ్బ. ఆ కూటమి కుదుపునకు లోనయింది'' అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కేంద్రానికి సవాలు విసిరారు. "2023లో ఇప్పటికే ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ల బిల్లును తీసుకురండి. అందుకోసం సోమవారం పార్లమెంట్ సమావేశాలు నిర్వహించండి. దానికి మా పూర్తి మద్దతు తప్పకుండా ఉంటుంది. అప్పుడు తెలుస్తుంది.. మహిళా వ్యతిరేకులు ఎవరో'' అని ప్రియాంక పేర్కొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలతో సమానంగా
# ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు మినహాయింపులు ఇవ్వలేం



**న్యూఢిల్లీ:** కేంద్రప్రభుత్వ ఉద్యోగాల నియామకాలకు సంబంధించి ఆర్థికంగా బలహీన వర్గాల (ఈడబ్ల్యూఎస్)కు చెందిన అభ్యర్థులు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ కేటగిరీల వారితో సమానంగా వయోపరిమితిలో మినహాయింపు, ఉద్యోగం కోసం మరిన్ని దఫాలు ప్రయత్నించే అవకాశాన్ని పొందలేరని దిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. ఈడబ్ల్యూఎస్ అభ్యర్థుల ఆర్థిక పరిస్థితి, కుల ప్రాతిపదికన జరిగే వివక్షతో పోల్చదగింది కాదని జస్టిస్ అనిల్ క్షేత్రపాల్, జస్టిస్ అమిత్ మహాజన్‌ల ధర్మాసనం అభిప్రాయపడింది. వయోపరిమితిలో మినహాయింపు, ఉద్యోగం కోసం చేసే ప్రయత్నాల సంఖ్యలో సడలింపు అమలు చేస్తూ ప్రభుత్వం రూపొందించిన విధానంలో దురుద్దేశాలు లేవని, అది ఏకపక్షంగా, రాజ్యాంగ వ్యతిరేకంగా తీసుకున్న చర్య కాదని ధర్మాసనం పేర్కొంది. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, ఇతర వెనుకబడిన తరగతులతో సమానంగా తమకూ వయోపరిమితిలో, ప్రయత్నాల సంఖ్యలో మినహాయింపు కల్పించాలంటూ కొందరు ఈడబ్ల్యూఎస్ తరగతికి చెందిన వ్యక్తులు దాఖలు చేసిన వ్యాజ్యంపై స్పందిస్తూ కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. సామాజికంగా వెనుకబడిన వర్గాలు, ఆర్థికంగా చితికిపోయిన వర్గాలు ఎదుర్కొనే పరిమితులు సమానమైనవి కావని పేర్కొంది. వెనుకబడిన వర్గంలో జన్మించిన వ్యక్తి దాని పర్యవసానాలను జీవితాంతం అనుభవిస్తాడు, ఆర్థిక పరిస్థితులు జీవితాంతం ఒకేలా ఉండవని న్యాయమూర్తులు తేల్చి చెప్పారు. ఆర్థిక పరిస్థితి కొన్నేళ్లలో లేదా తరం మారితే మారిపోవచ్చు, కానీ కుల వివక్ష అలాంటిది కాదని ధర్మాసనం పేర్కొంది.

# రాజ్యాంగ స్వరూపాన్ని మార్చడమే కేంద్రం ఉద్దేశం



**న్యూఢిల్లీ :** లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుకు మెజార్టీ ఓటింగ్ రాకపోవడంతో వీగిపోయింది. దీంతో కీలకమైన మరో రెండు బిల్లులు మహిళా రిజర్వేషన్ బిల్లు, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లులను కేంద్రం ఉపసంహరించుకుంది. లోక్‌సభలో ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయడం పట్ల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇండియా బ్లాక్ ఎంపీలు మహిళా వ్యతిరేకులు కారు అని అన్నారు. శనివారం ఆయన డియాతో మాట్లాడుతూ.. 'మేము మహిళలకు వ్యతిరేకులం కాదు. చాలాకాలంగా మూడింట ఒకవంతు మహిళా రిజర్వేషన్ కోసం కృషి చేస్తున్నాము. మేము 2023 సవరణకు ఏకగ్రీవంగా మద్దతు తెలిపి, దానిని ఆమోదించాము. అయితే దాని ముసుగులో వారు మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులను ఏకీకృతం చేస్తూ, అందులో డీలిమిటేషన్ క్లాజును చేర్చి మరో సవరణను ప్రవేశపెట్టారు' అని అన్నారు. ఈ మూడు బిల్లులను కలిపి తీసుకురావడం ద్వారా భవిష్యత్తులో ఏ డీలిమిటేషన్ చట్టాన్నైనా సభలో సాధారణ మెజారిటీతో ఆమోదించుకుని, దాన్ని మార్చగలిగే అధికారాన్ని వారు పొందాలనుకున్నారు. అయితే వారు ఏది చేసినా ఇప్పుడున్న 543 మంది సభ్యులలోనే చేయాలి. కానీ అదిప్పుడు సాధ్యం కాలేదు. అయితే వారు తదుపరి జనాభా లెక్కలు లేదా కులగణన పూర్తయ్యాక, వచ్చే ఎన్నికల్లో పూర్తి చేయవచ్చు. అసలు రాజ్యాంగ స్వరూపాన్ని మార్చి, కార్యనిర్వాహక అధికారాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడమే వారి ఉద్దేశం అని ఖర్గే అన్నారు.

# వెనిజులాతో సంబంధాల పునరుద్ధరణ



తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రొడ్రిగజ్ నేతృత్వంలో వెనిజులాతో సంబంధాలు పునరుద్ధరించుకున్నట్లు అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్), ప్రపంచ బ్యాంక్‌లు ప్రకటించాయి. 2019లో వెనిజులా అధ్యక్ష ఎన్నికలు వివాదాస్పదంగా జరిగాయంటూ అమెరికా అభాండాలు మోపిన నేపథ్యంలో ఈ రెండు అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు వెనిజులాతో సంబంధాలు రద్దు చేసుకున్నాయి. ప్రస్తుతం తాత్కాలిక అధ్యక్షురాలిగా వున్న డెల్సీ రొడ్రిగజ్ ప్రభుత్వంతో తమ సంస్థ సంబంధాలు పునరుద్ధరించుకుందని గురువారం ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టలినా జార్జివా ఒక ప్రకటలో తెలిపారు. ఈ కీలక చర్య వల్ల వెనిజులన్లకు అంతిమంగా ప్రయోజనం చేకూరుతుందని ఆమె సోషల్ డియా పోస్టులో తెలిపారు. ఆ కొద్ది సేపటికే తాము ఐఎంఎఫ్ నిర్ణయాన్ని అనుసరిస్తున్నామని ప్రపంచబ్యాంక్ ప్రకటించింది. 2005లో చివరిసారిగా వెనిజులాకు రుణం అందచేశామని బ్యాంక్ తెలిపింది. 2020లో కోవిడ్ నేపథ్యంలో తమకు అత్యవసరంగా రుణ సహాయం కావాలని వెనిజులా అభ్యర్థించినా.. ఐఎంఎఫ్ ఏమాత్రం కనికరం చూపింది లేదు. రుణ అభ్యర్థనను తిరస్కరించింది. మహమ్మారి ముంచెత్తిన అంతటి విషాద సమయంలోనూ మదురో నాయకత్వ చట్టబద్ధతపై అంతర్జాతీయ ఏకాభిప్రాయం లేదంటూ ఐఎంఎఫ్ సాకులు చెప్పింది. రొడ్రిగజ్‌పై గల ఆంక్షలను ఎత్తివేశామని ట్రంప్ ప్రభుత్వం ప్రకటించిన పలు వారాల తర్వాత ఈ ప్రకటనలు వెలువడ్డాయి. కాగా, తాజా ప్రకటనలను వెనిజులా నేత స్వాగతించినట్లు అంతర్జాతీయ డియాలో కథనాలు వచ్చాయి. ఇది వెనిజులా దౌత్యానికి లభించిన గొప్ప విజయమని ఆమె వ్యాఖ్యానించినట్లు పేర్కొన్నాయి.

### ఇజ్రాయిల్-లెబనాన్ మధ్య సీజ్‌ఫైర్

అయినా దాడులు ఆపని ఇజ్రాయిల్‌యుద్ధాలతో తీవ్ర అనిశ్చితి నెలకొన్న మధ్యప్రాచ్యంలో పరిస్థితులు కొంత మెరుగవుతున్నాయి. ఇప్పటికే అమెరికాఇజ్రాయిల్ మధ్య కాల్పుల విరమణ జరగగా.. అది ఇప్పుడు ఇజ్రా యిల్‌లెబనాన్‌లో మధ్య కూడా చోటు చేసుకుంది. ఈ రెండు దేశాల మధ్య పది రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఇది గురువారం నుంచి అమల్లోకి రానుందని అమెరికా అధ్యక్షు డు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. భారత కాలమానం ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున 2.30 గంటల నుంచి కాల్పుల విరమణ అమల్లోకి రానుంది. కాగా దశాబ్దాల తర్వాత తొలిసారిగా అమెరికా వేదికగా ఇజ్రాయిల్, లెబనాన్ జరిపిన చర్చలు ఫలించాయని ట్రంప్ పేర్కొన్నారు. ఈ మేరకు తన సొంత సామాజిక మాధ్య మం 'ట్రూత్ సోషల్'లో ప్రకటించారు. హిజ్బుల్లా పేరు చెప్పుకొని ఇప్పటి వరకు లెబనాన్‌పై దాడులకు తెగబడింది ఇజ్రా యిల్. దీంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొ న్నారు. అయితే కాల్పుల విరమణ ఒప్పందంతో లెబనాన్‌లో ప్రజలు సంబరాలు జరుపు కున్నారు. అయితే ఒప్పందం ప్రకటన వెలువ డిన తర్వాత కూడా ఇజ్రాయిల్ దాడులు మాత్రం ఆగలేదు. లెబనాన్‌లో పలు ప్రాంతాలపై దాడులు జరిపినట్టు తెలిసింది.



## నడిరోడ్డుపై ఎంఎ బేబీ బైఠాయింపు
### యుపి సర్కార్ అణచివేత చర్యలపై తీవ్ర ఆగ్రహం

**న్యూఢిల్లీ:** నోయిడాలో కనీస వేతనాల కోసం ఉద్యమించిన కార్మిక నేతలను పోలీసులు అక్రమంగా నిర్బంధించడాన్ని వ్యతిరేకించడంతో పాటు, బాధిత కార్మిక కుటుంబాలను కలిసేందుకు వెళ్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ప్రధానకార్యదర్శి ఎంఎ బేబీ బృందం పట్ల కూడా ఉత్తరప్రదేశ్‌లోని బిజెపి ప్రభుత్వం నియంతృత్వాన్ని కొనసాగించింది. బాధిత కుటుంబాలను కలిసేందుకు వెళ్తున్న వీరిని శుక్రవారం ఉదయం ఉత్తరప్రదేశ్ సరిహద్దు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. అంతకు ముందే బేబీ బృందం పర్యటన కోసం సన్నాహాలు చేస్తున్న స్థానిక సిపిఎం, సిఐటియు నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

వారి వద్ద నుంచి మొబైల్ ఫోన్లను కూడా లాగేసుకొని స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎంఎ బేబీ, ఇతర నాయకులు నడి రోడ్డుపైనే బైఠాయించారు. యుపిలోని బిజెపి ప్రభుత్వ నియంతృత్వ చర్యలను బేబీ తీవ్రంగా ఖండించారు. పోలీసులు అక్రమంగా నిర్బంధించిన కార్మికోద్యమ నాయకులను బేషరతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

అలాగే పోలీసు నిర్బంధాన్ని ఎదుర్కొన్న బాధిత కుటుంబాలను కలిసితీరుతామని నినదించారు. దీంతో పోలీసులు నోయిడా వెళ్లేందుకు అనుమతించారు. నోయిడాలోని గౌతమ్ బుద్ధ నగర్ జిల్లా కలెక్టర్‌ను కలిసేందుకు అనుమతించాలని కోరారు. అందుకు అధికారులు ససేమిరా అనడంతో మళ్లీ కలెక్టర్ నివాసం వద్ద కూడా సిపిఎం నేతలు ఆందోళన కొనసాగించారు. కార్మిక సంఘాల నాయకులను బేషరతుగా విడుదల చేయాల్సిందేనని, వారిని విడుదల చేసి ఇక్కడకే తీసుకురావాలని నినదించారు. దీంతో అధికార యంత్రాంగం దిగొచ్చింది.

#### భారతీయ విద్యార్థి వీసాలు
### అమెరికా తిరస్కరణ

**న్యూఢిల్లీ:** భారతీయులకు అమెరికా విద్యార్థి వీసా తిరస్కరణలు భారీగా పెరుగుతున్నాయి. ఆసియా దరఖాస్తుదారులు సుమారు 41శాతం మంది తిరస్కరణ రేట్లను ఎదుర్కొన్నారు. ఇది ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా, ఓషియాని యా వారి కంటే దాదాపు రెట్టింపు కావటం గమనార్హం. భారతదేశంతో సహా గ్లోబల్ సౌత్ దేశాల విద్యార్థులకు అమెరికా వీసా తిరస్కరణ రేట్లు, యూరప్ లేదా ఉత్తర అమెరికా దేశాల విద్యార్థుల కంటే గణనీయంగా ఎక్కువగా ఉన్నాయి. ఈ అంతరం దశాబ్దకాలంగా పెరుగుతూ వస్తోంది. ఈ పరిశోధనల వివరాలు షోర్‌లైట్ వారి 'బియాండ్ ది ఇంటర్వ్యూ, ఎ డెకేడ్ ఆఫ్ స్టూడెంట్ వీసా డినయల్స్ అండ్ వాట్ కమ్స్ నెక్స్‌ట్' అనే నివేదిక నుంచి వచ్చాయి. ఈ నివేదిక ప్రకారం అమెరికా విదేశాంగ శాఖకు పంపిన ఒక పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అభ్యర్థన ద్వారా పొందిన డేటా ఆధారంగా, ప్రెసిడెంట్స్ అలయన్స్ ఆన్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ ఇమ్మిగ్రేషన్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయబడింది. వీసా తిరస్కరణలు కాలక్రమేణా పెరగడమే కాకుండా ఒనిర్దిష్ట ప్రాంతాల్లో నిర్మాణాత్మకంగా కేంద్రీకృతమయ్యాయి'' అని నివేదిక నిర్ధారించింది. ఇది, అమెరికన్ విద్యకు ప్రాప్యత అనేది ప్రతిభ కన్నా భౌగోళిక పరిస్థితులపై ఎక్కువగా ఆధారపడి ఉందా అనే ఇబ్బందికరమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది.



**న్యూఢిల్లీ:** కొన్ని ప్రత్యేక వర్గాల మతాచారాలూ న్యాయ సక్షకు అర్హమైనవేనని సుప్రీంకోర్టు శుక్రవారం అభిప్రాయపడింది. విశ్వాసాలకు సంబంధించిన విషయాలపై విచారణ సమయంలో న్యాయమూర్తులు తమ వ్యక్తిగత మత ప్రాధాన్యతలకు అతీతంగా, మనస్సాక్షి స్వేచ్ఛను అనుసరించి వ్యవహరించాలని తొమ్మిది మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. కేరళలోని శబరిమలతో పాటు అన్ని మతాల ప్రార్థనా స్థలాల్లో మహిళలు ఎదుర్కొంటున్న వివక్ష, వివిధ మతాల స్వేచ్ఛకు ఉన్న పరిధి, పరిమితిపై జరుగుతున్న విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో ఏర్పాన ఈ ధర్మాసనంలో జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్, జస్టిస్ అహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీహ్, జస్టిస్ ప్రసన్న బి. వరాలే, జస్టిస్ ఆర్.మహాదేవన్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీలు సభ్యులుగా ఉన్నారు. విచారణ సందర్భంగా "మనస్సాక్షి మతం కన్నా పెద్దదని రంటున్నారా? మనస్సాక్షి మతం రంగులోకి మారాలా?'' అని జస్టిస్ నాగరత్న ప్రశ్నించారు.

బహిష్టు సమయంలో మహిళలు స్వచ్ఛందంగా ఆలయంలో లేదా పూజగదిలో ప్రవేశించకుండా ఉండటం క్రమశిక్షణలో, విశ్వాసంలో భాగమని ఆత్మన్ ట్రస్టు తరపున సీనియర్ న్యాయవాది ఎం.ఆర్.వెంకటేశ్ అన్నారు. ఈ అంశంపై విచారణ వచ్చే వారం కొనసాగుతుంది.

# హోర్ముజ్ తెరిచాం
## అమెరికా యుద్ధ నౌకల్లో

ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన సైన్యంగా చెప్పుకునే అమెరికా.. ప్రస్తుతం తన సైనికులకు కడుపునిండా తిండి పెట్టలేని పరిస్థితుల్లో చిక్కుకుందని వార్తలు వెలువడుతున్నాయి. ఇరాన్‌తో తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో పర్షియన్ గల్ఫ్, హిందూ మహాసముద్రంలో మోహరించిన యూఎస్ఎస్ అబ్రహం లింకన్, యూఎస్ఎస్ ట్రిపోలీ వంటి భారీ యుద్ధనౌకల్లో ఆహార సంక్షోభం తలెత్తిందని, సరిపడా ఆహారం అందక వేలాది మంది సైనికులు ఇబ్బందులు పడుతున్నారని తెలుస్తోంది. ఈ నౌకల్లోని సైనికులకు అరకొరగా భోజనం అందుతోందని, ట్రేలు దాదాపు ఖాళీగా ఉంటున్నాయని నివేదికలు వస్తున్నాయి. తాజా పండ్లు, కూరగాయల సరఫరా నిలిచిపోవడంతో, కేవలం ఉడికించిన క్యారెట్లు, ప్రాసెస్ చేసిన మాంసంతోనే వారు సరిపెట్టుకోవాల్సి వస్తోంది. ఈ దుస్థితికి సంబంధించిన ఫోటోలు బయటకు రావడంతో సైనికుల కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ డియా వేదికగా తమ ఆవేదనను వెళ్లగక్కుతూ ప్రభుత్వంపై మండిపడుతున్నారు.

# హోర్ముజ్ తెరిచాం
## లెబనాన్‌లో కాల్పుల విరమణ ఉన్నంత కాలమే

హోర్ముజ్ జలసంధిని తెరిచినట్టు ఇరాన్ గురువారం ప్రకటించింది. లెబనాన్‌లో కాల్పుల విరమణ అమల్లో వుండే పది రోజులూ హోర్ముజ్‌ను పూర్తిగా తెరిచి వుంచుతామని, అన్ని వాణిజ్య నౌకల రాకపోకలను అనుమతిస్తామని ఇరాన్ విదేశాంగ మంత్రి అరగ్చి తెలిపారు. ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్ ఓడరేవులు, సముద్ర జలాల సంస్థ ఇప్పటికే ప్రకటించిన సమన్వయ మార్గంలోనే ఈ రాకపోకలు వుంటాయని అరగ్చి ట్వీట్ చేశారు. లెబనాన్‌తో కాల్పుల విరమణకు ఇజ్రాయిల్ బలవంతంగా అంగీకరించాల్సి వచ్చిందని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ప్రభుత్వ టెలివిజన్‌లో ప్రసంగిస్తూ తెలిపారు. ఇది బలమైన దౌత్యమని ఆయన వ్యాఖ్యానించారు. ఇక ఇప్పుడు హిజ్బుల్లాపై, లెబనాన్‌లో ఇతర ప్రాంతాల్లో దాడి చేసేందుకు ఇజ్రాయిల్‌కు హక్కు లేదన్నారు. ఇరాన్ ఎన్నడూ అణ్వాయుధాలను కోరుకోదని, అలాగే ఈ ప్రాంతంలో అశాంతిని లేదా ఉగ్రవాదాన్ని కూడా కోరుకోదని చెప్పారు. చట్టపరమైన పరిధుల్లో తమ ప్రాదేశిక సమగ్రతను గౌరవంతో పరిరక్షించుకుంటూనే శాంతి కోసం ఇరాన్ కృషి చేస్తోందన్నారు.

ఇరాన తన సూత్రాలు, సిద్ధాంతాలు, వైఖరుల విష యంలో దృఢంగా వుంటుందని, ఎదుటి పక్షం కూడా దాన్ని అర్థం చేసుకోవాలన్నారు. మిలటరీ కమాండర్లు, రాజకీయ నేతలు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు ఇలా అందరినీ హత మార్చుకుంటూ మందుకు పోవడం ద్వారా ఇరాన్‌ను, మొత్తంగా ఈ ప్రాంతాన్ని అమెరికా, ఇజ్రాయిల్‌లు గందరగోళం, అరాచకంలోకి నెట్టేశాయని ఆయన విమర్శించారు. లెబనాన్‌తో కాల్పుల విరమణకు ఇజ్రాయిల్ బలవంతంగా అంగీకరించాల్సి వచ్చిందని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ప్రభుత్వ టెలివిజన్‌లో ప్రసంగిస్తూ తెలిపారు. ఇది బలమైన దౌత్యమని ఆయన వ్యాఖ్యానించారు. ఇక ఇప్పుడు హిజ్బుల్లాపై, లెబనాన్‌లో ఇతర ప్రాంతాల్లో దాడి చేసేందుకు ఇజ్రాయిల్‌కు హక్కు లేదన్నారు. ఇరాన్ గౌరవాన్ని పరిరక్షిస్తూనే దౌత్యానికి సన్నద్ధమయ్యేలా సాయం చేసినందుకు పాకిస్తాన్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు. కాల్పుల విరమణ ఒప్పందం కుదిరేలా మధ్యవర్తిత్వ పాత్ర పోషించిన పాక్‌ను ప్రశంసించారు.

టెహరాన్‌లో చర్చల సమయంలో పాక్ ఆర్మీ చీఫ్ మునీర్‌ను పొగడ్తల్లో ముంచెత్తారు. ఇస్లామాబాద్‌లో ఇరాన ప్రతినిధి బృందానికి ఆతిథ్యమిచ్చినందుకు కృతజ్ఞతలు చెప్పారు. పొరుగు దేశాలతో స్నేహ సంబంధాలు విస్తరించుకోవాలని కోరుకుం టున్నామని చెప్పారు.



# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ ఉమ్మడి జిల్లాల వార్తలు

## ఉపాధి అవకతవకలపై జిల్లా అధికారి స్పందన






**విచారణలో నకిలీ హాజరు గుర్తించిన అధికారులు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి):**
సుజాతనగర్ మండలం గరిపేట గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో రెండవ ఫోటోలో నకిలీ వ్యక్తుల హాజరు నమోదు చేశారని వుదయం దినపత్రికలో "ఉపాధిలో నకిలీ హాజరు ఆగని అవినీతి" అనే శీర్షికతో ప్రచురీతమైన కథనానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి విద్యాచందన స్పందించారు. సుజాతనగర్ మండలం గరీబ్ పేటలో ఉపాధి హామీ పనుల్లో జరిగిన అవకాతవకలపై విచారణ జరపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విచారణలో అసిస్టెంట్ పిడి విజయభాస్కర్ రెడ్డి గరిబ్ పేట్ గ్రామంలో ఉపాధి పని జరిగే చెరువు వద్ద కూలీల సమక్షంలో విచారణ చేపట్టారు. విచారణ అనంతరం అసిస్టెంట్ పిడి విజయభాస్కర్ మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు విచారణ చేపట్టామని విచారణలో ఉదయం ఉపాధి హామీ పనుల్లో హాజరైన కూలీలు నాలుగు గంటల తర్వాత రెండవ ఫోటో అప్లోడ్ చేయవలసిన సమయానికి లేకుండా మధ్యలోనే వెళ్లిపోయారని వారి స్థానంలో ఇతర నకిలీ వ్యక్తుల నకిలీ వ్యక్తుల హాజరు నమోదు చేసినట్టుగా విచారణలో గుర్తించామని తెలిపారు. ఉపాధిలో అవకాతవకలు పునరావృతం కాకుండా సంబంధిత పంచాయతీ సెక్రటరీ, మండల ఎంపీడీవో ,ఏపీవో తరచుగా ఉపాధి పని ప్రదేశాల్లో పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించార. నకిలీ హాజరు నమోదు చేసిన మేటును విధులనుంచి తొలగిస్తూ ఫీల్డ్ అసిస్టెంట్ కు షోకస్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఉపాధిలో మరల అవకతవకలకు పాల్పడితే కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

## ప్రపంచ వారసత్వ దినోత్సవం



**– బమ్మెర పోతనకు ఘన నివాళి అర్పించిన జిల్లా కలెక్టర్ సత్య శారద**

**వరంగల్, ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి) :**
ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లాలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు సాహిత్య శిఖరం, సహజ కవి బమ్మెర పోతనను స్మరించుకుంటూ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. వరంగల్ నగరంలోని పోతన ఆడిటోరియంలో నిట్ రిటైర్డ్ ప్రొఫెసర్ పాండురంగారావు గారి ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, తొలుత బమ్మెర పోతన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన సంస్కృతికి మూలస్తంభాలైన కవులను గౌరవించుకోవడం మన బాధ్యత అని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. మన వారసత్వ సంపదను భావి తరాలకు అందించడంలో ఇలాంటి సాహిత్య కార్యక్రమాలు కీలకమని అన్నారు . మన సంస్కృతి, సంప్రదాయాలు మరియు చారిత్రక కట్టడాలే మన నిజమైన ఆస్తి. వీటిని కాపాడుకోవడంలో విద్యార్థుల పాత్ర చాలా కీలకం అన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే మన గొప్ప వారసత్వంపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. ప్రపంచ వారసత్వ దినోత్సవం రోజున పోతన వంటి మహనీయుడిని స్మరించుకోవడం మనందరికీ గర్వకారణమని కలెక్టర్ తెలిపారు.
ఈ వేడుకల్లో వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు అలరించిన విద్యార్థుల పద్య పఠనంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోతన రచించిన భాగవత పద్యాలను విద్యార్థులు మధురంగా ఆలపించి సభికులను ముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పాండురంగారావు , శ్రీధర్ రావు కో కన్వీనర్ తో పాటు పలువురు విద్యావేత్తలు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సాహిత్య అభిమానులు మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో పద్య పఠనంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

## మత్స్య యూనిట్లకు లబ్ధిదారుల ఎంపిక



**జనగామ,ఏప్రిల్18 (వుదయం ప్రతినిధి) :**
ఇందిరా మహిళా శక్తి పథకం కింద మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్ లెట్, ఐస్ బాక్స్‌తో కూడిన త్రిచక్ర వాహనం యూనిట్లకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్/జిల్లా స్థాయి కమిటీ చైర్మన్ అధ్యక్షతన
శనివారం నిర్వహించగా, అర్హులైన లబ్ధిదారులను లక్కీ డ్రా ద్వారా పారకేటాయించిన ఒక మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్ లెట్, రెండు ఐస్ బాక్స్‌తో కూడిన త్రిచక్ర వాహనం యూనిట్లకు గాను మొత్తం (21) దరఖాస్తులు రాగా, వాటిలో ముగ్గురు లబ్ధిదారులను లక్కీ డ్రా ద్వారా నిష్పక్షపాతంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారి రాణా ప్రతాప్, డీఎల్సీ కమిటీ సభ్యులు, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుల, స్వయం సహాయక సంఘాలు, మహిళలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి
## మంత్రి కోదండ రెడ్డి



**నల్గొండ,ఏప్రిల్ 18(వుదయం):**
రబీ ధాన్యం సేకరణలో మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ రైస్ మిల్లర్లు పూర్తి సహకారం అందించాలని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి అన్నారు. శనివారం నల్గొండ కలెక్టరేట్ లో రైస్ మిల్లర్లు, రైతు సంఘాల ప్రతినిధులు, ధాన్యం సేకరణ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలతో పాటు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేస్తోందని, ఈ ప్రక్రియలో ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు ఇబ్బందులు కలగకూడదని స్పష్టం చేశారు.
ఎఫ్‌సీఐ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు జరుగుతుందని, రైతులు మరియు మిల్లర్ల మధ్య నేరుగా సంబంధం ఉండదని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్దనే అన్ని సమస్యలు పరిష్కరించాలని, తాలు, తరుగు వంటి అంశాలపై అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు.
ధాన్యం కొనుగోలు సీజన్‌లో అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.రైతులు కూడా నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని కోరుతూ, పెరుగుతున్న ధాన్యం ఉత్పత్తిని దృష్టిలో ఉంచుకుని సంప్రదాయ పంటల వైపు దృష్టి మళ్లించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకప్పుడు నల్గొండ జిల్లాలో విస్తారంగా సాగు చేసిన బత్తాయి పంట ప్రస్తుతం తగ్గిపోవడం ఆందోళనకరమని, రైతులు సంఘటితంగా రైతు ఉత్పాదక సంస్థలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ చైర్మన్‌కు స్వాగతం పలికారు. భూభారతి పెండింగ్ దరఖాస్తులు, సాదా బైనామా కేసులపై కూడా చర్చ జరిగింది.ఈ సమావేశంలో రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మెంబర్ సెక్రటరీ గోపాల్, డీఆర్‌డీఓ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, రైస్ మిల్లర్ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రక్త దానం చేద్దాం ప్రాణాలను కాపాడుదాం



**రక్తదాతల సేవ స్ఫూర్తి అభినందనీయం.**
**– జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దివాకర టి.ఎస్.**

**ములుగు, ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి) :**
రక్తదానం చేయడం ద్వారా నిండు ప్రాణాలను కాపాడవచ్చని, రక్తదాతల సేవ స్ఫూర్తి ప్రశంసా నియమని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. శనివారం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ టి జి ఓ అసోసియేషన్, టీఎన్జీవో యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో గట్టమ్మ దేవాలయ సమీపంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మనం ఇచ్చే ప్రతి రక్తపు బొట్టు ఒక నిండు ప్రాణాన్ని నిలబెడుతుందని, రక్తదానం అనేది కేవలం ఒక కార్యక్రమంగా చూడకూడదని, అది ఒక గొప్ప సామాజిక సంస్కృతిగా మారాలని ఉద్ఘాటించారు. జీవితాలను కాపాడే మహత్తర సేవలో భాగంగా ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తం అందుబాటులో ఉండడం అత్యవసర చికిత్సలలో ఎంతో కీలకమని, ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, అత్యవసర వైద్య సేవల సమయంలో రక్తదానం ప్రాణదాతగా నిలుస్తుందని అన్నారు. జిల్లాలోని ప్రజలు,ఉద్యోగులు, ఉపాధ్యాయులు,యువత, పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేశారు.
రక్తదానం చేసిన వారికి కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్రావులు రక్తదానం చేసి ఉద్యోగులకు, దాతలకు స్ఫూర్తిగా నిలిచారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, డి ఆర్ డి ఓ చంద్రశేఖర్, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్, ఉద్యోగ సంఘ ప్రతినిధులు, యువత, వైద్య బృందం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్యానికి పోషకాహారమే పునాది



**– జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**హనుమకొండ, ఏప్రిల్ 17 (వుదయం జిల్లా ప్రతినిధి) :**
పోషకాహారం చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు, వారి ఆరోగ్యానికి బలమైన పునాది అని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్బాజ్పాయి పేర్కొన్నారు. శనివారం కాజీపేట మండలం మడికొండ రైతు వేదికలో నిర్వహించిన మండల స్థాయి 'పోషణ్ మేళా' (పోషణ్ పక్వాడ వారోత్సవాలు) కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పూర్వ ప్రాథమిక విద్యార్థుల ఎగ్జిబిషన్, స్థానిక పోషకాహార పదార్థాలు, చిరుధాన్యాల స్టాల్‌స్‌ను కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు.అన్నప్రాసన, అక్షరాభ్యాసం, చిన్నారులకు కలెక్టర్ స్వయంగా అన్నప్రాసన చేయించారు. కొత్తగా అంగన్వాడీల్లో చేరిన పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి, వారికి దుస్తులను పంపిణీ చేశారు. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టును పరిశీలించిన కలెక్టర్, వారి అభివృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేశారు. యోగా తప్పనిసరి: అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతిరోజూ కనీసం 15 నిమిషాల పాటు చిన్నారులకు యోగా శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఆరోగ్య లక్ష్మి, గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వం అందిస్తున్న 'ఆరోగ్య లక్ష్మి' పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇంటి వద్ద కూడా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. మహిళలు రక్తహీనత బారిన పడకుండా ఐరన్, ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అంగన్వాడీ సిబ్బంది 'ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్'పై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.
కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ భజన్ లాల్, తహసీల్దార్ రాజు, ఎంఈఓ మనోజ్ కుమార్, ఆయుష్ మేనేజర్ డాక్టర్ భాను ప్రకాష్, అంగన్వాడీ సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

## వానకాలం సాగుకు పూర్తి సన్నద్ధత




**నాణ్యమైన విత్తనాల సరఫరాపై తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ దృష్టి**
**జిల్లాలో 3 లక్షల ఎకరాల్లో వరి సాగు లక్ష్యం – 30 వేల క్వింటాళ్ల విత్తనాల సరఫరా ప్రణాళిక, వరితో పాటు పెసర, మినుము కంది విత్తనాల సరఫర**

**ఖమ్మం వుదయం బ్యూరో ఏప్రిల్ 18**
అన్ని రకాల విత్తనాల పంపిణీలో సహకార సంఘాలు చురుకుదనం అవసరం ఖమ్మంలో డీలర్లు, సహకార సంఘాలతో సమీక్షలో చైర్మన్ అన్వేష్ రెడ్డి రాబోయే వానకాలం సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు సమయానికి నాణ్యమైన విత్తనాలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ అన్వేష్‌రెడ్డి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని విత్తన డీలర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, రైతుల నుంచే విత్తనోత్పత్తి చేపట్టి, ఆధునిక ప్రయోగశాలల్లో నాణ్యత పరీక్షలు పూర్తి చేసిన తర్వాతే ధృవీకరిత విత్తనాలుగా మార్కెట్లో విడుదల చేస్తున్నామని తెలిపారు. దీని ద్వారా నకిలీ విత్తనాల సమస్య తగ్గి, రైతులకు మెరుగైన దిగుబడులు లభిస్తాయని అన్నారు. వానకాలం సీజన్‌కు సంబంధించి జిల్లాలో వరి సాగుకు సమగ్ర ప్రణాళిక రూపొందించామని,
మార్కెట్లో డిమాండ్ ఉన్న బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, కెఎన్ఎం 1638 వంటి సన్న రకాలతో పాటు కెఎన్ఎం 118,ఎమ్‌టియు 1010 వంటి దొడ్డు రకాల విత్తనాలు కూడా సమృద్ధిగా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రభుత్వం అనుమతించిన, ధృవీకరించిన విత్తనాలనే విక్రయించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఖమ్మం జిల్లాలో సుమారు 3 లక్షల ఎకరాల్లో వరి సాగు లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందుకు అనుగుణంగా కనీసం 30 వేల క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వ సంస్థ ద్వారా సరఫరా చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ వానకాలం సీజన్ కి కావలసిన పచ్చిరొట్ట విత్తనాలను (జీలుగ, జనుము, పిల్లిపెసర) సకాలంలో కావలసినంత పరిమాణంలో సరఫరా చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, విత్తనాభివృద్ధి సంస్థ అధికారులు, విత్తన డీలర్ల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## @ ధాన్యం కొనుగోలు సజావుగా నిర్వహించాలి
## కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**సూర్యాపేట ఏప్రిల్ 18(వుదయం):**
జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా 340 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి కొనుగోళ్ళను వేగవంతం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. శనివారం జిల్లాలోని ఆత్మకూరు (ఎస్) మండలం నెమ్మికల్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి తదుపరి నూతనకల్ మండలం గుండ్ల సింగారం ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను రిబ్బన్ కట్ చేసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సజావుగా నిర్వహించేందుకు వ్యవసాయ, సివిల్ సప్లయ్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారుల అంచనా ప్రకారం జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నందున 340 సన్న, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కొనుగోలుకు అనుగుణంగా లారీలను ఏర్పాటు చేయాలని,
అవసరం అయితే లారీల సంఖ్య పెంచాలని అధికారులను ఆదేశించారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఉదయం సమయంలోనే ధాన్యాన్ని కొనుగోలు చేసేలా ఆదేశాలు ఇచ్చామని, అదే విధంగా ప్రతి కొనుగోలు కేంద్రంలో త్రాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. వాతావరణ మార్పుల దృష్ట్యా అకాల వర్షాలతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టామని తెలిపారు కార్యక్రమంలో డిసిఒ ప్రవీణ్, డి.ఎం. సివిల్ సప్లయస్ శ్రీధర్ రెడ్డి, డిఎస్ఓ మోహన్ బాబు ఆత్మకూరు, నూతనకల్లు మండల తహసీల్దారులు అమీన్ సింగ్ శ్రీనివాసరావు, ఎంపీడీవో హసీం, సునీత లు ఇతర అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జనగణనకు పునాది
## బీబీనగర్‌లో ఎనుమరేటర్లకు తొలి దశ శిక్షణ




**యాదాద్రి భువనగిరి జిల్లా,ఏప్రిల్18(వుదయం):**
యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో నిర్వహించిన జనగణన మొదటి దశ శిక్షణ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన శిక్షణ ప్రక్రియను పరిశీలించి, ఎనుమరేటర్లు మరియు సూపర్వైజర్లకు అవసరమైన సూచనలు అందించారు. జనగణన వంటి కీలక కార్యక్రమంలో ఖచ్చితత్వం అత్యంత అవసరమని, ప్రతి ఇంటి వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని ఆయన స్పష్టం చేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో సుమారు 50 మంది ఎనుమరేటర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారని తెలిపారు. డేటా సేకరణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా క్రమబద్ధంగా పనిచేయాలని సూచించారు.
జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరమని అధికారులు అభిప్రాయపడ్డారు. శిక్షణ తరగతులు శనివారం, సోమవారం, మంగళవారం రోజుల్లో కూడా కొనసాగనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీడీఓ, ఎంఈఓ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సీతారామచంద్రస్వామిని దర్శించుకున్న
## ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. హరినాథ్



**భద్రాచలం, 18/04/2026 (వుదయం ప్రతినిధి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. హరినాథ్ గారు ఈరోజు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న న్యాయమూర్తిని దేవస్థాన అధికారులు, అర్చకులు సాంప్రదాయ పద్ధతిలో పూర్ణకుంభ స్వాగతంతో ఆహ్వానించారు. అనంతరం స్వామివారి ప్రధాన గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేశారు. దేవస్థాన వేద పండితులు వేదాశీర్వచనాలు అందించగా, ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటంతో పాటు శాలువా కప్పి న్యాయమూర్తిని సన్మానించారు. ఈ సందర్భంగా జస్టిస్ ఎన్. హరినాథ్ గారు ఆలయ నిర్వహణ, భక్తులకు అందిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. భక్తుల రద్దీ మధ్య ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకోవడం తనకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించిందని ఆయన తెలిపారు. భద్రాచలం ఆలయం దేశవ్యాప్తంగా ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. ఆలయ పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహించబడ్డాయి.

## కావాలనే కక్ష్యకట్టి మేడిగడ్డ బ్యారేజ్‌ను కాంగ్రెస్ దోషిగా చూపించింది



**ప్రాజెక్టుకు ఖర్చు ఎంతైందో..ఎక్కడ ఖర్చైందో చెప్పాకే పనులు చేపట్టాలే**
**మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శనలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మహాదేవపూర్ ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి):**
కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కక్ష్యకట్టి మేడిగడ్డ బ్యారెజ్‌ను దోషిగా చూపించి యావత్ తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేస్తుందని, ఈ విషయం ఇప్పుడిప్పుడే సమాజానికి అర్థం అవుతోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో శనివారం కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ బ్యారేజ్‌ను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన సందర్శించారు. ముందుగా కాటారం మండల కేంద్రంలో బ్యారేజీ సందర్శనకు వచ్చిన రాష్ట్ర నాయకులను ఆయన ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ 20వ పిల్లర్ చిన్నగా క్రాక్ ఇస్తే దానిని రాద్ధాంతం చేసి ప్రాజెక్టు పూర్తిగా కూలిపోయిందని విష ప్రచారం చేశారన్నారు.ఒక బ్లాక్‌లో ఏడు పిల్లర్లు ఉంటే అందులో రెండు పిల్లర్లకు ఇబ్బంది ఏర్పడిందని, దానిని మరమ్మత్తులు చేస్తే బ్యారేజీ వినియోగంలోకి వస్తుందన్నారు. కానీ కాంగ్రెస్, బీజేపీలు రెండు పార్టీలు సంయుక్తంగా బీఆర్ఎస్ పార్టీని నిర్మూలించడానికి రాష్ట్రంలో ఏ విధంగా మాట్లాడుతు
న్నరో పార్లమెంట్ సాక్షిగా కూడా మంత్రులుగా ఉన్న వాళ్లు ఏ విధంగా మాట్లాడుతున్నరో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఏ పనిచేసినా ప్రత్యక్షంగా పరోక్షంగా అనేవి రెండు ఉంటయని, ప్రాజెక్టు ప్రత్యక్షంగా ఉపయోగంలోకి రాకపోయినా పరోక్షంగా ఎంతో ఉపయోగపడిందనే విషయాన్ని గుర్తించాలన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి డా,రాజయ్య, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్,మాజీ ఎంపీ మలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, అరూరి రమేష్, దాసరి మనోహర్ రెడ్డి, గండ్ర వెంకటరమణ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ జక్కు శ్రీహర్షిణి, మాజీ కార్పొరేషన్ చైర్మెన్ వాసుదేవ రెడ్డి, బిఆరెస్ పార్టీ నాయకులు జక్కు రాకేష్,మాడ హరీష్ రెడ్డి, లింగంపల్లి శ్రీనివాస్ రావు, శ్రీపతి బాపు, నాగుల లక్ష్మారెడ్డి, అలీమ్, సిరంగి రవీందర్, సల్మాన్ ఖాన్, అన్వర్ ఖాన్,పోత వెంకటస్వామి, సుంకే మధు, జాగృతి మహేష్, సంద్ర రాజు, గోల్ కొండ కిరణ్, ఓదెలు, ఐలయ్య, రెవెల్లి రాజశేఖర్, మాధవరావు,మహిళ నాయకురాలు కేదారి గీత, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆప్టిక్స్ అద్భుతాలు, 5Gకి సాగిన ప్రయాణం!
## – ఓఎస్డి కేయు ప్రొ. వెంకటరామ్ రెడ్డి



**హనుమకొండ, ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి) :**
పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల అటానమస్ నందు భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక లో భాగంగా కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ బి. వెంకటరామ్ రెడ్డి, ఓఎస్ డి టు కే యు విసి, కేయుయూనివర్సిటీ విశ్వవిద్యాలయ ఎడ్సెట్ కన్వీనర్ కళాశాలలోని భౌతిక శాస్త్ర విభాగాన్ని సందర్శించి, ఫిజికల్ సైన్స్ విద్యార్థినులకు ఆప్టిక్స్ అండ్ కమ్యూనికేషన్ సిస్టంకు సంబంధించిన ఎక్స్టెన్షన్ లెక్చర్ ఇవ్వడం జరిగింది. ప్రగతిలో కమ్యూనికేషన్ యొక్క ఆవశ్యకతను వివరిస్తూ, టెలి కమ్యూనికేషన్ రంగంలో వచ్చిన వివిధ మార్పులు వాటిలోని భౌతిక శాస్త్ర అంశాలు మరియు సాటిలైట్ కమ్యూనికేషన్స్ సిస్టం గురించి చాలా విపులంగా వివరించడం జరిగింది. కమ్యూనికేషన్ రంగంలో ఫస్ట్ జనరేషన్ నుండి ఫిఫ్త్ జనరేషన్ వరకు గల వివిధ మార్పులు మరియు వాటి మూలాలను గురించి వివరించడం జరిగింది. అన్ని రంగాలలో కమ్యూనికేషన్ వ్యవస్థ చాలా ముఖ్యమైంది అని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ విశ్వంలో జరిగే ప్రతి భౌతిక మార్పు కి సంబంధించిన విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తద్వారా విద్యార్థినుల విషయ పరిజ్ఞానాన్ని విస్తృతం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో భౌతిక శాస్త్ర విభాగాధిపతి కవిత, భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ పి. అరుణ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. సుహాసిని, జి .జ్యోతి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## అక్రిడేషన్ కమిటీ సభ్యులను సన్మానించిన వుదయం జిల్లా స్టాపర్



**వుదయం దినపత్రిక జిల్లా స్టాపర్ మల్యాల వినయ్ కుమార్.**
**నర్సంపేట వుదయం ప్రతినిధి ఏప్రిల్ 18.**
వరంగల్ జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన వరంగల్ జిల్లా ప్రజాపక్షం జిల్లా స్టాపర్ కోదాటి గోపాలకృష్ణ, వుదయం దినపత్రిక ఖానాపూర్ మండల రిపోర్టర్ పల్లెల్ల సోమేశ్వర్ రావు లను వుదయం దినపత్రిక జిల్లా స్టాపర్ మల్యాల వినయ్ కుమార్ ఆధ్వర్యంలో నర్సంపేట రిపోర్టర్ జక్క రవీందర్, చెన్నారావుపేట రిపోర్టర్ గుగులోతు అమ్ములు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ సభ్యులకు జిల్లా కమిటీలో చోటుదక్కడం ఎంతో సంతోషంగా ఉందని వారి సంతోషాన్ని వెలిబుచ్చారు.

# కరీంనగర్ | అదిలాబాద్ | నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల వార్తలు

## ప్రాణాలను కాపాడిన 'ఖాకీ హీరోలు'

- పోలీసుల సాహసానికి ఎస్పీ ప్రశంసలు..
- సాహసం.. సమయస్ఫూర్తి.. మానవతా దృక్పథం
- ఉరి నుంచి ప్రాణం.. ట్యాంక్‌పై నుంచి రక్షణ
- నేర నియంత్రణతో పాటు ప్రాణ రక్షణలోనూ
- ముందున్న కామారెడ్డి జిల్లా పోలీసులు
- ఖాకీ సాహస గాథలు

**కామారెడ్డి, (వుదయం ప్రతినిధి):** కామారెడ్డి జిల్లా పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో ప్రదర్శించిన అప్రమత్తత, సాహసం, మానవతా దృక్పథాన్ని గుర్తించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర వారిని జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం అభినందించారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఘటనల్లో పోలీసులు చూపిన సమయస్ఫూర్తి బాధితులను కాపాడటంతో పాటు, నేరాలను అడ్డుకోవడంలో కీలక పాత్ర పోషించారు.బాన్సువాడ పట్టణంలో ఆస్తి తగాదాల కారణంగా మనస్తాపంతో ఉరివేసుకున్న రంగరి వెంకటి అనే వ్యక్తిని బ్లూ కోల్ట్స్ సిబ్బంది పిసి డి. నవీన్, హోంగార్డ్ రాములు 'డయల్ 100' ద్వారా సమాచారం అందగానే వెంటనే ఘటన స్థలానికి చేరుకుని, గడియ పెట్టిన తలుపులు పగలగొట్టి కొన ఊపిరితో ఉన్న బాధితుడిని కాపాడి పునర్జన్మనిచ్చారు. రాజంపేట మండలం బసవన్నపల్లి గ్రామంలో ఒక వ్యక్తి వాటర్ ట్యాంక్‌పైకి ఎక్కి ఆత్మహత్యకు యత్నించగా, పెట్రోలింగ్ సిబ్బంది కానిస్టేబుల్ జె. శ్రీనివాస్, హోంగార్డ్ రాజిరెడ్డి సాహసోపేతంగా & చాకచక్యంగా వ్యవహరించి ట్యాంక్‌పైకి ఎక్కి అతడిని క్షేమంగా కిందకు దించారు. సదాశివనగర్ మండలం టెక్రియాల్ చెరువు వద్ద అర్ధరాత్రి సమయంలో ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని బ్లూ కోల్ట్స్ సిబ్బంది పి.సి. వినయ్ రెడ్డి, హోంగార్డ్ మురళి, ఏఆర్‌హెచ్‌సీ శ్రీనివాస్ సమయస్ఫూర్తితో స్పందించి కాపాడారు. బాధితుడితో సున్నితంగా మాట్లాడి ప్రాణాపాయం నుండి బయటపడేలా చేశారు.రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారంతో పోలీసులు తనిఖీలు చేపట్టి సుమారు 8 క్వింటాళ్ల బియ్యాన్ని చాకచక్యంగా వ్యవహరించి కానిస్టేబుల్ చందర్, హోంగార్డ్ కైలాష్ పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు.కామారెడ్డి పట్టణంలో బీట్ డ్యూటీ నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బాబయ్య, హోంగార్డ్ లింబాద్రి అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతడు గత నేర చరిత్ర కలిగి ఉన్నాడు. తద్వారా జరగబోయే నేరాలను అడ్డుకున్నారు. వారి నిబద్ధతను గుర్తించిన ఎస్పీ నగదు బహుమతి అందజేసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ, "మానవ ప్రాణం అత్యంత విలువైనది. క్షణికావేశంలో తీసుకునే తప్పుడు నిర్ణయాలు కుటుంబాలకు తీరని విషాదాన్ని మిగులుస్తాయి. సమస్య ఏదైనా సరే, ఆత్మహత్య దానికి పరిష్కారం కాదన్నారు. ఒత్తిడిలో ఉన్నవారు పోలీసుల సహాయం తీసుకోవాలి. 'డయల్ 100' సేవలను వినియోగించుకోవడం ద్వారా పోలీసుల సేవలను అతి త్వరగా పొందవచ్చు" అని సూచించారు. విధి నిర్వహణలో ప్రాణాలకు తెగించి పని చేసిన సిబ్బంది నిజమైన 'ఖాకీ హీరోలు' అని కొనియాడిన ఎస్పీ, నేర నియంత్రణతో పాటు ప్రాణరక్షణలో చూపిన మానవతా దృక్పథమే పోలీసు శాఖకు గౌరవాన్ని మరింత పెంచుతుంది. అలాగే, బాధ్యతాయుతంగా పని చేసే ప్రతి పోలీస్ సిబ్బందికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రశంసనీయంగా ఉంటుందని , ప్రజల భద్రత కోసం ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ బి.చైతన్యరెడ్డి పాల్గొన్నారు.






## వాహనదారులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల (వుదయం ప్రతినిధి)** వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వేంపల్లి లో గల జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయ ఆవరణలో అరైవ్ అలైవ్ లో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి జిల్లా రవాణా అధికారి సిహెచ్. రంజిత్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అరైవ్ అలైవ్ లో భాగంగా ఆటో, లారీల డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో దాదాపు 200 మంది డ్రైవర్లకు పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు, కంటి అద్దాలు అందించడం జరిగిందని తెలిపారు. రోడ్లపై ప్రయాణించే సమయంలో రక్షణ ముఖ్యమని, ప్రతి వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించేవారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. వాహనం నడిపే సమయంలో వేగ పరిమితి అనుసరించాలని, మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడపకూడదని తెలిపారు. ప్రజల రక్షణలో భాగంగా వాహనదారులు ఎలాంటి కంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని, వాహనాలు నడిపే వారికి కంటిచూపు అత్యవసరమని, కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో అవసరం ఉన్నవారికి శస్త్రచికిత్స చేయడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదం అంటే ఒక కుటుంబానికి జరిగే ప్రమాదమని తెలిపారు. జిల్లాలో రహదారులపై లైట్లు, బ్లైండ్ స్పాట్లను గుర్తించి తగు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, సిగ్నల్ వ్యవస్థలను ఏర్పాటు చేసి వాహనాలను నియంత్రించడం జరుగుతుందని తెలిపారు. అనుభవానికి, ప్రమాదానికి సంబంధం లేదని, వాహనం నడిపి సమయంలో ఏకాగ్రతతో నడపాలని తెలిపారు. ప్రతి వాహనానికి సంబంధించి ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, రాంగ్ రూట్ లో వాహనం నడపకూడదని తెలిపారు. తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడుపుతూ దొరికినట్లైతే సంబంధిత వాహనదారుడి లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని, 18 సంవత్సరాల వయసు నిండని వారు వాహనాలు నడపకూడదని, ఒకవేళ నడిపినట్లయితే వారి తల్లితండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అతివేగం చాలా ప్రమాదమని, వేగం పరిమితిలో ఉండి నిబంధనలు పాటించినట్లయితే గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాద బాధితులకు పరిహారం పంపిణీ

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి, (వుదయం ప్రతినిధి):** విద్యుత్ ప్రమాదాల్లో మరణించిన వ్యక్తుల కుటుంబాలకు, పశువుల యజమానులకు ప్రభుత్వం అండ గా ఉంటుందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ధర్మపురి మండలం రాయపట్నంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన బాధితులకు చెక్కులను పంపిణీ చేశారు.రాయపట్నం గ్రామానికి చెందిన గటిక చిన్నయ్య మూడేళ్ల క్రితం విద్యుత్ షాక్‌తో మృతి చెందారు. ఆయన భార్య అమ్మాయికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రే షియా చెక్కును మంత్రి అందజే శారు.వెల్గటూర్ మండలం కోటి లింగాలకు చెందిన రాపాక మహేం దర్‌కు చెందిన గేదె విద్యుత్ ఘాతంతో మరణించగా, ప్రభుత్వ తరపున రూ. 40 వేల పరిహారా న్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, జగిత్యాల జిల్లా ట్రాన్స్ కో ఎస్ఈ సుదర్శనం, డీఈ గంగారం,గ్రామ సర్పంచ్ మొగిలి,ఉప సర్పంచ్ చిలుక రామన్న,పెరుక సంఘ అధ్యక్షులు తనుగుల తిరుపతి,ముక్కెర. అంజి,అంతర్పుల. దేవవరం, ముక్కెర. రవీందర్,గోర్ల.సురేష్, రఘు. డేవిడ్,అంజి,వెంకటేష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొనటం

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ 100శాతం పూర్తి చేయాలి




**జగిత్యాల (వుదయం ప్రతినిధి)** ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సిఎస్) కె రామకృష్ణ రావు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంపై ప్రత్యేకంగా ఏప్రిల్ 20వ తేదీ నుండి చేపట్టనున్న వెల్ఫేర్ వీక్ అమలు అంశంపై శనివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ములుగు జిల్లా నుండి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ ఆర్డబ్ల్యూఎస్ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు జగిత్యాల జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆర్డబ్ల్యూఎస్ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతంగా కొనసాగుతుందని ఇంతకుముందు జరిగిన కార్యక్రమాల లాగే వెల్ఫేర్ వీక్ కూడా విజయవంతంగా నిర్వహించడానికి అన్ని రకాల ఏర్పాటు చేసుకోవాలని అలాగే అధికారులు స్థానిక ప్రజాప్రతి నిధులను సమన్వయం చేసుకొని ఈ వెల్ఫేర్ వీక్ ను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలని ఇప్పటివరకు సుమారు 61శాతం పూర్తి చేశామని జూన్ రెండవ తేదీ వరకు 100 శాతం ఫార్మర్ రిజిస్ట్రేషన్ జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు ఇకనుండి ప్రతివారం దీనిపైన సమీక్ష జరుగుతుందని అందువల్ల ఫార్మర్ రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలని తద్వారా భవిష్యత్తులో జరిగే లబ్ధి రైతులకు నేరుగా జరిగే అవకాశం ఉందని అందుకోసం ఫార్మర్ రిజిస్ట్రేషన్ జూన్ రెండవ తేదీ వరకు పూర్తి చేయాలని అందుకు అనుగుణంగా జిల్లా వారీగా తగిన కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతంగా కొనసాగుతుందని ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాయని ఇందులో అధికారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు ముఖ్యంగా హెల్త్ వీక్ మరియు ప్రస్తుతం కొనసాగుతున్న అరైవ్ అలైవ్ విజయవంతంగా కొనసాగేలా అధికారులు తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు ఏప్రిల్ 20 వ తేదీ నుండి 26 వ తేదీ వరకు నిర్వహించనున్న వెల్ఫేర్ వీక్ సందర్భంగా అన్ని రకాల సంక్షేమ హాస్టల్లో ఈ కార్యక్రమాలు సంబంధిత శాఖల సంక్షేమ అధికారులు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని సూచించారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాల లక్ష్యాలను సాధించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత వేగం సమగ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు ప్రతి కార్యక్రమాన్ని నిర్దిష్ట కాలపట్టిక ప్రకారం పూర్తి చేయాలని పని తీరును నిరంతరం సమీక్షించాలని సూచించారు ఏప్రిల్ 20 తేదీన అన్ని సంక్షేమ హాస్టలను కేటాయించిన అధికారులు ప్రత్యక్షంగా సందర్శించి ముఖ్యంగా హాస్టల్ లోని కిచెన్ పరిశుభ్రంగా ఉండే విధంగా చూడడం అలాగే పాఠశాల భవనం లోపల చుట్టుపక్కల పరిసరాల్లో పరిశుభ్రత ఉండే విధంగా చూడడం పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ఏప్రిల్ 21వ తేదీన సంక్షేమ హాస్టల్లోని విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం దీనిలో భాగంగా క్విజ్ కాంపిటీషన్ డిబేట్లు డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ వీధి నాటకాలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం ఏప్రిల్ 22 వ తేదీన అన్ని సంక్షేమ హాస్టల్లో మైనర్ రిపేర్లు కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం సంక్షేమ హాస్టల్లో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రైవేట్ భవనాలు మైనర్ రిపేర్లు గుర్తించి వాటిని సరి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి రాజ గౌడ్ సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 20న సీఎం పర్యటనను విజయవంతం చేయాలి



**పెద్దపల్లి (వుదయం ప్రతినిధి)** ఈనెల 20 వ తేదీ సోమవారం రోజున మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం కేంద్రంగా జరగబోయే గౌరవ సీఎం రేవంత్ రెడ్డి గారి బహిరంగ సభకు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని శనివారం రోజున సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్, కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో మరియు ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో మండల, పట్టణ కౌన్సిలర్లు, సర్పంచ్ లు కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి సీఎం రేవంత్ రెడ్డి గారి పర్యటనను సఫలం చేసే దిశగా కాంగ్రెస్ నాయకులు పని చేయాలని దిశా నిర్దేశం చేసిన గౌరవ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు.. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, పలు మండలాల పార్టీ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్లు,పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ సేఫ్టీ పోటీల విజేతలకు.. జిల్లా కలెక్టర్ ప్రశంసలు



**రాజన్న సిరిసిల్ల, వుదయం:** జాతీయ రహదారి భద్రతా (రోడ్ సేఫ్టీ) మాసోత్సవాల సందర్భంగా భాగంగా వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. జాతీయ రహదారి భద్రతా (రోడ్ సేఫ్టీ) మాసోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ, రవాణా శాఖ ఆద్వర్యంలో ఈ ఏడాది జనవరి 1 వ తేదీ నుంచి 31 వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు చేయించారు. అలాగే జిల్లాలోని పలు విద్యాసంస్థల విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యలపై వ్యాస రచన, క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించగా, పలువురు విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యలపై కుటుంబ సభ్యులకు, సమీప ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, వివిధ పాఠశాలల బాధ్యులు పాల్గొన్నారు.

## ధర్మపురి కోర్టుకు.. శాశ్వత భవనం నిర్మించాలి

### హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రేణుక యారాకు బార్ అసోసి యేషన్ వినతి




**ధర్మపురి, (వుదయం ప్రతినిధి):** ధర్మపురి జూనియర్ సివిల్ కోర్టు కు శాశ్వత భవనాన్ని నిర్మించాల ని కోరుతూ ధర్మపురి బార్ అసోసి యేషన్ ప్రతినిధులు హైకో ర్టు న్యాయమూర్తి, పోర్ట్‌పోలియో జడ్జి జస్టిస్ రేణుక యారాకు విన్న వించారు. శనివారం కోరుట్లలో నూతనంగా ఏర్పాటు చేసిన అడిషనల్ జ్యూడీషియల్ మేజి స్ట్రేట్ కోర్టు ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆమెను న్యాయవాదు లు కలిశా రు. ఈ సందర్భంగా ధర్మపురిలో కోర్టు కార్యకలాపాలకు ఎదురవు తున్న ఇబ్బందులను వివరించిన న్యాయవాదులు,త్వరితగతిన శాశ్వత భవన నిర్మాణానికి నిధు లు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు బందెల రమేష్,ఉపా ధ్యక్షులు మామిడల శ్రీకాంత్ కుమార్,జనరల్ సెక్రటరీ రామడు గు రాజేష్,ఎక్స్ అఫిసియో మెంబ ర్ అలుక వినోద్ కుమార్, ట్రెజరర్ గూడ జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే జాయింట్ సెక్రటరీ ఒరగం టి చంద్రశేఖర్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ కస్తూరి శరత్ కుమార్, సీనియర్ ఈసి మెంబర్ రౌతు రాజేష్,న్యాయవాదులు బత్తినీ.ఇంద్రకరణ్, జాజాల. రమేష్ తదితరులు ఈ బృందంలో ఉన్నారు.

## సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేయాలి

### - అదనపు కలెక్టర్ లు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్

**నిజామాబాద్, వుదయం:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 20 నుంచి 26 వరకు నిర్వహించే సంక్షేమ వారోత్సవాలను సంబంధిత అధికారులు విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ లు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్ లు సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించే సంక్షేమ వారోత్సవాలపై శనివారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. వారం రోజుల పాటు నిర్వహించే ఆయా కార్యక్రమాలను నిర్దేశించిన ప్రణాళికకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. వసతి గృహాల విద్యార్థులకు క్విజ్, ఉపన్యాసం, చిత్రలేఖనం, తదితర పోటీలు నిర్వహించి బహుమతులను అందజేయాలన్నారు. ఆయా వసతి గృహాల్లో చిన్న చిన్న మరమ్మతులు అవసరం ఉంటే అలాంటి పనులను గుర్తించి ప్రతిపాదనలు పంపాలన్నారు. యువతకు ఉపాధి అవకాశాలపై, నైపుణ్యాభివృద్ధిపై అవగాహన కలిగించడమే కాక వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు.

వీసీ అనంతరం అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్ లు అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలో సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సంక్షేమ శాఖల అధికారులు, ప్రాంతీయ సమన్వయకర్తలు, మండలాల ప్రత్యేక అధికారులు,ఎంపీడీఓలు,తహసీల్దార్లు వారోత్సవాలను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. ఆయా వసతి గృహాల్లో ఉండే సమస్యలపై ఫోటోలు తీసి, పరిష్కరించాక కూడా ఫోటోలు తీసుకొని బిఫోర్, ఆఫ్టర్ ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయాలన్నారు. ఆయా కార్యక్రమాల బ్యానర్లను తప్పకుండా ప్రదర్శిస్తూ షెడ్యూల్ ప్రకారం ప్రోగ్రామ్స్ నిర్వహించాలన్నారు. పేరెంట్స్ మీటింగ్ ల సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, సీపీఓ రతన్, సంక్షేమ శాఖల జిల్లా అధికారులు కృష్ణవేణి, నర్సయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరస్వామి, హౌసింగ్ అధికారి నివర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ లక్ష్యాలను చేరుకోవాలి

### జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



**కోరుట్ల (వుదయం ప్రతినిధి)** మల్లాపూర్ మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెంపుపై ప్రత్యేకంగా చర్చించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో మరిన్ని కూలీలను ఉపాధి హామీ పనుల్లో భాగస్వామ్యం చేయాలని సూచించారు ప్రతి గ్రామంలో పనుల అందుబాటును పెంచాలని ఆదేశించారు పనుల ఎంపికలో పారదర్శకత పాటించాలని తెలిపారు అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు పనుల ప్రగతిని రోజువారీగా పర్యవేక్షించాలని అన్నారు కూలీల హాజరు నమోదు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు మస్టర్ రోల్స్ లో ఎటువంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు కూలీలకు సమయానికి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు పనుల తీరుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు ఉపాధి హామీ పనులలో మహిళలను భాగస్వామ్యం చేయాలని తెలిపారు ప్రతి పనిని ఫోటో క్యాప్చరింగ్ ద్వారా ఎన్ ఎం ఎం ఎస్ యాప్ లో నమోదు చేయాలని తెలిపారు జియో ట్యాగింగ్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారులక్ష్యాలను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని సూచించారు ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు గ్రామాల అభివృద్ధికి ఉపాధి హామీ పథకం కీలకమని పేర్కొన్నారు ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని అన్నారు ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రజల జీవనోపాధి మెరుగుపడుతుందని తెలిపారు పనుల ప్రణాళికను ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు వేసవి కాలం అయినందున ఉపాధి హామీ పనులకు వచ్చే వారికి తగిన ఏర్పాట్లు చేయాలని షేడ్ నెట్ లు తగిన నీడ త్రాగు నీరు ఓ ఆర్ ఎస్ ప్రథమ చికిత్స తదితర ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీఓ నరసింహ రావు డిఆర్డిఓ రఘువరన్ తహసీల్దార్ శ్రీనివాస్ ఎంపీడీఓ జగదీశ్ ఏపిఏ లు ఈసీ లు టీఏ లు కంప్యూటర్ ఆపరేటర్ లు పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు మేట్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## మళ్లీ 700 బి.డాలర్ల ఎగువకు విదేశీ మారకపు నిల్వలు



భారత విదేశీ మారకపు నిల్వలు మళ్లీ 700 బిలియన్ డాలర్ల(సుమారు రూ.63 లక్షల కోట్లు) ఎగువకు వెళ్లాయి. ఏప్రిల్ 10తో ముగిసిన వారంలో 3.825 బిలియన్ డాలర్లు పెరిగి 700.946 బిలియన్ డాలర్లకు చేరాయి. అంతకుముందు ఏప్రిల్ 3తో ముగిసిన వారంలోనూ 9.063 బిలియన్ డాలర్లు పెరిగి 697.121 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ఏప్రిల్ 10తో ముగిసిన వారంలో విదేశీ మారకపు నిల్వల్లో కీలకమైన విదేశీ కరెన్సీ ఆస్తులు 3.127 బిలియన్ డాలర్లు అధికమై 555.983 బిలియన్ డాలర్లకు చేరాయి. పసిడి నిల్వల విలువ కూడా 601 మిలియన్ డాలర్లు పెరిగి 121.343 బి.డాలర్లుగా నమోదైంది.




# దిగొచ్చిన బంగారం ధరలు..



శనివారం పూట పసిడి ప్రియులకు ఒక తీపి కబురు అందింది. గత కొంతకాలంగా ఆకాశమే హద్దుగా పెరుగుతూ, సామాన్యుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన బంగారం ధరలు ఎట్టకేలకు కాస్త శాంతించాయి. అంతర్జాతీయ మార్కెట్లో చోటుచేసుకున్న సానుకూల పరిణామాల వల్ల దేశీయంగా ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. ముఖ్యంగా పెళ్లిళ్ల సీజన్ జోరుగా సాగుతున్న తరుణంలో, ఈ చిన్నపాటి తగ్గుదల కూడా కొనుగోలుదారులకు పెద్ద ఊరట నిస్తోంది. భాగ్యనగరం హైదరాబాద్‌లో పసిడి ధరల సరళిని పరిశీలిస్తే, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర శనివారం రూ.10 మేర తగ్గింది. దీంతో ప్రస్తుతం తులం బంగారం ధర రూ.1,54,190 వద్ద కొనసాగుతోంది. ఇక సామాన్యులు ఆభరణాల తయారీ కోసం ఎక్కువగా ఆశ్రయించే 22 క్యారెట్ల బంగారం ధర కూడా అంతే స్థాయిలో తగ్గి రూ.1,41,340 వద్ద స్థిరపడింది. తెలుగు రాష్ట్రాల్లోని విజయవాడ, విశాఖపట్నం వంటి ప్రధాన నగరాల్లోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. గత కొన్ని రోజులుగా అప్రతిహతంగా సాగుతున్న ధరల పరుగుకు బ్రేక్ పడటమే ఇప్పుడు బులియన్ మార్కెట్లో హాట్ టాపిక్ గా మారింది. బంగారంతో పోటీ పడుతూ దూసుకుపోతున్న వెండి కూడా శనివారం ఒకడుగు వెనక్కి వేసింది. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి ధరపై రూ.100 తగ్గి, ప్రస్తుతం రూ.2,74,900 వద్ద విక్రయించబడుతోంది. పారిశ్రామిక రంగంలో వెండికి విపరీతమైన డిమాండ్ ఉన్నప్పటికీ, గ్లోబల్ మార్కెట్ ఒత్తిడి కారణంగా స్థానిక ధరలు దిగివచ్చాయి. ఏపీలోని ప్రధాన పట్టణాల్లో కూడా వెండి ఇదే బాటలో పయనిస్తోంది. దేశంలోని ఇతర మెట్రో నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో బంగారం ధరలు కాస్త ఆశాజనకంగానే ఉన్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,54,340గా నమోదు కాగా, 22 క్యారెట్ల ధర రూ.1,41,490 వద్ద ఉంది. అయితే ఇక్కడ విశేషమేమిటంటే, హైదరాబాద్‌తో పోలిస్తే ఢిల్లీలో వెండి ధర భారీగా తక్కువగా ఉండటం. అక్కడ కిలో వెండి రూ.2,64,900గా ఉంది. ఇక దక్షిణాదిలోని మరో ప్రధాన నగరం చెన్నైలో పసిడి ధరలు దేశంలోనే అత్యధికంగా ఉన్నాయి. అక్కడ 24 క్యారెట్ల బంగారం రూ.1,55,010 దాటగా, 22 క్యారెట్ల బంగారం రూ.1,42,090 వద్ద కొనసాగుతోంది. ముంబై, బెంగళూరు నగరాల్లో మాత్రం హైదరాబాద్‌తో సమానంగా ధరలు స్థిరంగా ఉన్నాయి. స్థానిక పన్నులు, రవాణా ఖర్చుల వల్ల నగరాల మధ్య ఈ చిన్నపాటి వ్యత్యాసాలు ఉన్నప్పటికీ, పెళ్లిళ్ల సందడిలో ఉన్న కుటుంబాలకు ఈ ధరల తగ్గుదల ఒక శుభపరిణామం. పెరగడం ఆగి తగ్గిందన్న వార్త బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తోంది.

# అంబానీని మించిన అదానీ సంపద



అదానీ గ్రూపు ఛైర్మన్ గౌతం అదానీ సంపదలో ముకేష్ అంబానీని దాటేశారు. ఇటీవల అదానీ గ్రూప్ షేర్లు మార్కెట్‌లో దూసుకుపోవడంతో గౌతమ్ అదానీ తన చిరకాల ప్రత్యర్థి ముకేష్ అంబానీని వెనక్కి నెట్టి ఆసియాలోనే అత్యంత ధనవంతుడిగా అవతరించారని బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ వెల్లడించింది. ఈ రిపోర్ట్ ప్రకారం.. అదానీ నికర విలువ 92.6 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.8.5లక్షల కోట్లు)కు చేరుకోగా.. అంబానీ 90.8 బిలియన్ డాలర్ల (8.40 లక్షల కోట్లు)తో తర్వాతి స్థానానికి పడిపోయారు. కేవలం ఒక్క రోజులోనే అదానీ తన సంపదకు 3.56 బిలియన్లు (రూ.33వేల కోట్లు) జోడించుకోవడం గమనార్హం. అంతర్జాతీయంగా అదానీ ర్యాంక్ 19గా, అంబానీ ర్యాంక్ 20గా ఉంది. టాప్ 500లో 23 మంది భారతీయ పెట్టుబడిదారులున్నారు. అధిక ధరలతో సామాన్యుడి జేబు ఖాళీ అవుతున్న వేళ.. బిలియనీర్ల ఆస్తుల పెరుగుదలపై జరుగుతున్న చర్చ ఆర్థిక నిపుణుల్లో ఆలోచన రేకెత్తిస్తోంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, చమురు ధరల అస్థిరత, తగ్గుతున్న కొనుగోలు శక్తి కారణంగా సామాన్యుల పొదుపు హరించుకుపోతోంది. సగటు భారతీయుడి వాస్తవ ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో వృద్ధి చెందక పోవడం గమనార్హం. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు అదానీ సంపద 8.1 బిలియన్ డాలర్లు పెంచుకున్నారు.

### వేదాంత గ్రూప్ ఛైర్మన్‌పై ఎఫ్ఐఆర్ నమోదు



శక్తి జిల్లాలోని వేదాంత పవర్ ప్లాంట్‌లో జరిగిన పేలుడులో 20 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయిన కేసులో ఛత్తీస్‌గఢ్ పోలీసులు గురువారం వేదాంత గ్రూప్ ఛైర్మన్ అనిల్ అగర్వాల్, ఇతరులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు ఓ అధికారి తెలిపారు. సింగితరారు గ్రామంలోని వేదాంత ప్లాంట్‌లో ఏప్రిల్ 14న బాయిలర్ నుంచి టర్బైన్‌కు అధిక పీడనంతో కూడిన ఆవిరిని తీసుకు వెళ్తున్న స్టీల్ ట్యూబ్ పగిలి పేలుడు సంభవించిన విషయం విదితమే. ఈ ఘటనలో 20 మంది ప్రాణాలు కోల్పోయారు. 16 మంది గాయపడ్డారు. దీనిపై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ల కింద దాభ్రా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్టు శక్తి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ప్రఫుల్ ఠాకూర్ తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, మతుల పోస్ట్‌మార్టం నివేదికలు, ఫోరెన్సిక్ సైన్స్ ప్రయోగశాల , పారిశ్రామిక ఆరోగ్య, భద్రతా విభాగం నుంచి పలు నివేదికలు రావాల్సి ఉందని ఆయన చెప్పారు.

# కరెంట్ ఎకౌంట్ లోటు కుదుపు
## క్రిసిల్ రేటింగ్ ఎజెన్సీ అంచనా

ముడి చమురు ధరలు పెరిగితే భారతదేశ కరెంట్ అకౌంట్ లోటు (సీఏడీ) జీడీపీలో 2 శాతానికి చేరుకునే అవకాశం ఉందని ప్రముఖ రేటింగ్ ఎజెన్సీ క్రిసిల్ వెల్లడించింది. భారత ఉత్పత్తులపై అమెరికా అధిక టారిఫ్‌లకు తోడు ముడిచమురు ధరలు సగటున బ్యారెల్‌కు 75-80 డాలర్ల మధ్య ఉంటే గత ఆర్థిక సంవత్సరం 2025-26 శాతానికి 0.8 శాతంగా అంచనా వేయగా.. ప్రస్తుత 2026-27లో సీఏడీ 1.5 శాతానికి చేరొచ్చని హెచ్చరించింది. విదేశాల నుంచి వచ్చే రాబడి కంటే భారత చెల్లింపులు అధికంగా ఉన్నప్పుడు కరెంట్ ఎకౌంట్ లోటు ఏర్పాడుతుంది. ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 82-87 డాలర్ల వద్ద కొనసాగితే.. ఈ లోటు జీడీపీలో 2 శాతానికి పెరిగే అవకాశం ఉంది. అయితే.. సేవల రంగానికి సంబంధించిన వాణిజ్యం మిగులులో ఉండటం వల్ల ఈ లోటు మరికొంత పెరగకుండా పరిమితం కావచ్చని నివేదిక తెలిపింది. ముఖ్యంగా పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం.. దాని కాలపరిమితి, తీవ్రత వంటి అంశాలు అంతర్జాతీయ వాణిజ్యం, వస్తువుల ధరలపై తీవ్ర ప్రభావం చూపుతాయని విశ్లేషించింది.గత ఫిబ్రవరి వరకు సగటున 0.3 శాతం వృద్ధిని నమోదు చేసిన భారతదేశ వస్తువుల ఎగుమతులు.. మార్చి నెలలో గతేడాదితో పోలిస్తే 7.4 శాతం తగ్గి 38.9 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. ఈ క్షీణతకు ప్రధానంగా రత్నాలు, ఆభరణాల ఎగుమతులు 29.3 శాతం పడిపోవడం ప్రధాన కారణం.




## డాలర్‌పై రూపాయి పైచేయి:
# ఆర్‌బీఐ కీలక నిర్ణయంతో పెరిగిన విలువ



అంతర్జాతీయ ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికన్ డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి శుక్రవారం ట్రేడింగ్‌లో గణనీయమైన బలాన్ని చాటింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీసుకున్న ఒక వ్యూహాత్మక చర్య రూపాయి విలువ పెరగడానికి ప్రధాన కారణమైంది.సాధారణంగా ప్రభుత్వ రంగ చమురు శుద్ధి సంస్థలు తమ దిగుమతుల కోసం మార్కెట్ నుండి నేరుగా డాలర్లను కొనుగోలు చేస్తుంటాయి. దీనివల్ల డాలర్‌కు డిమాండ్ పెరిగి రూపాయిపై ఒత్తిడి పెరుగుతుంది. అయితే.. ఈసారి అలా కాకుండా ఒక ప్రత్యేక క్రెడిట్ లైన్‌ను ఉపయోగించుకోవాలని ఆర్‌బీఐ ఆదేశించడంతో, బహిరంగ మార్కెట్లో డాలర్లకు డిమాండ్ తగ్గి రూపాయి విలువ 25 పైసలు లాభపడి 92.95 వద్ద స్థిరపడింది. మరోవైపు.. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ పరిణామాలు కూడా రూపాయికి అనుకూలంగా మారాయి. ముఖ్యంగా పశ్చిమ ఆసియాలో ఇజ్రాయెల్ – లెబనాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందన్న వార్తలు, అలాగే అమెరికా–ఇరాన్ చర్చలలో పురోగతి కనిపిస్తుందన్న అంచనాలు ప్రపంచవ్యాప్తంగా మదుపర్లలో నమ్మకాన్ని నింపాయి. దీనికి తోడు దేశీయ ఈక్విటీ మార్కెట్లు సానుకూలంగా ప్రారంభం కావడంతో రూపాయికి మరింత మద్దతు లభించింది. అయితే.. గ్లోబల్ మార్కెట్‌లో డాలర్ ఇండెక్స్ ఇప్పటికీ బలంగానే ఉండటంతో రూపాయి లాభాలు కొంత మేర పరిమితమయ్యాయి. ఇక కమోడిటీ మార్కెట్ విషయానికి వస్తే.. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పతనమవ్వడం భారత్ వంటి దిగుమతి చేసుకునే దేశాలకు ఊరటనిస్తోంది. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌కు ఒక శాతం తగ్గి 97.99 డాలర్ల వద్ద, యూఎస్ డబ్ల్యూటీఐ దాదాపు రెండు శాతం తగ్గి 92.91 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి. ఇదే సమయంలో విలువైన లోహాలైన బంగారం, వెండి ధరల్లో మాత్రం తీవ్ర ఒడిదుడుకులు కనిపిస్తున్నాయి. జూన్ 5 నాటి గోల్డ్ ఫ్యూచర్స్ రూ.1,53,250 వద్ద కొనసాగుతుండగా, మే 5 నాటి వెండి ధరలు ఏకంగా 0.83శాతం పెరిగి రూ. 2,50,716 గరిష్ట స్థాయిని తాకడం విశేషం. మార్కెట్ నిపుణుల విశ్లేషణ ప్రకారం, ధరలు మరింత పుంజుకోవాలంటే కీలకమైన నిరోధక స్థాయిలను దాటాల్సి ఉంటుంది.




## శ్రేయస్ ను భారత కెప్టెన్ చేయండి



పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ పై ప్రీతి జింటా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అయ్యర్ ఎంతో గొప్ప ప్లేయర్ అని కొనియాడిన ప్రీతి జింటా.. భారత జట్టు టీ20 కెప్టెన్ గా ఎదుగుతాడని పేర్కొన్నారు. టీ20 కెప్టెన్ గా అయ్యే అర్హత కేవలం శ్రేయస్ అయ్యర్ కు మాత్రమే ఉందన్నారు. పంజాబ్ కింగ్స్ జట్టును ఒంటి చేత్తో ముందుకు తీసుకు వెళ్తున్నాడని ప్రకటించారు. ఈ సారి పంజాబ్ కింగ్స్ ను విజేతగా నిలుపుతాడని తనకు నమ్మకం ఉందన్నారు. ఇలాంటి ప్లేయర్ ను బీసీసీఐ కూడా గుర్తించాలని కోరారు. కాగా పంజాబ్ కింగ్స్ కెప్టెన్ గా బాధ్యతలు తీసుకున్న శ్రేయస్ అయ్యర్... జట్టును ఛాంపియన్ చేసేందుకు చాలా కష్టపడుతున్నాడు. 2025 ఐపీఎల్ సందర్భంగా ఫైనల్ దాకా తీసుకువెళ్లిన అయ్యర్, ఇప్పుడు పాయింట్ల పటికలో పంజాబ్ ను నెంబర్ వన్ స్థానంలో పెట్టాడు. ఈ సీజన్ లో కెప్టెన్ గానే కాకుండా, బ్యాటర్ గా దుమ్ములేపుతున్నాడు. దీంతో భారత టీ20 కెప్టెన్ గా సూర్య స్థానంలో శ్రేయస్ అయ్యర్ ను చేయాలని మాజీలు కోరుతున్నారు.

# టీ20 ప్రపంచకప్‌లో మ్యాచ్ ఫిక్స్ జరిగిందా.?

టీ20 ప్రపంచ కప్ 2026 ముగిసి దాదాపు నెలన్నర గడిచినా, ఒక మ్యాచ్ మాత్రం ఇంకా వివాదాల మధ్యనే నిలిచిపోయింది. గ్రూప్ స్టేజ్‌లో కెనడా–న్యూజిలాండ్ మధ్య జరిగిన పోరు ఇప్పుడు ఫిక్సింగ్ అనుమానాలతో మళ్లీ వార్తల్లోకి వచ్చింది. ఈ ఆరోపణలను సీరియస్‌గా తీసుకున్న ఐసీసీ యాంటీ కరప్షన్ యూనిట్ విచారణ ప్రారంభించింది. ఐసీసీ మెన్స్ టీ20 వరల్డ్ కప్ 2026లో భారత్ ఛాంపియన్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఫైనల్లో న్యూజిలాండ్‌పై గెలిచి టీమిండియా వరుసగా రెండోసారి కప్ అందుకుంది. అయితే టోర్నీ మొత్తం ముగిసిన తర్వాత కూడా కెనడా–న్యూజిలాండ్ మ్యాచ్ గురించే ఎక్కువగా చర్చ జరుగుతోంది. కారణం ఆ మ్యాచ్‌పై వచ్చిన ఫిక్సింగ్ ఆరోపణలు. గ్రూప్ దశలో చెపాక్ స్టేడియంలో కెనడా, న్యూజిలాండ్ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో కివీస్ ఘన విజయం సాధించి సూపర్ 8 దశలోకి అడుగుపెట్టింది. అయితే ఆ విజయం సహజమా? అనే సందేహాలు ఇప్పుడు వ్యక్తమవుతున్నాయి. కెనడా బోర్డు స్థాయిలోనే మ్యాచ్ ఫలితంపై ప్రభావం చూపే చర్యలు జరిగాయని ఒక డాక్యుమెంటరీ ఆరోపించింది. ఈ ఆరోపణలను పరిగణనలోకి తీసుకున్న ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ అవినీతి నిరోధక విభాగం రెండు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు ప్రారంభించింది. ఈ విచారణలో మ్యాచ్‌కు సంబంధించిన ప్రతి అంశాన్ని సమగ్రంగా పరిశీలిస్తున్నారు. అధికారికంగా ఫలితాలు వెలువడే వరకు ఎలాంటి నిర్ణయం ప్రకటించబోమని ఐసీసీ తాత్కాలిక అధికారి ఆండ్రూ ఎఫ్‌గ్రేవ్ తెలిపారు. కెనడా కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా వేసిన ఐదో ఓవర్ ఈ వివాదానికి కేంద్రబిందువైంది. మ్యాచ్ ప్రారంభంలో కివీస్ కష్టాల్లో ఉండగా, ఆ ఓవర్‌లో ఒక్కసారిగా 15 పరుగులు రావడం గమనార్హం. ఆ ఓవర్‌లో నో బాల్, వైడ్ ఉండటం కూడా అనుమానాలకు కారణమైంది. కెనడా ఇన్వెస్టిగేటివ్ ప్రోగ్రామ్ ''ది ఫిఫ్త్ ఎస్టేట్'' ఈ విషయాన్ని బయటకు తీసుకొచ్చింది. మ్యాచ్ దిశ ఆ ఓవర్ తర్వాత పూర్తిగా మారిపోయిందని ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో కేవలం మ్యాచ్ మాత్రమే కాకుండా, జట్టు ఎంపిక కూడా అనుమానాస్పదం గా మారింది. మాజీ కోచ్ ఖుర్రమ్ చోహాన్ పాత్రపై కూడా విచారణ జరిగే అవకాశం ఉంది. టోర్నీకి కొన్నివారాల ముందు కెప్టెన్ మార్పు, ఆటగాళ్ల ఎంపికలో ఒత్తిళ్లు వంటి అంశాలు ఇప్పుడు పరిశీలనలో ఉన్నాయి.



కారు అద్దం పగలగొడితే 10 లక్షలు..

### ఐపీఎల్ వింత రూల్ గురించి కు తెలుసా..?




ఐపీఎల్ మైదానంలో సిక్సర్ల వర్షం కురవడం మామూలే, కానీ ఆ సిక్సర్ వెళ్లి నేరుగా స్టేడియంలో ఉన్న కారును తాకితే.. ఆ మజాయే వేరు. తాజాగా కోల్‌కతా నైట్ రైడర్స్ స్టార్ ఆల్ రౌండర్ కమెరాన్ గ్రీన్ అచ్చం అలాంటి విన్యాసమే చేసి వార్తల్లో నిలిచాడు. గుజరాత్ టాన్స్‌తో జరిగిన పోరులో గ్రీన్ బ్యాట్ ఝులిపించడమే కాకుండా, బంతితో ఏకంగా ప్రదర్శనలో ఉన్న కారునే టార్గెట్ చేశాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించిన కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు ఆరంభంలోనే గట్టి షాక్ తగిలింది. కేవలం 32 పరుగులకే ముగ్గురు కీలక బ్యాటర్లు పెవిలియన్ చేరడంతో స్టేడియంలో నిశ్శబ్దం అలుముకుంది. ఆ దశలో క్రీజులోకి వచ్చిన ఆస్ట్రేలియా వీరుడు కమెరాన్ గ్రీన్ ఇన్నింగ్స్ చక్కదిద్దే బాధ్యతను భుజానికెత్తుకున్నాడు. మొదట్లో ఆచితూచి ఆడిన గ్రీన్, ఆ తర్వాత గేరు మార్చి గుజరాత్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. 55 బంతుల్లో 7 ఫోర్లు, 4 భారీ సిక్సర్ల సాయంతో 79 పరుగులు చేసి ఈ సీజన్‌లో తన అత్యుత్తమ స్కోరును నమోదు చేశాడు. అసలు సిసలైన డ్రామా 13వ ఓవర్లో మొదలైంది. అశోక్ శర్మ వేసిన మూడవ బంతిని గ్రీన్ బలంగా బాదడంతో, అది తారాజువ్వలా దూసుకెళ్లి బౌండరీ లైన్ అవతల ప్రదర్శనకు ఉంచిన టాటా సియెర్రా కారును బలంగా తాకింది. ఆ దెబ్బకు కారు బాడీపై స్పష్టంగా సొట్ట పడింది. సాధారణంగా ఇలా కారు దెబ్బతింటే యజమాని బాధపడతారు, కానీ ఐపీఎల్‌లో ఇది ఒక శుభ సూచకం. లీగ్ స్పాన్సర్ అయిన టాటా సంస్థ ఒక అద్భుతమైన సంప్రదాయాన్ని పాటిస్తోంది. ఆటగాడు కొట్టిన బంతి నేరుగా కారు అద్దం పగిలినా లేదా సొట్ట పడినా, ఆ సంస్థ రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు విరాళంగా ఇస్తుంది.

# తీరు మారని కోల్కతా.. ఓటమి తప్పదా?



ఐపీఎల్ 2026 సీజన్‌లో మాజీ ఛాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ ప్రదర్శన అత్యంత దారుణంగా సాగుతోంది. ఐదు మ్యాచులు ఆడినా ఒక్క విజయం కూడా నమోదు చేయని ఐఐఖీ, పాయింట్ల పట్టికలో అట్టడుగున కొనసాగుతోంది. గెలుపు రుచి చూడక వరుసగా ఐదు పరాజయాలను చవిచూడటంతో, ఆ జట్టు అభిమానులు తీవ్ర ఆవేదనలో ఉన్నారు. కేవలం ఓటములే కాకుండా, జట్టు ఆటగాళ్ల మధ్య సమన్వయం లోపించడం, క్లిష్ట సమయాల్లో తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం.. ఇప్పుడు ఐఐఖీ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలుగా మారాయి. ఐఐఖీ ఓటములకు ప్రధానంగా బ్యాటింగ్, బౌలింగ్, కెప్టెన్సీ వంటి మూడు కారణాలు కనిపిస్తున్నాయి. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు, కెప్టెన్ అజింక్యా రహానే సారథ్యంలో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. జట్టు ఓటములకు ప్రధానంగా కీలక సమయంలో తీసుకుంటున్న తప్పుడు నిర్ణయాలు, పవర్‌ప్లేలో బౌలర్ల వైఫల్యం, గ్రీన్ కామెరూన్ వంటి స్టార్ ఆటగాళ్లు ఫామ్‌లో లేకపోవడం వంటివి ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. కెప్టెన్‌గా అజింక్యా రహానే వ్యూహాత్మకంగా తడబడటం, బౌలింగ్ ఆర్డర్ పై అవగాహన లేకపోవడం, బ్యాటింగ్‌లో కూడా రాణించలేకపోవడం జట్టుపై తీవ్ర ప్రభావం చూపుతోంది. మిడిల్ ఆర్డర్ అస్థిరత, ఫీల్డింగ్‌లో సమన్వయ లోపం కూడా జట్టును మరింత పాతాళానికి నెట్టాయి. ప్రస్తుత లెక్కల ప్రకారం.. ఐఐఖీ ప్లే–ఆఫ్ రేసులో నిలవాలంటే మిగిలిన 8 మ్యాచ్‌లలో కనీసం 7 మ్యాచ్‌లను గెలవాల్సి ఉంటుంది. అంటే, దాదాపుగా ప్రతీ మ్యాచ్‌ను 'డూ ఆర్ డై'గా ఆడాలి. ప్రస్తుత ఫామ్ చూస్తుంటే ఇది అసాధ్యమనిపించినా.. ఒక్క భారీ విజయం జట్టులో ఆత్మవిశ్వాసాన్ని నింపవచ్చు. కానీ, కేవలం ఒక మ్యాచ్ గెలిస్తే సరిపోదు, నిలకడైన ప్రదర్శన అవసరం.

## కొన్ని కఠిన నిర్ణయాలు తప్పవు



ఐపీఎల్–19లో ముంబయి ఇండియన్స్ గాడిలో పడాలంటే కొన్ని కఠిన నిర్ణయాలు తప్పకపోవచ్చని ఆ జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్య అన్నాడు. ఇప్పటిదాకా అయిదు మ్యాచ్‌లు ఆడిన ముంబయి.. నాలుగింట్లో ఓడిన నేపథ్యంలో అతడిలా వ్యాఖ్యానించాడు. ''మా జట్టు ఎక్కడ తడబడుతుందో తర్కించుకోవాలి. ఈ వైఫల్యం సమష్టిదా లేదా వ్యక్తిగతమా అనేది పరిశీలించుకోవాలి. లేక ప్రణాళికల్లో ఏమైనా లోపం ఉందా చూసుకోవాలి. కొన్ని కఠిన నిర్ణయాలు కూడా తప్పకపోవచ్చు. ఇదే జట్టును కొనసాగిస్తూ తర్వాతి మ్యాచ్‌లో పుంజుకోగలమా అన్న అంశాన్ని పరిశీలిస్తాం'' అని హార్దిక్ పేర్కొన్నాడు. తమ చివరి మ్యాచ్‌లో పంజాబ్ బ్యాటర్లు గొప్పగా ఆడి తమకు విజయాన్ని దూరం చేశారని హార్దిక్ అన్నాడు. ''పంజాబ్ జట్టు గొప్పగా ఆడింది. ఆ జట్టు నియంత్రణతో బౌలింగ్, బ్యాటింగ్ చేసింది. మెరుపు ఫీల్డింగ్ చేసింది'' అని హార్దిక్ ప్రశంసించాడు. ఈ సీజన్లో ముంబయి స్టార్ బౌలర్ బుమ్రా ఒక్క వికెట్ కూడా పడగొట్టలేకపోయాడు. సూర్యకుమార్ యాదవ్ ఒక్క అర్ధసెంచరీనే చేశాడు.

## ప్రతి జట్టుకు
### రెండు పాయింట్లు ఫ్రీగా వచ్చినట్టే..!

ఐపీఎల్ 2026 సీజన్‌లో రెండుసార్లు ఛాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ పరిస్థితి ఇప్పుడు సముద్రంలో నావలా తయారైంది. అభిమానులు ఎంతో ఆశగా ఎదురుచూసిన ఈ సీజన్, ఆ జట్టుకు ఒక పీడకలగా మారుతోంది. ఆడిన ఆరు మ్యాచుల్లో ఐదు ఓటములు, ఒక ఫలితం తేలని మ్యాచ్‌తో పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచింది. ఒకప్పుడు ప్రత్యర్థులను వణికించిన నైట్ రైడర్స్, ఇప్పుడు పరాజయాల సుడిగుండంలో చిక్కుకుపోయారు. కేకేఆర్ వరుస పరాజయాలను విశ్లేషిస్తే, జట్టులో లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.అజింక్యా రహానే సారథ్యంలో జట్టు వ్యూహాత్మకంగా విఫలమవుతోంది. ముఖ్యంగా బౌలింగ్ మార్పులు, ఫీల్డ్ సెట్టింగ్స్ విషయంలో రహానే తీసుకుంటున్న నిర్ణయాలు విమర్శలకు దారితీస్తున్నాయి. బ్యాటర్‌గా కూడా అతను గోల్డెన్ డక్‌లు అవుతుండటం జట్టుపై ఒత్తిడిని పెంచుతోంది. భారీ ధరకు కొనుగోలు చేసిన కమెరాన్ గ్రీన్ సీజన్ ఆరంభంలో తడబడ్డాడు. అయితే, తాజాగా గుజరాత్ టాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 79 పరుగులతో ఫామ్‌లోకి రావడం ఒక్కటే కేకేఆర్‌కు ఊరటనిచ్చే అంశం. గుజరాత్ టాన్స్‌తో జరిగిన చివరి మ్యాచ్‌నే ఉదాహరణగా తీసుకుంటే.. 15 ఓవర్ల వరకు పటిష్టంగా ఉన్న కేకేఆర్, ఆ తర్వాత కేవలం 33 పరుగుల వ్యవధిలో 6 వికెట్లు కోల్పోయి 180 పరుగులకే పరిమితమైంది. ఈ కొలాప్స్ జట్టు బలహీనతను చాటిచెబుతోంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో కేవలం 1 పాయింట్‌తో ఉన్న కేకేఆర్ ప్లే–ఆఫ్ రేసులో నిలవాలంటే ఇకపై ప్రతి మ్యాచ్ ఫైనల్ లాంటిదే. మిగిలిన 8 మ్యాచ్‌లలో కనీసం 7 గెలవాల్సిన పరిస్థితి. ప్రస్తుతం –1.149 గా ఉన్న రన్ రేట్‌ను మెరుగుపరుచుకోవాలంటే భారీ విజయాలు సాధించాలి. ఏప్రిల్ 19న ఈడెన్ గార్డెన్స్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో జరగబోయే తదుపరి పోరు కేకేఆర్‌కు అత్యంత కీలకం. కమెరాన్ గ్రీన్ ఫామ్‌లోకి రావడం, రింకూ సింగ్ వంటి హిట్టర్లు మళ్లీ మెరిస్తే కేకేఆర్ పుంజుకోవడం అసాధ్యమేమీ కాదు.



